
మంగళవారం 8, ఏప్రిల్ 2025

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

సత్కార్యానికి సహకరించక..

## 'పీ-4'పై దుష్ప్రచార దాడి ఎందుకు?


- జగన్ బిచ్చంతోనే జనం బ్రతకాలా?

- ఏపీ ట్యాక్స్ పేయర్స్ సంఖ్యను రెండు రెట్లు కుదించిన 'వర్ధెల్లి మురళి కుతంత్రం-17'

10

# ఆరోగ్యాంధ్ర సాధిద్దాం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




## మహిళల్లోనే హైపర్ టెన్షన్

పురుషుల్లో డయాబెటిస్ సమస్య ఎక్కువ

జిల్లాలవారీ హెల్త్ రిపోర్టులపై సీఎం ప్రజెంటేషన్

హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ ఏపీ సాధనకే ఈ ప్రయత్నం

జూన్ నాటికి స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేస్తాం

జీవనశైలి మార్పుతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

ప్రజల్లో అవగాహన పెంచాల్సి ఉంది: సీఎం చంద్రబాబు

3

- ఆహారపు అలవాట్లతో వ్యాధులు తగ్గించుకోవచ్చు
- ఉప్పు, వంటనూనె, చక్కెర వినియోగం తగ్గించాలి
- క్యాన్సర్ రోగుల్లో మహిళలే అధికం
- రైతులు పురుగుమందుల వినియోగం తగ్గించాలి
- అమరావతిలో గ్లోబల్ మెడిసిటీ నిర్మాణం...
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి
- రాష్ట్రంలో.. హెల్త్ టూరిజానికి ప్రోత్సాహం
- జిల్లాలవారీ ఆరోగ్య సమస్యలపై పవర్ పాయింట్

2



## 'ఆక్వా'పై స్టడీ కమిటీ

సమస్య పరిష్కారానికి సమష్టిగా కృషి చేద్దాం

భవిష్యత్ ప్రణాళిక నిర్దేశించడంపైనా దృష్టి పెట్టాలి

టారిఫ్ వార్ కారణంగా ఆక్వా పరిస్థితిపై సీఎం సమీక్ష

100 కౌంట్‌కు రూ.220కన్నా తగ్గించొద్దని వ్యాపారులకు నిర్దేశం

రొయ్యల చెరువులకు ఫ్రెష్ వాటర్ ఇచ్చేందుకు అంగీకారం

సచివాలయంలో ఆక్వారంగ భాగస్వాములతో సుదీర్ఘ చర్చలు

4



## సుపరిపాలనపై సలహా మండలి

- సభ్యులుగా గేట్స్ ఫౌండేషన్, ఐబీటీ సహా వివిధ రంగాల నిపుణులు
- జూన్ 12నాటికి వాట్సాప్ గవర్నెన్స్ పరిధిలోకి అన్ని సేవలు
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

4

## రోడ్డు ప్రమాదంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతిపై ముఖ్యమంత్రి సంతాపం

2

## బాలుడి ప్రాణం తీసిన వీధికుక్కలు

- బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం
- సీఎం ఆదేశాలతో పరిహారం అందచేత
- వీధి కుక్కల సంతతి పెరగకుండా స్టెరిలైజేషన్
- ముందు జాగ్రత్తకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

4




## ఆర్థిక వృద్ధి గ్రేట్

2

- రాష్ట్రం రెండోస్థానంలో నిలవడంపై సీఎం సంతోషం
- అధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు

## దేశంలోనే నెం.1 నియోజకవర్గంగా మంగళగిరి

- అభివృద్ధి చేస్తానని మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్నాకే మళ్లీ ఎన్నికల్లో ప్రజలముందుకు
- అయిదేళ్లపాటు సేవలతో మంగళగిరి ప్రజల మనసు గెలిచా
- రూపాయి అవినీతి లేకుండా పేదలకు వెయ్యికోట్ల ఆస్తి పంపిణీ
- మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో పేదలకు ఇంటిపట్టాలు అందజేసిన మంత్రి లోకేష్

5



## నా గౌరవం, పరువు నిలబెట్టారు

- మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా
- మంగళగిరి ప్రజలకు మంత్రి లోకేష్ హామీ
- నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా
- భారీ మెజారిటీతో గెలిపించడం వల్లే పెద్దఎత్తున అభివృద్ధి
- జూన్ నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభిస్తాం

8



చైతన్యరథం

# ఆరోగ్యాంధ్ర సాధిద్దాం



- ఆహారపు అలవాట్లతో వ్యాధులు తగ్గించుకోవచ్చు
- ఉప్పు, వంటనూనె, చక్కెర వినియోగం తగ్గించాలి
- క్యాన్సర్ రోగుల్లో మహిళలే అధికం
- రైతులు పురుగుమందుల వినియోగం తగ్గించాలి
- అమరావతిలో గ్లోబల్ మెడిసిటీ నిర్మాణం...
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి
- రాష్ట్రంలో.. హెల్త్ టూరిజానికి ప్రోత్సాహం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- జిల్లాలవారీ ఆరోగ్య సమస్యలపై పవర్ పాయింట్

అమరావతి (చైతన్య రథం): ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్పు ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని, ఇందుకోసం ప్రతి రోజూ వ్యాయామం, యోగా, ధ్యానం చేయడంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రోజూ అరగంట వాకింగ్ చేయడం, అలాగే దైవ చింతనతో ఒత్తిడి తగ్గుతుందన్నారు. మన దేశ వారసత్వ సంపద అయిన యోగాను ఇప్పుడు ప్రపంచమంతా అనుసరిస్తోందని తెలిపారు. పొగాకు, డ్రగ్స్, ఆల్కాహాల్‌ను దూరం పెడితే క్యాన్సర్, లివర్, కిడ్నీ సమస్యలు తగ్గుతాయన్నారు. జంక్ ఫుడ్, పాలిష్డ్ బియ్యం తినడం తగ్గించి మిల్లెట్స్, ముడిబియ్యం తీసుకోవడంతో పాటు ఆహారంలో పీచు పదార్థం, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు. జిల్లాలవారీగా హెల్త్ రిపోర్టులను సోమవారం సచివాలయంలో ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి మీడియాకు వివరించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని రూపొందించాలన్నది తమ ఆలోచన అన్న సీఎం... హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనకు ప్రయత్నిస్తున్నామన్నారు.

### ఉప్పు, నూనె, చక్కెర తగ్గించాలి

నలుగురున్న కుటుంబంలో నెలకు 600 గ్రాముల ఉప్పు వాడితే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. వంటనూనె నెలకు 2 లీటర్లు, చక్కెర 3 కేజీలకన్నా ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రతి ఒక్కరూ తక్కువ ఆహారం ఎక్కువసార్లు తీసుకోవడానికి ప్రయత్నించాలి. ఉప్పు వినియోగం తగ్గిస్తే 40 శాతం మేర గుండెపోట్లు తగ్గుతాయి. కేరళ ప్రభుత్వం షుగర్ ఫ్రీ స్కూల్ మీల్స్ ప్రకటించింది. తమిళనాడులో రేషన్ షాపుల్లో గ్లూకోజ్ టెస్టులకు స్ట్రిప్స్ ఉచితంగా ఇస్తున్నారు. ఏపీలో క్లీన్ కుక్ స్టవ్ పంపిణీ కింద అంగన్వాడీలకు గ్యాస్ స్టవ్ ఇచ్చాం. డెంగ్యూ ప్రూఫ్ హౌసింగ్ మోడల్ కింద సింగపూర్‌లో అక్కడి ప్రభుత్వం ఇళ్లకు ప్రత్యేక పెయింట్ వేసి దోమల బెడద లేకుండా చేస్తోంది. దోమలను నివారిస్తే వ్యాధులను నియంత్రించవచ్చు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రిఫుల్ యాప్ డెవలెప్ చేశాం. దీనికి స్కాచ్ అవార్డు కూడా వచ్చింది. ప్రస్తుతం 4 లక్షలమంది ఈ యాప్‌ను అనుసరిస్తున్నారని సీఎం చంద్రబాబు వివరించారు.

### పురుగు మందుల వినియోగం తగ్గాలి

రైతులు పంటలకు పురుగు మందుల వినియోగం తగ్గించాలి. వీటి వాడకం వల్ల పంజాబ్ రాష్ట్రం క్యాన్సర్ కేపిటల్ అయింది. దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం నేడు పురుగు మందుల వినియోగంతో అనారోగ్యంపాలైంది. అందుకే మన రాష్ట్రంలోని రైతుల్లో చైతన్యం తెచ్చి ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పాఠశాల విద్య నుంచే ఆహారపు అలవాట్లపై చైతన్యం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

### డిజి లాకర్‌లో హెల్త్ రికార్డులు

ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ల జారీలో ఏపీ ముందుంజలో ఉంది. రాష్ట్ర జనాభాలో దాదాపు 88 శాతం మంది ప్రజలకు హెల్త్ అకౌంట్లు రూపొందించాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా 'డిజిటల్ నెర్వ్ సెంటర్' ఏర్పాటు చేస్తున్నాం. ఫేజ్ 2 లో చిత్తూరు జిల్లా, ఫేజ్ 3లో రాష్ట్రం మొత్తం ఈ విధానాన్ని అమలు చేస్తాం. 26 నెలల్లో ఈ వర్చువల్ ఆసుపత్రులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హెల్త్ రికార్డులు రూపొందించి డిజిటల్ లాకర్‌లో పెడతాం. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని చిన్నతనం నుంచే ట్రాకింగ్ చేస్తాం. కాలాన్ని బట్టి వ్యాధులు ఎప్పుడు వస్తాయో ప్రజలకు అలెర్ట్ సందేశాలు పంపేలా రూపకల్పన చేస్తాం. మొబైల్ వైద్య వాహనాల ద్వారా ఇంటివద్దే పరీక్షలు చేయిస్తాం. డాక్టర్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా సేవలందిస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

### టాటా, గేట్స్‌తో కలిసి...

టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో వైద్యరంగంలో ముందుకెళ్తాం. ప్రపంచస్థాయి టెక్నాలజీ, ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకొస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100నుంచి 300 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తాం. 175 నియోజకవర్గాలకుగాను 70 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయి. లేని 105 నియోజకవర్గాల్లో 100 నుంచి 300 పడకల ఆసుపత్రులను పీపీపీ విధానంలో నిర్మిస్తాం. ఆరోగ్య సేవలను ప్రజలకు దగ్గర చేయడానికి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నియోజకవర్గాల్లో నిర్మిస్తాం. పీపీపీ విధానంలో నిర్మించి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందిస్తాం. ఆసుపత్రుల నిర్మాణానికి స్థలంతోపాటు, కొంత రాయితీ ఇస్తాం. మధ్యప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలో దీనిపై అధ్యయనం చేసి ఉత్తమ విధానాన్ని తీసుకొస్తాం. దీంతో ప్రతి నియోజకవర్గంలో హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ ఏర్పాటవుతుంది. వ్యాధులకు సంబంధించి దేశ, విదేశాల్లో ఉండే నిపుణులను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకుంటాం. రాష్ట్రంలోని ఉత్తమ డాక్టర్లను వారికి అనుసంధానం చేసి ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాదికి ఏంచేశామన్నది సమీక్ష చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### అమరావతిలో మెగా మెడిసిటీ ఏర్పాటు

రాజధాని అమరావతిలో పీపీపీ విధానంలో మెగా గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేస్తామని సీఎం చందబాబు ప్రకటించారు. కేంద్రం దేశంలో 25 మెడిసిటీలను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందని, అమరావతిలో మెడిసిటీ నిర్మాణంపై కేంద్రంతో సంప్రదిస్తున్నామని వెల్లడించారు.
దీనికి 200 ఎకరాలను కేటాయించి అందులో 100 ఎకరాలు హెల్త్ కేర్, సేవలకు 40 ఎకరాలు, రెసిడెన్షియల్‌కు 40 ఎకరాలు, కమర్షియల్‌కు 20 ఎకరాలు ఇచ్చే విధంగా విధానాలు రూపొందించారు. మెడిసిటీ ఏర్పాటుపై ఆరోగ్య శాఖ, సీఆర్డీఏ కలిసి పని చేస్తాయి. హెల్త్ టూరిజానికి కూడా ఈ మెగా మెడిసిటీ ఉపయోగపడుతుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

---

## ఆర్థిక వృద్ధి గ్రేట్

- రాష్ట్రం రెండోస్థానంలో నిలవడంపై సీఎం సంతోషం
- అధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు










అమరావతి (చైతన్య రథం): ఆర్థిక వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో నిలవడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌ను, అధికారులను అభినందించారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడినందుకు ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆర్థిక-ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులను సోమవారం సచివాలయంలో ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లా పర్యటనలో ఉన్న ఆర్థిక శాఖా మంత్రి ముఖ్యమంత్రితో భేటీకి హాజరు కాలేకపోగా... తనను కలిసిన రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, పలువురు ఆర్థిక శాఖ, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులకు బహుమతిగా అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్‌లు అందించారు.

---

## రోడ్డు ప్రమాదంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతిపై ముఖ్యమంత్రి సంతాపం

అమరావతి (చైతన్య రథం): రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా హంద్రీనీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుగాలి రమ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా పీలేరునుంచి రాయచోటి కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌కు హాజరయ్యేందుకు వెళ్తుండగా సంబేపల్లె మండలం యర్రగుంట్ల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో రమ తీవ్రంగా గాయపడ్డారు. రాయచోటి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. రమ మృతి దురదృష్టకరమని కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సానుభూతి తెలిపి, ధైర్యంగా ఉండాలన్నారు. ప్రమాదంలో గాయపడిన మరో నలుగురికి అత్యవసర వైద్య చికిత్సలు అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# మహిళల్లోనే హైపర్ టెన్షన్




అమరావతి (చైతన్య రథం): జిల్లాలవారీగా హెల్త్ రిపోర్టులను సోమవారం సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాకు వివరించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని రూపొందించాలన్నది తమ ఆలోచన అన్న సీఎం...హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఏపీ సాధనకు ప్రయత్నిస్తున్నామన్నారు. జిల్లాల వారీగా హెల్త్ రిపోర్టులపై సీఎం ఇచ్చిన ప్రజంటేషన్ వివరాలు..

- పురుషుల్లో డయాబెటిస్ సమస్య ఎక్కువ
- జిల్లాలవారీ హెల్త్ రిపోర్టులపై సీఎం ప్రజెంటేషన్
- హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ ఏపీ సాధనకే ఈ ప్రయత్నం
- జూన్ నాటికి స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేస్తాం
- జీవనశైలి మార్పుతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం
- ప్రజల్లో అవగాహన పెంచాల్సి ఉంది: సీఎం చంద్రబాబు

## మహిళల్లోనే హైపర్ టెన్షన్ ఎక్కువ

'హైపర్ టెన్షన్, హార్ట్ స్ట్రోక్‌లు, గుండె వ్యాధుల విషయంలో... తూర్పుగోదావరి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో అత్యంత ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. జీవన విధానంవల్ల వ్యాప్తిచెందే వ్యాధులు ఎక్కువగా కృష్ణా, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో నమోదవుతున్నాయి. వాయు కాలుష్యం, స్మోకింగ్‌వంటి కారణాల వల్ల ఆస్తమా, నిమోనియా, సీఓపీడీ కేసులు ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో అధికంగా ఉన్నాయి.

టీబీ, డెంగ్యూ, మలేరియా, డయేరియావంటి వ్యాధులు శ్రీకాకుళం, విజయనగరం, కడప జిల్లాల్లో ఎక్కువగా నమోదవుతున్నట్టు గుర్తించాం. హైపర్ టెన్షన్, డయాబెటిస్, తాగునీటిలో టాక్సిన్స్‌తో అనారోగ్యం బారినపడ్డ వాళ్లు ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలో ఎక్కువగా ఉన్నారు. పొగాకు ఇతర అలవాట్ల కారణంగా సర్వైకల్, బ్రెస్ట్, ఓరల్ క్యాన్సర్ రోగులు గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో ఎక్కువ ఉన్నారు.

అనీమియా, ప్రీ టర్మ్ బర్త్, మాల్‌న్యూట్రిషియన్ సమస్యలతో బాధపడేవారు విజయనగరం, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల్లో ఎక్కువ. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల వచ్చే వ్యాధులు, డిప్రెషన్, యాంగ్జయిటీ కేసులు విశాఖపట్నం, విజయవాడ, కడప జిల్లాల్లో ఎక్కువ. వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా కేసులు అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల్లో ఎక్కువ. అలాగే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా కృష్ణా, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో చోటు చేసుకుంటున్నాయి. ఈ సమాచారం గత ఐదేళ్లు ఆసుపత్రులకు వచ్చిన సమాచారాన్నంతా తీసుకుని రూపొందించాం. దీనిపై మాకు రికార్డులు ఉన్నాయి. వెనకబడిన జిల్లాల్లో ఆహారపు అలవాట్లలో తేడాల వల్ల డయాబెటిస్ తక్కువగా ఉంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## హైపర్ టెన్షన్

రాష్ట్రంలోని 18 ఏళ్ల వయసు కన్నా ఎక్కువ ఉన్న 2.15 కోట్లు (మొత్తం జనాభాలో 52.43 శాతం) మందికి స్క్రీనింగ్ చేస్తే అందులో 19.78 లక్షల మందికి (9.2 శాతం) హైపర్ టెన్షన్ నిర్ధారణ అయ్యింది. వీరిలో మగవారికన్నా మహిళలే ఎక్కువగా హైపర్ టెన్షన్ ఎదుర్కొంటున్నారు.

- 11,40,772 మంది మహిళలకు హైపర్ టెన్షన్ ఉంది.
- 8,37,927 మంది మగవాళ్లకు హైపర్ టెన్షన్ ఉంది.
- మరో 14.29 లక్షల మంది (71.92శాతం) అండర్ ఫాలో అప్ కేటగిరీలో ఉన్నారు.
- జిల్లాల వారీగా చూస్తే... కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల ప్రజలకు హైపర్ టెన్షన్ ఎక్కువగా ఉంది.
- శ్రీ సత్యసాయి, మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అత్యల్పంగా కేసులు నమోదయ్యాయి.

## డయాబెటిస్

రాష్ట్రంలోని 18 ఏళ్ల వయసుకన్నా ఎక్కువ ఉన్న 2.15 కోట్ల (52.43శాతం) మందిని పరీక్షించగా వారిలో 11.13 లక్షల మందికి అంటే జనాభాలో 5.1 శాతం మందికి డయాబెటిస్ ఉన్నట్లు తేలింది.

- డయాబెటిస్ మాత్రం మహిళలు కన్నా, మగవాళ్లకే ఎక్కువ.
- 5,61,196 మంది మగవాళ్లకు డయాబెటిస్ ఉంది.
- 5,52,767 మంది మహిళలకు డయాబెటిస్ ఉంది.
- మరో 8.76 లక్షల మంది (78.73శాతం) అండర్ ఫాలో అప్ కేటగిరీలో ఉన్నారు. అంటే వీరంతా డయాబెటిస్ రిస్క్‌లో ఉన్నారు.
- జిల్లాల వారీగా చూస్తే... గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజలకు డయాబెటిస్ ఎక్కువగా ఉంది.
- అల్లూరి సీతారామరాజు, మన్యం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అత్యల్పంగా కేసులు నమోదయ్యాయి.

## డయాబెటిస్, హైపర్ టెన్షన్

- హైపర్ టెన్షన్, డయాబెటిస్ రెండూ ఉన్న వారి సంఖ్య 20.78 లక్షల మంది (9.6శాతం).
- వీరిలో మగవారికన్నా మహిళలే ఎక్కువగా హైపర్ టెన్షన్, డయాబెటిస్ ఎదుర్కొంటున్నారు.
- 11,22,800 మంది మహిళలకు హైపర్ టెన్షన్, డయాబెటిస్ ఉంది.
- మగవారికి వచ్చేసరికి 9,54,707 మందికి డయాబెటిస్ ఉంది.
- అండర్ ఫాలో అప్ కేటగిరీలో మరో 12.80 లక్షల మంది (61.64శాతం) ఉన్నారు.
- హైపర్ టెన్షన్, డయాబెటిస్ రెండూ ఉన్నవాళ్లు ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ఎక్కువ.
- అల్లూరి సీతారామరాజు, మన్యం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అత్యల్పంగా కేసులు.

## గుండె సంబంధిత వ్యాధులు

2,61,100 మంది గుండె సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరిలో మగవాళ్లు 1,61,734 మంది కాగా, మహిళలు 99,366 మంది ఉన్నారు.

- ఎన్టీఆర్, నంద్యాల, గుంటూరు జిల్లాలో గుండె వ్యాధిగ్రస్తులు అధికం.
- అల్లూరి సీతారామరాజు, మన్యం, అనకాపల్లి జిల్లాల్లో అత్యల్పం.

## క్యాన్సర్ రోగులు

- రాష్ట్రంలో 1,19,397 మంది క్యాన్సర్ రోగులున్నారు.
- వీరిలో మగవాళ్లు 46,872 మంది, మహిళలు 72,525 మంది ఉన్నారు.
- కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ సమస్య అత్యధికం
- అల్లూరి సీతారామరాజు, మన్యం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అత్యల్పం.

## కాలేయ వ్యాధిగ్రస్తులు

- 30,646 మంది కాలేయ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. వీరిలో మగవాళ్లు 21,740 మంది, మహిళలు 8,906 మంది.
- నెల్లూరు, కర్నూలు, తిరుపతి జిల్లాల్లో అత్యధికం
- అల్లూరి సీతారామరాజు, శ్రీ సత్యసాయి, మన్యం జిల్లాల్లో అత్యల్పం.

## శ్వాస సంబంధిత రోగులు

- రాష్ట్రంలో 54,362 మంది శ్వాస సంబంధిత అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.
- వీరిలో మగవాళ్లు 35,088 మంది కాగా, మహిళలు 19,274 మంది ఉన్నారు.
- నెల్లూరు, విజయనగరం, తిరుపతి జిల్లాల్లో అత్యధికం.
- అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, బాపట్ల జిల్లాల్లో అత్యల్పంగా ఉన్నాయి.

## నరాల సంబంధిత అనారోగ్యం

- 1,07,433 మంది నరాల సంబంధిత అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.
- వీరిలో మగవాళ్లు 63,698 మంది కాగా, మహిళలు 43,735 మంది ఉన్నారు.
- విజయనగరం, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో అత్యధికం.
- అల్లూరి సీతారామరాజు, శ్రీ సత్యసాయి, మన్యం జిల్లాల్లో అత్యల్పంగా ఉన్నాయి.

## కిడ్నీ వ్యాధిగ్రస్తులు

- రాష్ట్రంలో మొత్తం 1,73,479 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారు.
- వీరిలో మగవాళ్లు 1,22,672 మంది కాగా, మహిళలు 50,807 మంది ఉన్నారు.
- నీళ్లు, లిక్కర్, పొగాకు కారణంగా ఈ సమస్య ఉంది.
- శ్రీకాకుళం, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో అత్యధిక కేసులు.
- అల్లూరి సీతారామరాజు, మన్యం, అనకాపల్లి జిల్లాల్లో అత్యల్పంగా ఉన్నాయి.

## జూన్ నాటికి స్క్రీనింగ్ పూర్తి

'ఈ ఏడాది జూన్ కల్లా రాష్ట్రంలో అందరికీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి పూర్తి సమాచారాన్ని సేకరించడంతో పాటు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఆహారపు అలవాట్లు, జీవన విధానం మార్చుకోవడం ద్వారా రోగాల బారినపడే అవకాశాన్ని చాలావరకు తగ్గించు కోవచ్చుని చెప్పడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. దీనిపై మరింత అధ్యయనం, పరిశీలన, పరిశోధన జరగాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రజల్లో కూడా అవగాహన తీసుకురావాల్సి ఉంది' అని సీఎం చంద్రబాబు వివరించారు.

చైతన్యరథం

# 'ఆక్వా'పై స్టడీ కమిటీ

## సమస్య పరిష్కారానికి సమష్టిగా కృషి చేద్దాం

- భవిష్యత్ ప్రణాళిక నిర్దేశించడంపైనా దృష్టి పెట్టాలి
- టారిఫ్ వార్ కారణంగా ఆక్వా పరిస్థితిపై సీఎం సమీక్ష
- 100 కౌంట్‌కు రూ.220కన్నా తగ్గించొద్దని వ్యాపారులకు నిర్దేశం
- రొయ్యల చెరువులకు ఫ్రెష్ వాటర్ ఇచ్చేందుకు అంగీకారం
- సచివాలయంలో ఆక్వారంగ భాగస్వాములతో సుదీర్ఘ చర్చలు



అమరావతి (చైతన్య రథం): అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వారంగాన్ని ఆదుకునే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర జీడీపీలో మత్స్యరంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, సుంకాల కారణంగా సంక్షోభం ముంగిట ఉన్న ఆక్వా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమస్యకు పరిష్కారం చూపేందుకు భాగస్వాములతో కమిటీ ఏర్పాటు చేద్దామని సీఎం ప్రతిపాదించారు. ప్రస్తుత సమస్యకు పరిష్కారం, భవిష్యత్‌కు అవసరమైన ప్రణాళిక రూపొందించేందుకు కమిటీ సూచనలు చేయాలని సీఎం సూచించారు.

ఆక్వా రైతులు, ఆక్వారంగ నిపుణులు, ప్రభుత్వాధికారులు, భాగస్వాములు, ఎంపెడా ప్రతినిధులు, ఎగుమతిదారులతో కమిటీ ఏర్పాటుచేసి మరింత లోతుగా సమస్యపై చర్చించి పరిష్కారం చూపేందుకు అవసరమైన సూచనలు ఈ కమిటీ చేయనుంది. ఈ కమిటీ సూచనల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. అమెరికా ప్రభుత్వ కొత్త సుంకాల కారణంగా ఏపీలో ఆక్వారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆక్వా రైతులు, ఆక్వా రంగ భాగస్వాములు, ఎగుమతిదారులు, ప్రభుత్వాధికారులతో చంద్రబాబు చర్చించారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరించడానికి ఉన్న అవకాశాలపై వారితో మాట్లాడారు.

ఆక్వాసాగులో 3 లక్షల మంది రైతులున్నారని... అలాగే, ఈ రంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 50 లక్షలమంది ఆధారపడి ఉన్నారని వివరించారు. ఇప్పటికే అనేక సమస్యలతో కుదేలవుతున్న ఆక్వా రంగానికి కొత్త సుంకాలు మరింత నష్టం చేస్తాయని రైతులు, ఎగుమతిదారులు తెలిపారు. ఈక్వెడార్ వంటి దేశాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. అమెరికాతో కేంద్ర ప్రభుత్వం సత్వర సంప్రదింపులు జరిపేలా కేంద్రంతో మాట్లాడనున్నారు.

### అనూహ్య సమస్య... మద్దతుగా ఉంటాం

ఆక్వా రంగానికి ఇప్పుడు వచ్చింది అనూహ్య సమస్య అని... దీనికి భయపడిపోకుండా అంతా కలిసి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిద్దామని ముఖ్యమంత్రి అన్నారు. సమన్వయంతో ఉంటేనే ఆక్వారంగం ముందుకు సాగుతుందని సీఎం అన్నారు. రైతులకు నమ్మకాన్ని కల్గించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఆక్వాకు ఫ్రెష్‌వాటర్ ఇవ్వడం వల్ల వైరస్‌లు, వ్యాధులు తగ్గి... పంట నాణ్యత మెరుగుపడుతుందని రైతులు చెప్పగా.... దీనికి సీఎం అంగీకారం తెలిపారు. గిట్టుబాటు ధర తగ్గకుండా చూడాలని కోరగా.... 100 కౌంట్ రొయ్యలను రూ.220 ధరకు కొనుగోలు చేయాలని వ్యాపారులకు నిర్దేశించారు. దీనికి వ్యాపారులు కూడా సహకరించాలన్నారు. సౌత్ కొరియా, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోవడం వల్ల ఫలితాలు ఉంటాయని ఎగుమతి దారులు చెప్పగా... ఈ విషయంపై కేంద్రంతో మాట్లాడతామని సీఎం అన్నారు. ఇప్పటికే లేఖ ద్వారా కేంద్రం దృష్టికి తెచ్చామని... కేంద్రంతో సంప్రదింపులు జరుపుతామన్నారు. ఆక్వాలో భాగస్వాములుగా ఉన్న అన్ని వర్గాలు కలిసి సమష్టిగా అడుగువేస్తేనే... ఈ రంగం నిలబడుతుందని సీఎం చంద్రబాబు ఉపదేశించారు.

---

## బాలుడి ప్రాణం తీసిన వీధికుక్కలు

- బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం
- సీఎం ఆదేశాలతో పరిహారం అందచేత
- వీధి కుక్కల సంతతి పెరగకుండా స్టెరిలైజేషన్
- ముందు జాగ్రత్తకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): గుంటూరు నగరంలో వీధి కుక్క దాడిలో మృతిచెందిన నాలుగేళ్ల బాలుడు కె ఐజక్ కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. సీఎం ఆదేశాలతో బాలుడి కుటుంబానికి సోమవారం పరిహారం అందించారు. బాలుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కోసం 4 నెలల్లో స్టెరిలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల వీధి కుక్కలుండగా, అందులో 2.03 లక్షల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తయిందని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా అదుపు చేసేందుకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీల భర్తీని తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. గుంటూరు తరహా ఘటనలు మళ్లీ తలెత్తకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మృతిపై మంత్రి లోకేష్ సంతాపం

అమరావతి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా సంబేపల్లిలోని యర్రగుంట్ల వద్ద రెండు కార్లు ఢీకొన్న ఘటనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి మృతి చెందడం బాధాకరమని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని ప్రార్థిస్తూ, కన్నీటి నివాళి అర్పిస్తున్నానన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సంబంధిత యంత్రాంగాన్ని కోరుతున్నానన్నారు.. వారంతా కోలుకుని క్షేమంగా తిరిగి రావాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

## సుపరిపాలనపై సలహా మండలి

- సభ్యులుగా గేట్స్ ఫౌండేషన్, ఐఐటీ సహా వివిధ రంగాల నిపుణులు
- జూన్ 12నాటికి వాట్సాప్ గవర్నెన్స్ పరిధిలోకి అన్ని సేవలు
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



అమరావతి(చైతన్య రథం):రాష్ట్రంలో మరింతగా సుపరిపాలన అందించేందుకు ప్రత్యేక సలహా మండలిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సలహా మండ లిలో గేట్స్ ఫౌండేషన్ నుంచి,అలాగే మద్రాసు ఐఐటీ,ఇతర ప్రతిష్ఠాత్మకసంస్థలకు చెందిన 10మంది నిపుణ లను సభ్యులుగా నియమించాలన్నారు. ప్రజల కు మరింత మేలు చేసేలా,సుపరిపాలన అందిం చేందుకు ఇంకా ఏంచేయొచ్చనే దానిపై సలహా మండలి అధ్యయనం చేసి సూచనలు చేసేలా ఉండాలన్నారు. సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్షనిర్వహించారు.

### వెయ్యికి పైగా సేవలకు అవకాశం

ప్రజలకు ఎలాంటి ప్రభుత్వ సేవలు కావాలన్నా ఆన్‌లైన్, డిజిటల్, వాట్సాప్ గవర్నెన్స్ తదితర సాంకేతిక మార్గాల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ ఫోను ద్వారా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకుని ప్రజలు సేవలు పొందేలా అవగాహన కల్పించడంతోపాటు వాట్సప్ గవర్నెన్స్‌ను మరింత విస్తృత పరిచేలా చూడాలన్నారు. జూన్ 12కల్లా ప్రభుత్వం డిజిటల్ రూపంలో అందించగలిగే సేవలన్నిటినీ వాట్సాప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఆర్టీజీఎస్ లో డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మొత్తం 500సేవలు వర కు వాట్సప్ ద్వారా అందించేందుకు వీలుందని, అయితే ప్రస్తుతం 254 సేవలు వాట్సాప్ గవ ర్నెన్స్ పరిధిలోకి తీసుకువచ్చామని... 1000కి పైగా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తు న్నామని ఐటీ, ఆర్టీజీఎస్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ముఖ్యమంత్రికి వివరించారు.

### పర్యాటక ప్రాంతంగా ఓర్వకల్లు డ్రోన్ సిటీ

ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించే పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఓర్వకల్లు దగ్గర ఏర్పాటు చేసే డ్రోన్ సిటీ రాష్ట్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. కేవలం డ్రోన్ సిటీనే కాకుండా ఓర్వకల్లు పరిసర ప్రాంతాల్లో అతిపెద్ద సోలార్ ప్రాజెక్టువంటి మరిన్ని పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్న ముఖ్యమంత్రి... ఇక్కడ ఆతిథ్య రంగాన్ని అభివృద్ధి చెందేలా పర్యాటకాభివృద్ధి సంస్థ సహకారంతో ఆధునికంగా హోటల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మంత్రి లోకేష్ చేతుల మీదుగా నేడు 554 మందికి ఇంటి పట్టాల పంపిణీ

మంగళగిరి (చైతన్యరథం): మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా 8వ తేదీ మంగళవారం మొత్తం 554 మందికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ స్వయంగా శాశ్వత ఇంటిపట్టాలు అందచేయను న్నారు. ఉదయం 10 గంటల నుండి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ జరుగుతుంది. ఉదయం రత్నాల చెరువు ప్రాంతా నికి చెందిన 274మందికి, మధ్యాహ్నం రత్నాల చెరువు ప్రాంతానికి చెందిన 254మందికి, యర్ర బాలెం గ్రామానికి చెందిన 26 మందికి మొత్తంగా 554 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇంటి పట్టాలు నారా లోకేష్ అందజేస్తారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ ఈ కార్యక్రమం జరుగుతుంది.

# దేశంలోనే నెం.1 నియోజకవర్గంగా మంగళగిరి

- అభివృద్ధి చేస్తానని మంత్రి లోకేష్ ఉద్ఘాటన
- ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్నాకే మళ్లీ ఎన్నికల్లో ప్రజలముందుకు
- అయిదేళ్లపాటు సేవలతో మంగళగిరి ప్రజల మనసు గెలిచా
- రూపాయి అవినీతి లేకుండా పేదలకు వెయ్యికోట్ల ఆస్తి పంపిణీ
- మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో పేదలకు ఇంటిపట్టాలు అందజేసిన మంత్రి లోకేష్





మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా, భారతదేశంలో నెం.1 నియోజకవర్గంగా మంగళగిరిని చేసే బాధ్యత నేను తీసుకుంటానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు.

మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా 3వ రోజు సోమవారం యర్రబాలెం డాన్‌బాస్కో స్కూలు ఆవరణలో తాడేపల్లి మండలం కొలనుకొండకు చెందిన 231 మందికి, పద్మశాలి బజార్‌కి చెందిన 127మంది పేదలకు మంత్రి లోకేష్ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... 2019 ఎన్నికల్లో తొలిసారి ఎన్నికల్లో మంగళగిరి ప్రజల ముందు నిలబడ్డానన్నారు.

నియోజకవర్గంపై పెద్దగా అవగాహన లేదు, మీ సమస్యలు తెలుసుకోలేకపోవడం, కేవలం ఎన్నికలకు 21రోజుల ముందు రావడంతో 5300 ఓట్ల తేడాతో ఓడిపోయా. ఓడిన రోజు కొంచెం బాధ పడ్డా. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది, మంగళగిరి ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. అయిదేళ్లపాటు సొంత నిధులతో సేవా కార్యక్రమాలు నిర్వహించా. సొంతగా 26 సంక్షేమ కార్యక్రమాలను అమలుచేశానని మంత్రి లోకేష్ గుర్తు చేశారు.

## సేవా కార్యక్రమాలతో మంగళగిరి ప్రజల మనసు గెలిచా

ఎన్టీఆర్ సంజీవని పేరిట తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాలలో మొబైల్ క్లినిక్‌లు ఏర్పాటుచేశా. గ్రామాల్లో పేదల పెళ్లిళ్లకు గౌరవంగా బట్టలు పెట్టడం, ఉచితంగా ట్యాంకర్లతో తాగునీరు సరఫరా, పిల్లలు క్రికెట్ ఆడుకునేందుకు ప్లేగ్రౌండ్స్ ఏర్పాటుచేశాం, మంగళగిరి ప్రీమియర్ లీగ్ నిర్వహించాం. మహిళలు సొంతకాళ్లపై నిలబడాలనే ఉద్దేశంతో శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేశాం. 2024లో రెండోసారి మీ ముందుకు వచ్చా. గెలిస్తే ఎంత చేస్తానో ఆలోచించాలని, 53వేల ఓట్లతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరాను. ఎన్నికలకు ముందు సర్వేలో కుప్పం కంటే వెనుకబడి ఉన్నాం. ఆ తర్వాత ప్రజల్లో స్పందన చూశాక కుప్పం కంటే ఎక్కువ మెజారిటీ వస్తుందని చంద్రబాబుకి చెప్పాను. ఎవరూ ఊహించని విధంగా 91వేల మెజారిటీతో గెలిపించి శాసనసభకు పంపించారు. మంగళగిరిలో ఓడితే ఇబ్బంది అవుతుందని, 2 స్థానాల్లో పోటీ చేయమని కొందరు సన్నిహితులు చెప్పారు. అయితే.. 5 సంవత్సరాలు కష్టపడి మంగళగిరి ప్రజల మనసులను గెలుచుకున్నా, మంగళగిరి ప్రజల మధ్యే ఉంటానని వారికి చెప్పానని మంత్రి లోకేష్ తెలిపారు.

## రచ్చబండలో ఇచ్చిన హామీ మేరకే పేదలకు పట్టాలు

ఎన్నికలకు ముందు రచ్చబండ కార్యక్రమానికి వచ్చినపుడు ఎక్కడ నివసించే వారికి అక్కడే స్థలాలు రెగ్యులరైజ్ చేయాలని స్థానికులు నాకు విజ్ఞప్తిచేశారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు 3వేల మందికి పట్టాలు అందజేస్తున్నాం. రెండో విడతలో రైల్వే, ఎండోమెంట్ భూముల్లో నివసించేవారికి ఏడాది లోగా అందజేస్తాం.

జటిలమైన అటవీ భూములు, ట్యాంక్ బండ్‌లపై నివసించేవారికి 3వ విడతలో 3 ఏళ్లలో తప్పనిసరిగా శాశ్వత పట్టాలు అందజేస్తా. ఏపీ చరిత్రలో ఎక్కడా లేని విధంగా మంగళగిరి కోసం జీఓ తెస్తే అది అందరికీ ఉపయోగపడుతోంది.

రాష్ట్రవ్యాప్తంగా రెగ్యులరైజేషన్ కోసం 7వేల మంది దరఖాస్తుచేయగా, అందులో 4వేలమంది మంగళగిరి ప్రజలు ఉన్నారు. ఈరోజు 3వేల మందికి పట్టాలు ఇస్తున్నాం. పట్టాలు పొందిన లబ్ధిదారులు వాటిని రిజిస్టర్ చేసుకోవచ్చు, కుటుంబ అవసరాల కోసం పట్టాలు అమ్ముకునే హక్కు కూడా కల్పిస్తున్నాం. 5 రోజుల్లో వెయ్యికోట్ల విలువైన భూములను ఉచితంగా అందిన్నాం. పేదల పట్టాల అంశాన్ని కేబినెట్‌తో ఆమోదింపచేశానని మంత్రి లోకేష్ వివరించారు.

## పారదర్శకంగా రూ.వెయ్యికోట్ల ఆస్తి పంపిణీ

రచ్చబండలో ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నా. మంగళగిరి ప్రజల చిర కాల కోరిక అయిన వందపడకల ఆసుపత్రికి ఈనెల 13వ తేదీన శంకుస్థాపన చేస్తాం. ఈ హాస్పటల్ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసే బాధ్యత ఏపీఎస్ ఎంఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుది. మంగళ గిరి నియోజకవర్గ పరిధిలో పోలీస్ స్టేషన్లు, పార్కులు, చెరువులు, చేనేత కార్మికులకు క్లస్టర్, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్న తర్వాతే వచ్చేఎన్నికల్లో మళ్లీ మీముందు కు వస్తా. అదే నా లక్ష్యం. నియోజకవర్గ ప్రజలంతా ఒక్కసారి ఆలోచించండి. మీ ఇంటి కొలతలు తీసు కోవడానికి వచ్చినపుడు జనసేన, టీడీపీ,బీజేపీ నాయ కులు ఎవరివద్దా ఒక్క కప్పు కాఫీ కూడా తాగలేదు. స్వచ్ఛందంగా మీకు సేవచేయడానికి వచ్చారు. ఒక్క రూపాయి అవినీతిలేకుండా వెయ్యికోట్ల ఆస్తి పేదలకు అందించాం. అది ఎన్‌డీఏ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి లోకేష్ చెప్పారు.













# స్వర్ణాంధ్ర సాకారం దిశగా కూటమి పరుగులు

## 43ఏళ్ల టీడీపీ ఉజ్వల చరిత్ర -గుణపాఠాలు 9



-గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### జగన్ ముఠాకుట్రలు.. విద్వేష ప్రచారాలు.. అబద్ధాలు

- తునిలో రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ 16 బోగీలను నిలువునా తగలపెట్టారు. కుల విద్వేషాలు రెచ్చగొట్టారు.
- కోడికత్తి డ్రామాలతో సానుభూతి పొందడమే కాక కుల ముద్ర వేశారు.
- అమరావతిని కమ్మరావతి అంటూ కులముద్రతో పాటు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారు.
- 39మంది డిఎస్పీల పదోన్నతుల్లో 35మంది కమ్మ వారికి ఇచ్చారని పచ్చి అబద్ధపు ప్రచారాలు చేశారు. వాస్తవానికి ప్రమోషన్ పొందిన కమ్మవారు ముగ్గురే.
- వెంకటేశ్వరస్వామి వారి పింక్ డైమండ్ చంద్రబాబు ఇంటిలోవుందని అబద్ధపు ప్రచారం చేశారు. తీరా జగన్ అధికారానికి వచ్చిన తరువాత పింక్ డైమండ్ అనేది టీటీడీలో లేదని చెప్పిందీ వాళ్లే.
- వివేకానందరెడ్డిని గొడ్డలితో క్రూరంగా నరికి చంపించారు. గొడ్డలివేటును గుండెపోటుగా సాక్షి ఛానల్‌లో అబద్ధాల స్క్రోలింగ్స్ ఇచ్చారు. నారాసుర రక్తచరిత్ర అని అబద్ధపు ప్రచారంతో ఎన్నికల్లో లబ్ధి పొందారు. అధికారానికి వచ్చాక జగన్ ప్రభుత్వం వివేకా హంతకుల్ని కాపాడింది.
- ఢిల్లీ మెడలొంచి ప్రత్యేక హెూదా తెచ్చి ఉద్యోగాల విప్లవం తెస్తానని, ఏటా డిఎస్సీ జరుపుతానని హామీలిచ్చి యువతను మోసం చేశారు.
- మద్యనిషేధం చేసి మహిళల్ని ఉద్ధరిస్తానని మహిళల్ని మోసపుచ్చారు.
- ఇలా అబద్ధాలు, మోసాలతోపాటు కుల, మత, ప్రాంతీయతత్వాలు రెచ్చగొట్టారు. సానుభూతి కోసం బాబాయిని సైతం హత్య చేయించారు.
- ఒక్క ఛాన్స్ అంటూ పాదయాత్ర చేసి సామాన్యులకు అబద్ధాలు చెప్పి నమ్మించి అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం పెద్ద ఎత్తున చేసిన చంద్రబాబు ప్రభుత్వాన్ని ఓడించి జగన్ 2019లో ముఖ్యమంత్రి అయ్యారు.
- అభివృద్ధి.. సంక్షేమం పెద్దఎత్తున చేసినా... దాన్ని క్షేత్రస్థాయిలో బ్రాండ్ చేయకపోతే, కుల, మత, ప్రాంతీయ విద్వేషాల్ని సకాలంలో ఎక్స్‌పోజ్ చేయకపోయినా నష్టం జరుగుతుందని 2019 ఎన్నికలు స్పష్టం చేస్తున్నాయి. అలాగే జగన్ ముఠా హత్యా రాజకీయాల్ని, విధ్వంసాలను సకాలంలో ఎక్స్‌పోజ్ చేసి దోషులను శిక్షించకపోయినా నష్టం వాటిల్లుతుందని 2019 ఎన్నికల నుంచి నేర్చుకొని భవిష్యత్తులో జాగ్రత్తపడాలి.
- జగన్ ముఠా దుష్ప్రచారం ఎంత నష్టం చేస్తుందో, అలాగే అసంతృప్తికి గురైన పార్టీ కార్యకర్తలు చేసే నెగటివ్ ప్రచారం కూడా నష్టం చేస్తుందని 2019 ఎన్నికలు నేర్పుతున్నాయి.
- ఏదేమైనా ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండాలంటే టీడీపీ ప్రభుత్వం ఓడిపోకుండా సుస్థిరంగా కొనసాగాలని 2019 ఎన్నికలు స్పష్టం చేస్తున్నాయి. 2019లో చంద్రబాబు తిరిగి సీఎం అయివుంటే ఇప్పటికే అమరావతి, నదుల అనుసంధానం పూర్తై.. కరువు రహిత ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఉండేది. ప్రజా రాజధాని అమరావతి పూర్తై 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు వచ్చి ఉండేవి.

### 2019-24 మధ్య జగన్ విధ్వంస పాలన

- ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలన ప్రారంభమైంది.
- రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని గోదాట్లో ముంచాడు.
- అమరావతిని విధ్వంసం చేశాడు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతీయ చిచ్చుకు కుట్ర పన్నాడు.
- కమిషన్ల కోసం సోలార్ విద్యుత్ ప్లాంట్లపై దాడులు చేశారు. కియా, జువారి, అమర్ రాజ, కాకినాడ పోర్టుపై దాడులు చేయించారు. పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచారు. కొన్ని పరిశ్రమల్ని కబ్జా చేశారు.
- 14 లక్షల ఎకరాల భూముల్ని కబ్జా చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో పట్టా భూముల దురాక్రమణకు కుట్రలు చేశారు.
- ధాన్యం సేకరణలో 51 వేల కోట్లు రైతులకు నష్టం చేశారు. రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ రద్దు చేశారు.
- ఉచిత ఇసుక రద్దు చేసి 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీశారు. ఇసుక మాఫియాగా ఏర్పడి వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు తరలించారు.
- మద్య నిషేధం చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పి, మడమ తిప్పి విషపూరిత మద్యం పోశారు. ఈ మద్యం తాగి 35 లక్షలమంది రోగాల బారిన పడ్డారు. అందులో 30 వేల మంది ప్రాణాలు పోయి వారి భార్యల తాళిబొట్లు తెంచారు. మద్యంతో లక్ష కోట్లు దోచుకున్నారు.
- బాక్సైట్, లాటరైట్, సిలికా, బీచ్ శాండ్, క్వార్ట్జ్, గ్రావెల్ మాఫియాగా మారి వేల కోట్లు దోచుకున్నారు.
- రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి తినేశారు.
- గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం మాఫియా చేసి వేల కోట్లు కొల్లగొట్టారు.
- తొమ్మిదిసార్లు విద్యుత్ ధరలు పెంచారు. చివరకు చెత్త మీద కూడా పన్ను వేశారు.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించారు.
- ప్రశ్నించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 600 మందిని హత్యలు చేయించారు.
- ప్రతిపక్షాలు, మీడియా, అమరావతి రైతుల్ని, సోషల్ మీడియా కార్యకర్తలు వేలాది మందిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపారు.
- బాధితులకు, ప్రజలకు అండగా నిలబడ్డ టీడీపీ నాయకుల శీలహననం చేస్తూ సోషల్ మీడియాలో పెట్రేగిపోయారు.
- చివరకు అసెంబ్లీలో భువనమ్మను సైతం అవమానపరచారు.
- ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలు ధ్వంసం చేయించారు.
- ఎన్నడూలేని రీతిలో దేవాలయాలపై దాడులు, దహనాలు చేశారు. బాధితులకు అండగా నిలబడ్డ చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి 53 రోజులు అక్రమ నిర్బంధం చేశారు.
- యువగళం పాదయాత్ర చేస్తున్న లోకేష్‌పై అక్రమ కేసులు పెట్టారు. అడుగడుగునా ఆటంకాలు కల్పించారు.
- జగన్ పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కరువైంది.
- రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి పోయింది. రాష్ట్ర విజభన నష్టంకన్నా జగన్ పాలన మరింత ఎక్కువ నష్టం చేకూర్చింది.

### నవరత్నాలు కాదు... అవి నవమోసాలు

- పేదలకు పదిచ్చి వారి వద్ద వంద కొట్టేసిన నయవంచకుడు జగన్.
- అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో లక్ష కొట్టేశాడు.
- డ్రైవర్‌కు రూ.10 వేలిచ్చి పెట్రోల్, డీజిల్, పోలీసు జరిమానాలు పెంచి లక్ష కొట్టేశాడు.
- రైతు భరోసాకు రూ.7,500 మాత్రమే రాష్ట్ర నిధుల నుండి ఇచ్చాడు. సున్నా వడ్డీకి నామాలు పెట్టారు. ధాన్యం రైతులకు మూడు నెలలకుగాని నగదు ఇవ్వలేదు.
- మద్యనిషేధంపై మాట తప్పి మడమ తిప్పాడు. విషపూరితమద్యం పోసం 30 వేలమంది ప్రాణాలు తీశారు. జగన్ మేనిఫెస్టో హామీల్లో 85 శాతం ఎగనామం పెట్టాడు. ఇలా నవరత్నాలు నవమోసాలయ్యాయి.
- పైగా అన్న క్యాంటీన్లు, నిరుద్యోగ భృతి, చంద్రన్న బీమా, రైతు రుణమాఫీ, పసుపు కుంకుమ, పెండ్లికానుకలు, పండుగ కానుకలులాంటి 120 చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేశారు.
- 10 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేశారు.
- లక్ష కోట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు.
- పేదల పెన్నిది చంద్రన్న.. పేదల ద్రోహి జగన్

### 2024 ఎన్నికలు- కూటమి ఘన విజయం

- దోపిడీ డబ్బు, దౌర్జన్యాలతో 175 /175 సీట్లు గెలుస్తానని జగన్ విర్రవీగారు.
- ప్రజా విశ్వాసం కోల్పోతే దోపిడీ డబ్బు ఎన్నికల్లో గెలిపించలేదని 2024 ఎన్నికలు స్పష్టం చేశాయి. జగన్ 11 స్థానాలకే పరిమితం చేశాయి.
- జగన్ పాలనలో స్వేచ్ఛ కోల్పోయిన ప్రజలకు, దగా పడ్డ పేదలకు చంద్రబాబు విలువ తెలిసి వచ్చింది. యువగళం పాదయాత్ర ప్రజా చైతన్యం పెంచింది. జనసేన, బీజేపీ కలిసి రావడంతో జగన్ ముఠా ఎన్నికల అక్రమాలకు అడ్డుకట్ట పడింది.
- జగన్ విధ్వంసక పాలన నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించగలిగేది చంద్రబాబేనని భావించిన ప్రజలు కూటమిని 164 సీట్లలో గెలిపించారు.
- 12జూన్ 2024న ప్రధాని సమక్షంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా పవన్ ఉప ముఖ్యమంత్రిగా, నారా లోకేష్ హెచ్ఆర్‌డీ మరియు ఐటీ మంత్రిగా లక్షలాదిమంది ప్రజల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.
- ఖజానా దివాలా తీసి ఉన్నా చంద్రన్న తన అనుభవం, ప్రతిష్టతో అగాధంలో ఉన్న రాష్ట్రాన్ని ఏడు నెల్లలోనే ఒడ్డుకు చేర్చారు.
- మొదటి నెలలోనే పింఛన్ ఒకేసారి రూ.వెయ్యికి పెంచి రూ.4 వేలు 1నే ఇంటివద్ద ఇస్తున్నారు. జగన్ పెంచింది రూ.250 మాత్రమే.
- రెండు వందలకు పైగా అన్న క్యాంటీన్లు పెట్టారు.
- 90 లక్షలకు పైగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చారు.
- 1నే జీతాలు, పెన్షన్లు ఇస్తున్నారు.
- 30 లక్షల టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశారు. 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నారు.
- రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులు వేగంగా జరుగుతున్నవి.
- విపత్తు సహాయం రెట్టింపు ఇచ్చారు.
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తిరిగి ప్రారంభించారు.
- పంచాయతీల్లో నరేగా పనులు ముమ్మరంగా జరుగుతున్నవి.
- పంచాయతీలు, మున్సిపాలిటీలకు కేంద్రం పంపిన నిధులు దారి మళ్లించకుండా వాటికే ఇచ్చివేశారు.
- చంద్రబాబు, లోకేష్ కృషితో 6 లక్షలకు పైగా పెట్టుబడులు వస్తున్నాయి.
- అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు, ఓర్వకల్లు, కొప్పర్తి, కృష్ణపట్నంలకు కేంద్రం నిధులు సాధించడమైంది.
- రామాయపట్నానికి బీపీఎల్, విశాఖ రైల్వే జోన్ పట్టాలెక్కాయి.
- ఇలా ఏడు నెలల్లోనే 400లకు పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని కూటమి ప్రభుత్వం చేసింది. ఈ స్థాయిలో చేసిన ప్రభుత్వం మరొకటి లేదు.

(సంపూర్ణం)

**ఏదేమైనా ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండాలంటే టీడీపీ ప్రభుత్వం ఓడిపోకుండా సుస్థిరంగా కొనసాగాలని 2019 ఎన్నికలు స్పష్టం చేస్తున్నాయి. 2019లో చంద్రబాబు తిరిగి సీఎం అయివుంటే ఇప్పటికే అమరావతి, నదుల అనుసంధానం పూర్తై.. కరవురహిత ఆంధ్రప్రదేశ్ ఆవిష్కృతమై ఉండేది. ప్రజా రాజధాని అమరావతి పూర్తై.. 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలతో హెల్దీ వెల్దీ హ్యాపీ ఏపీ సాక్షాత్కరించి ఉండేది. ఆ విషయాన్ని ఆలస్యంగానైనా గ్రహించిన రాష్ట్ర ప్రజలు -చంద్రన్న సారథ్యంలోని కూటమి సర్కారు అనూహ్య ఫలితాలతో గెలిపించారు. నెలల పాలనలోనే 400లకు పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని కూటమి అమలు చేసింది. ఈ స్థాయిలో చేసిన ప్రభుత్వం మరొకటి లేదు, ఉండదని నిరూపించుకుంది. సుస్థిర పాలనతో స్వర్ణాంధ్ర -2047 సాధన దిశగా కూటమి పరుగులు తీస్తోంది.**



చైతన్యరథం

## మనఇల్లు -మన లోకేష్ కార్యక్రమంలో

# 3వ రోజు 624 మందికి ఇంటి పట్టాలు

- ప్రాంగణంలో భావోద్వేగంతో లబ్ధిదారుల కేరింతలు
- దశాబ్దాల కల సాకారమయిందని హర్షాతిరేకాలు
- లోకేష్ చేసిన మేలు మరువలేమంటూ కృతజ్ఞతలు
- ఎప్పటికీ లోకేషే మంగళగిరి ఎమ్మెల్యేగా ఉండాలంటూ దీవెనలు



మంగళగిరి (చైతన్యరథం): మన ఇల్లు – మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్‌బాస్కో స్కూలు ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. 3వ రోజున సోమవారం మొత్తం 624 మందికి మంత్రి లోకేష్ చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. తాడేపల్లి మండలం కొలనుకొండకు చెందిన 231 మంది, తాడేపల్లి పద్మశాలి బజార్‌కు చెందిన 127మంది, పెనుమాకకు చెందిన 179 మంది, ఉండవల్లికి చెందిన 77మంది, ఇప్పటం గ్రామానికి చెందిన 10 మందికి లోకేష్ శాశ్వత పట్టాలను అందజేశారు. తాడేపల్లి మండలం పెనుమాక వాసులకు పట్టాలు అందజేస్తున్న సమయంలో ఆ ప్రాంతవాసులు భావోద్వేగానికి గురయ్యారు. జై లోకేష్... లాంగ్ లివ్ లోకేష్ అంటూ పెద్దఎత్తున ప్రాంగణంలో నినాదాలుచేశారు. దశాబ్దాలుగా తాము ఎదురుచూస్తున్న పట్టాలను అందించడంతో వారంతా ఆనందంతో పొంగిపోయారు. శాశ్వత పట్టాలు తీసుకున్న లబ్ధిదారుల ఆనందం వారి మాటల్లోనే..

### లోకేష్‌ను మా ఇంటిబిడ్డలా భావిస్తున్నాం

**- ఎస్ కె సైదులు, సర్దార్ బీ, పద్మశాలి బజార్, తాడేపల్లి**

లోకేష్ మాపై చూపుతున్న శ్రద్ధ చూస్తే కళ్లవెంట నీళ్లు తిరుగుతున్నాయి.37 సంవత్సరాలుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్నాం. పదినెలల్లోనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. లోకేష్‌ను మా ఇంటి బిడ్డలా భావిస్తున్నాం. మాకు ఇద్దరు బిడ్డలు. ఇప్పటి వరకు పట్టా లేకపోవడంతో ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయలేక పోతున్నాం. ఇప్పుడు పట్టా ఇవ్వడంతో మాకు ధైర్యం వచ్చింది. గతంలో మాటలుచెప్పినవారే కానీ పట్టించు కున్న వారు లేరు. మహిళల స్వయం ఉపాధిపై లోకేష్ శ్రద్ధ వహిస్తున్నారు. ఆడపిల్లలకు కుట్టుశిక్షణ ఇచ్చి, మిషన్లు అందజేస్తున్నారు. లోకేష్ లాంటి వ్యక్తి మా ఎమ్మెల్యేగా రావడం అదృష్టంగా భావిస్తున్నాం.



### లోకేష్ చేసిన సాయం మాటల్లో చెప్పలేం

**- జంజనం పార్వతి, లక్ష్మణరావు, పద్మశాలి బజార్, తాడేపల్లి.**

తాడేపల్లి పద్మశాలి బజార్ లో 35ఏళ్లుగా నివాసం ఉంటున్నాం. ఇప్పటివరకు మేం ఉంటున్న ఇంటికి సంబంధించి మావద్ద ఎటువంటి కాగితం లేదు. లోకేష్ చేసిన సాయాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాం.గతంలో ఎంతమంది చుట్టూ తిరిగినా పట్టించుకున్న నాథుడు లేడు. చాలా సంతోషంగా ఉంది. లోకేష్ మంగళగిరి ఎమ్మెల్యేగా వచ్చాక ఎంతో మార్పు కన్పిస్తోంది. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.కొండ ప్రాంతంలో ఉండటంతో మాకుతాగు నీటి సమస్యఉంది,కుళాయిలు కావాలనిఅడిగాం. ఆ సమస్యను కూడా త్వరలో పరిష్కరి స్తానని లోకేష్ హామీ ఇచ్చారు. మళ్లీ ఆయనే ఎమ్మెల్యే కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.



### లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు

**- వసంత, రహీం, తాడేపల్లి.**

తాడేపల్లి పోలీస్ స్టేషన్ వెనుక 2008నుంచి ఇల్లు కట్టుకుని ఉంటున్నాం. గత 16 సంవత్సరాలుగా ఎందరో నాయకులను పట్టాల గురించి అడిగినా పట్టించు కోలేదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం లోకేష్ పట్టా ఇచ్చి మాట నెరవేర్చు కున్నారు. పార్టీ భేదాలు లేకుండా అర్హులైన వారందరికీ పట్టాలు అందజేస్తున్నారు. యువకుడైన లోకేష్‌లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదల కన్పిస్తోంది. లోకేష్ లాంటి నాయకుడు మంగళగిరి ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉంది. లోకేష్ మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతారు, మాకు ఎటువంటి సందేహం లేదు.



### ఇంత త్వరగా ఇస్తారని అనుకోలేదు... మాకు ఆస్తి కల్పించారు

**- తుమ్మపూడి దేవి, ఓంకార లక్ష్మి, పానుగుమాటి వెంకటనర్సమ్మ, నాగేంద్రమ్మ, ఉండవల్లి.**



మేము ఉండవల్లి కొండవాలు ప్రాంతంలో 22 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం. ఎన్నికల సమయంలో లోకేష్ బాబు మా ప్రాంతానికి వచ్చినపుడు పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చారు. అయితే ఇంతత్వరగా ఆయన మాకు పట్టాలు ఇస్తారని ఊహించలేదు. కాయకష్టం చేసుకుని జీవించే మాకు లోకేష్ ఒక ఆస్తి కల్పించారు. ఆయన చేసిన సాయాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాం. గతంలో ఎప్పుడు మమ్మల్ని వెళ్లిపొమ్మంటారోనని భయం వేసేది. లోకేష్ మంగళగిరి ఎమ్మెల్యే అయ్యాక ఎంతో మార్పు వచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో మంచి పనులు చేస్తున్నారు. పట్టాల గురించి గతంలో ఎంతోమందిని ఎన్నిసార్లు అడిగినా ప్రయోజనం లేకపోయింది. మా చిరకాల కోరిక నెరవేరినందుకు ఆనందంగా ఉంది. లోకేష్ బాబుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాం.

### 40ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం... మా కల నెరవేర్చారు

**- రామినేని సంధ్య, కనకాల భవాని, ఉండవల్లి.**

ఉండవల్లి కొండ ప్రాంతంలో నివసిస్తున్న మా కుటుంబాలు 40ఏళ్లుగా పట్టాల కోసం ఎదురు చూస్తున్నాయి. మేం నివసించే ప్రాంతంలోనే పట్టాలు కావాలన్నది చిన్నప్పటి నుంచి మా పెద్దల కల. లోకేష్ బాబు మా చిరకాల కోరిక నెరవేర్చారు. 40ఏళ్ల కలను లోకేష్ 10నెలల్లో నెరవేర్చారు.మాకు నోట మాటరావడం లేదు.గతంలో ప్రజాప్రతినిధులను పట్టాలు అడిగితే కొండ ప్రాంతంలో సాధ్యం కాదని చెప్పారు. లోకేష్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు. మాకు స్వయం ఉపాధి కోసం స్త్రీశక్తి పథకం ద్వారా కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లు కూడా అందజేశారు. అన్నివిధాలా లోకేష్ అన్న మాకు అండగా నిలుస్తున్నారు. లోకేష్ లాంటి వ్యక్తి మా ఎమ్మెల్యే కావడం గర్వంగా ఉంది.



#### గతంలో పొక్లయినర్లు పంపారు...

### లోకేష్ బాబు ధైర్యాన్నిచ్చారు

**- దాసరి వెంకాయమ్మ, లచ్చి అనూష, నాగమల్లేశ్వరి, ఇప్పటం.**

గతంలో మా ఊరిలో రోడ్డు విస్తరణ పేరుతో పొక్లయినర్లు తెచ్చి కొందరి ఇళ్లు కూల్చేశారు. ఎప్పుడు ఎవరి ఇళ్లపైకి పొక్లయినర్లు వస్తాయోనని భయంభయంగా జీవించేవాళ్లం. ఎన్నికలకు ముందు రచ్చబండలో ఇచ్చిన వాగ్దానం మేరకు లోకేష్ బాబు మా ఇళ్లకు పట్టాలు ఇచ్చారు. ఇప్పుడు మాకు ఎటువంటి భయం లేదు. లోకేష్ బాబు ఉన్నారన్న ధైర్యం వచ్చింది. ఇప్పుడు మాకు ఎంతో ఆనందంగా ఉంది. పట్టాల కోసం 30ఏళ్లుగా ఎన్నో కష్టాలు పడ్డాం. ఎంతోమంది నాయకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా ప్రయోజనం లేకపోయింది. లోకేష్ బాబు మాట ఇవ్వడమేగాక బట్టలుపెట్టి మరీ మాకు పట్టాలిచ్చారు. నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న లోకేష్ మళ్లీమళ్లీ మా ఎమ్మెల్యేగా ఉండాలని కోరుకుంటున్నాం. మా చిరకాల కోరిక నెరవేర్చి మాకు అండగా నిలిచిన లోకేష్ బాబుకు ఎల్లప్పుడు రుణపడి ఉంటాం.



#### మేం వైసీపీకి చెందిన వాళ్లం...

### అయినా లోకేష్ పట్టాఇచ్చారు

**- నల్లపు వెంకటనరసయ్య, పార్వతి, కొలనుకొండ.**



మేం గత 20ఏళ్లుగా కొలనుకొండలో నివాసం ఉంటున్నాం. గతంలో ఎందరో పట్టాలు ఇస్తామని చెప్పారుగానీ పట్టించుకోలేదు. వాస్తవానికి మేం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లం. మేం అడగకుండానే లోకేష్ మాకు పట్టా ఇచ్చారు. గతంలో పనిచేసిన వాళ్లకు భిన్నంగా మంగళగిరి అభివృద్ధికి లోకేష్ కృషిచేస్తున్నారు. దీర్ఘకాలిక సమస్యను లోకేష్ 10నెలల్లోనే పరిష్కరించడం అభినందనీయం. గత పాలకులకు భిన్నంగా లోకేష్ పనిచేస్తున్నారు. పట్టా అందజేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం.

### కుటుంబసభ్యుడిలా మాపై శ్రద్ధ వహిస్తున్నారు

**- జాలాది వాసంతి, కొలనుకొండ.**



నారా లోకేష్ మంగళగిరి శాసనసభ్యుడిగా వచ్చిన తర్వాత దీర్ఘకాలిక సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు. 16 ఏళ్లుగా మేం పట్టాల కోసం ఎదురుచూస్తున్నాం. కుటుంబసభ్యుడిలా ప్రత్యేక శ్రద్ధ వహించి మా సమస్యను పరిష్కరించారు. పార్టీలతో సంబంధం లేకుండా మా ప్రాంతంలో ఉంటున్న వారందరికీ పట్టాలు ఇచ్చారు. గతంలో పనిచేసిన వాళ్లెవరూ ఈ విధంగా చేయలేదు. ఎన్నికలకు ముందు, తర్వాత కూడా మా వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నారు. మళ్లీ లోకేషే మా శాసనసభ్యుడిగా రావాలని కోరుకుంటున్నాం.

### లోకేష్ వచ్చాక సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు

**- చొక్కా ఆరోగ్యమేరి, కొలనుకొండ.**



నారా లోకేష్ మంగళగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక దీర్ఘకాలిక సమస్యలన్నీ పరిష్కరిస్తున్నారు. గత 19 ఏళ్లుగా మేం ఎదురుచూస్తున్న పట్టాల సమస్య పరిష్కరించారు. దీర్ఘకాలంగా ఈ ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను 10 నెలల్లోనే పరిష్కరించారు. పారిశుద్ధ్యం ఎంతో మెరుగుపడింది. మా గ్రామంలో సైడ్ కాల్వలు నిర్మించాల్సి ఉంది. అవి కూడా త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గతంలో నాయకులు మాటలు చెప్పి తర్వాత పట్టించుకునే వారు కాదు. లోకేష్ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నారు. ఆయన నేతృత్వంలో మంగళగిరి నియోజకవర్గం దేశంలో నెం.1గా నిలుస్తుందని నమ్ముతున్నాం.

చైతన్యరథం

# నా గౌరవం, పరువు నిలబెట్టారు

- మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా
- మంగళగిరి ప్రజలకు మంత్రి లోకేష్ హామీ
- నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా
- భారీ మెజారిటీతో గెలిపించడం వల్లే పెద్దఎత్తున అభివృద్ధి
- జూన్ నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు ప్రారంభిస్తాం
- 3వ రోజు మనఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో పేదలకు ఇంటి పట్టాలు అందజేసిన మంత్రి లోకేష్





మంగళగిరి (చైతన్యరథం): దేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా, మంగళగిరిని నెం. 1గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరి సహకారం కావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు – మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో సోమవారం మధ్యాహ్నం తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం ప్రజలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది దశాబ్దాలుగా మీ అందరి కల.గతంలో ఒక్కొక్కరికి జిరాక్స్ పేపర్లకే రూ. 10వేలకు పైగా ఖర్చయ్యాయి, తిరిగి తిరిగి చెప్పులరిగాయి. ఇవన్నీ చూసి మీకు పట్టాలిప్పిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాను. ఇక్కడ మూడురకాల భూములున్నాయి. తొలివిడతలో 3వేల మంది పట్టాలిస్తున్నాం. 2వ విడతలో ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి పట్టాలిస్తాం. అటవీ, ఇరిగేషన్ భూములకు కొంత టైం పడుతుంది, 3వ విడతలో అందజేస్తాం. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే గౌరవంగా మీకు ఇంటి పట్టాలు అందజేస్తున్నా. ఇచ్చిన మాట ప్రకారం 3వేల మందికి బట్టలుపెట్టి మరీ పట్టాలను అయిదురోజుల పాటు నిలబడి ఇస్తున్నా, అది మంగళగిరి ప్రజలపై తనకున్న చిత్తశుద్ధి, కమిట్‌మెంట్ అని మంత్రి లోకేష్ చెప్పారు.

## ఆ నిర్ణయమే నా జీవితాన్ని మార్చేసింది

ఒక నిర్ణయం జీవితాన్ని మార్చేస్తుందని పెద్దలు అంటారు, నా జీవితాన్ని కూడా ఒక నిర్ణయం మార్చేసింది. ఆ నిర్ణయమే మంగళగిరిలో పోటీచేయడం. 2019 ఎన్నికల్లో 21రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందునిలబడ్డా... ఒకరినొకరు అర్థం చేసుకునేలోపే ఎన్నికలైపోయాయి, 5300ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యా... మొదటిరోజు బాధ కలిగింది. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజలకు సేవచేయాలి, మంగళగిరి ప్రజల మనసు గెల్చుకోవాలన్న లక్ష్యంతో ఆనాటి నుంచి పనిచేశా. మీ ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని పథకాన్ని ప్రవేశపెట్టాం, ఈ రోజుకు కూడా ఉచితంగా మందులు ఇస్తున్నాం. మహిళలు సొంతకాళ్లపై నిలబడేందుకు కుట్టుశిక్షణ ఇచ్చి, మిషన్లు అందజేసి పని కల్పిస్తున్నాం. పిల్లలు ఆడుకునేందుకు సొంత నిధులతో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయడంతోపాటు మంగళగిరి ప్రీమియం లీగ్ కూడా ప్రవేశపెట్టాం. ఊళ్లలో పేద ఇళ్లలో పెళ్లిళ్లకు జరిగితే బట్టలు పెట్టాం. కోవిద్ సమయంలో ఆక్సిజన్, మందులు అందజేశాం. అమెరికా డాక్టర్లతో టెలిమెడిసిన్ అందజేశాం. ఇలా సొంత నిధులతో 26 సంక్షేమ కార్యక్రమాలు చేశానని మంత్రి లోకేష్ గుర్తు చేశారు.

## భారీ మెజారిటీ వల్లే చర్చ లేకుండా ఆమోదం

రచ్చబండలో మీ అందరికీ చెప్పా, నేను ఓడిపోయిన సంఖ్యలో పదిరెట్ల మెజారిటీ 53వేలతో గెలిపించండి, మీ కోసం పోరాడతాను, మీరిచ్చే మెజారిటీ కొండంత బలం ఇస్తుందని చెప్పా. మంగళగిరి అభివృద్ధి కోసం చంద్రబాబు, పవనన్నతో పోరాడతానని హామీ ఇచ్చా. భారీ మెజారిటీతో గెలిపించబట్టే ఈరోజు నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చలేకుండా ఆమోదం తెలుపుతున్నారు. 2వ కేబినెట్ మీటింగ్‌లోనే వందపడకల ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి అప్రూవల్ వచ్చింది, ఈనెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.



## మీ దెబ్బకు అవతలి నుంచి సౌండ్ లేదు

నేను ఓడిపోయినపుడు అందరూ ఎగతాళి చేశారు. ఇటీవల ఎన్నికల్లో మీరు కొట్టిన దెబ్బకు అక్కడనుంచి సౌండ్ లేదు. ఎన్నికలపుడు అందరూ సర్వేలు చేస్తారు. టీడీపీ సర్వేలో కూడా కుప్పంకంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక చంద్రబాబును కలిసి మీకన్నా ఒక్క ఓటు అయినా ఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91వేల మెజారిటీతో గెలిచా. ఇంటిపట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజి, నీరు, భూగర్భ గ్యాస్, కరెంటు కార్యక్రమాలు కూడా చేపట్టాం, టెండర్లు నడుస్తున్నాయి. జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పార్కులు, చెరువులు అభివృద్ధి చేయాలని నిర్ణయించా. 8వ తేదీన మొదటి పార్కు మంగళగిరిలో ప్రారంభిస్తున్నా. మంగళగిరి నియోజకవర్గంలో 45 పార్కులు, 35 కమ్యూనిటీ హాళ్లు నిర్మించబోతున్నాం, 6 చెరువులు అభివృద్ధి చేయబోతున్నాం. లక్ష్మీనరసింహస్వామి గుడిని కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశానాలు కూడా అభివృద్ధి చేస్తున్నాం. పద్ధతి ప్రకారం చేయాలనే ఉద్దేశంతో ఆచితూచి అడుగులు వేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

మంగళగిరిలో ప్రత్యేకహామీలు ఇచ్చాను, ఒక్కొక్క హామీ నెరవేరుస్తూ వెళ్తున్నా. మంగళగిరి పుణ్యమా అని రాష్ట్రమంతటా అభివృద్ధి చెందుతోంది. మంగళగిరి కోసం నేను రూపొందించిన శాశ్వత పట్టాల పంపిణీ కార్యక్రమం రాష్ట్రమంతటా అమలుచేసే పరిస్థితి వచ్చింది. అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులతో వత్తిడి పెరిగిందని రెవిన్యూ మంత్రి చెప్పారు. మీ పట్టాలు రెగ్యులరైజ్ చేస్తామని నేను చెప్పినపుడు అవుతుందా, లేదా అని మీరు అనుమానపడి ఉండవచ్చు. చిత్తశుద్ధితో మీ కోసం పనిచేశాం. ఒక్కరూపాయి తీసుకోకుండా 3వేల కుటుంబాలకు వెయ్యికోట్ల రూపాయల విలువైన భూములకు శాశ్వత హక్కు కల్పిస్తున్నాం. ఇది ఎన్డీఏ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. ప్రజలంతా దీనిని గుర్తుపెట్టుకోవాలి. భారీ మెజారిటీతో గెలిపించి నాపై బాధ్యత పెంచారు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి

స్వచ్ఛ మంగళగిరి పేరుతో కార్యక్రమం చేపట్టాం. ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు ప్రతిగడపకు వచ్చి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఎంటీఎంసీ పరిధిలో వెయ్యిటన్నుల చెత్త బయటకువచ్చింది. రోడ్లపై చెత్త వేయొద్దని ప్రజలను కోరుతున్నా. స్వచ్ఛతలో మంగళగిరి నెం. 1 కావాలి. ఒక ఏడాది ఓపికపడతా. ఆ తర్వాత చెత్తవేసినవారి ఇంటికివెళ్లి నేనే చెత్తఎత్తుతా. అన్నిరంగాల్లో మంగళగిరిని నెం. 1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలి. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా. నా గౌరవం నిలబెట్టారు, పరువు కాపాడారు. అందుకే మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా, మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

































చైతన్యరథం

# సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్ ప్రారంభించిన మంత్రి లోకేష్

## - చేనేత చీరను కొనుగోలు చేసి అభిమానాన్ని చాటుకున్న మంత్రి





మంగళగిరి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య ఆధ్వర్యంలో మంగళగిరిలోని తెనాలి రోడ్డు, బాప్టిస్ట్ చర్చి వద్ద జొన్నాదుల శ్రీనివాసరావు, జొన్నాదుల సాయికుమార్ నూతనంగా ఏర్పాటుచేసిన సాయిప్రియ హ్యాండ్లూమ్స్ షోరూమ్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్‌కు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య రిబ్బన్ కట్ చేసి షోరూమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. అనంతరం నందం అబద్దయ్య మనవడు జొన్నాదుల సాయికుమార్ దంపతులను ఆశీర్వదించారు. షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని తొలిగా మంగళగిరి చేనేత చీరను కొనుగోలు చేసి చేనేతల పట్ల తన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్‌విప్ పంచుమర్తి అనూరాధ, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానికీదేవి, తదితరులు పాల్గొన్నారు

# సత్కార్యానికి సహకరించక.. ‘పీ-4’పై దుష్ప్రచార దాడి ఎందుకు?

- జగన్ బిచ్చంతోనే జనం బ్రతకాలా?
- పేదలు సొంతకాళ్లపై నిలబడడం ఆ ముఠాకు ఇష్టంలేదా?
- డ్వాక్రా పేరుతో చంద్రబాబు మహిళల్ని చెడగొడుతున్నారని ఆరోజు నిందించలేదా?
- నేడు 60 వేల కోట్ల బ్యాంకు లావాదేవీలతో.. కోటిమంది డ్వాక్రా మహిళలు సొంత కాళ్లపై నిలబడుతున్నది నిజంకాదా?
- ఏపీ ట్యాక్స్ పేయర్స్ సంఖ్యను రెండు రెట్లు కుదించిన ‘వర్ధెల్లి మురళి కుతంత్రం-17’

06.04.2025 ఆదివారం అవినీతి పత్రిక ‘సాక్షి’ ఎడిట్ పేజీలో తమ యజమాని అవలక్షణాల్ని చంద్రబాబుకు అంటగడుతూ వర్ధెల్లి మురళి మరో భారీ వ్యాసం రాశారు. ఏరు దాటకముందు ఓడమల్లన్న... ఏరు దాటాక బోడిమల్లన్న అనే సామెత సరిగ్గా జగన్‌కు వర్తిస్తుందిగాని, మీరు చెప్పినట్టు చంద్రబాబుకు కాదు. మద్యనిషేధం హామీపై మాటతప్పి మడమ తిప్పారు. పైగా మీ అవినీతి కోసం విషపూరిత మద్యం పోసి 35 లక్షలమంది పేదల్ని రోగాలపాలు చేశారు. మూడు రెట్లు మద్యం ధరలుపెంచి, పేదల సంపాదన కొల్లగొట్టి, పేదల్ని నిరుపేదలుగా మార్చారు. రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం చేశారు. మెగా డిఎస్సీపై మొండిచేయి చూపి వేలాదిమంది యువతను ఆత్మహత్యలపాలు చేశారు. అలాగే గంజాయి, డ్రగ్స్ మాఫియాతో కుమ్మక్కయి యువతను నిర్వీర్యం చేశారు. ఇలా జగన్ మేనిఫెస్టోలో 85శాతం హామీలకు ఎగనామం పెట్టారు. అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలోనుంచి రూ.లక్ష కొట్టేశారు. డ్రైవర్‌కు రూ.10 వేలు ఇచ్చి.. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి రూ.లక్ష కొట్టేశారు. మత్స్యకారునికి రూ.10 వేలు ఇచ్చి, చెరువులపై వారికి ఉన్న హక్కుల్ని తొలగిస్తూ జీవో నెంబర్ 217 తెచ్చారు. ఇలా నవరత్నాల్ని నవమోసాలు చేశారు. ఇవీ బోడి మల్లన్నకు అతికే సత్యాలు!

### కోతల గాంభీర్యమేగాని కుప్పంలో విత్తులులేని డీబీటీ

డీబీటీకి రూ.2.73 వేల కోట్లు ఇచ్చి పేదల్ని ఉద్ధరించినట్టు నాన్‌స్టాప్ కాకి గోల చేస్తున్నారు. పేదల్ని సొంత కాళ్లపై నిలబెట్టే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు దారిమళ్లించారు. ఒక్క విషపూరిత మద్యంలోనే రూ.99 వేల కోట్లు పేదల సంపాదన కొల్లగొట్టారు. 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. డీజిల్, పెట్రోల్ ధరలు తారాస్థాయికి పెంచారు. ఇలా ధరలు, పన్నులు, చార్జీల బాదుడుతో వేలకోట్లు పేదలవద్ద పిండుకున్నారు. ఇలా పది రూపాయలిచ్చి.. పేదలవద్ద వంద కొట్టేశారు. పేదల పేరుతో ఆరు లక్షల కోట్లు అప్పులు తెచ్చారు. సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్లు అవినీతి చేశారు. 5 లక్షల ఎకరాలకుపైగా పేదల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేశారు. విదేశీ విద్య రద్దు చేశారు. పేదలు సొంత కాళ్లపై నిలబడే పథకాల్ని రద్దు చేశారు. పేదల్ని నిరుపేదలుగా చేసి.. మాయమాటలతో మభ్యపెట్టడమే డీబీటీపై చేసే అతి ప్రచారం. మాయమాటలకు, కపట ప్రేమలకు పేదలు ఎల్లకాలం మోసపోరు. తగిన శాస్తి చేశారు. భవిష్యత్తులో కూడా చేస్తారు.

### సూపర్ సిక్స్ ఎగ్గొట్టేందుకే ‘పీ-4’ తెచ్చారనేది పచ్చి అబద్ధం

సూపర్-6లో భాగంగా ఇప్పటికే కోటిమందికి పైగా మహిళలు గ్యాస్ తీసుకుంటున్నారు. జులై నెలలోపు ఎంతమంది పిల్లలుంటే వారందరికీ ‘తల్లికి వందనం’ ఇవ్వబోతున్నారు. మత్స్యకారులకు వేట నిషేద భృతి రూ.20 వేలు ఇవ్వబోతున్నారు. ఈనెల నుండే 16,347 ఉపాధ్యాయ నియామకాలకు డిఎస్సీ ప్రక్రియ ప్రారంభిస్తున్నారు.

ప్రతి నెలా పింఛన్లకే చంద్రబాబు ప్రభుత్వం రూ.1.60 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. అన్న క్యాంటీన్ల ద్వారా వేలాదిమంది పేదలు ఆకలి తీరుస్తోంది. ఉచిత ఇసుక విధానం ద్వారా 40 లక్షలమంది భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పనితోపాటు 125 వృత్తులు, వ్యాపారాలు లబ్ది పొందుతున్నాయి. నాణ్యమైన మద్యం ద్వారా పేదల ఆరోగ్యాలు కాపాడబడుతున్నాయి. ధాన్యం సేకరించిన 24 గంటల్లో నిధులు రైతు ఖాతాల్లో జమ చేస్తున్నారు. వేల కిలోమీటర్ల మేర రోడ్లు వేశారు. ఇప్పటికే రూ.7 లక్షల కోట్ల పెట్టబడులు ఆకర్షించి 4 లక్షల మందికి ఉద్యోగ కల్పనకు అవకాశాలు కల్పించారు. ఇక పోలవరం, నదుల అనుసంధానం, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం ఊపందుకుంది. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపబడింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించకుండా స్వయం ఉపాధి ప్రారంభమైంది. ఇలా 9 నెలల్లోనే 50 శాతానికి పైగా మేనిఫెస్టో హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేసింది. ఐదేళ్లలో జగన్ 85శాతం హామీలకు ఎగనామం పెట్టారు. ఏపీలోగాని, దేశంలోగాని ఏ పార్టీ కూడ మొదటి ఏడాదే మేనిఫెస్టో హామీలన్నీ అమలు చేసిన పరిస్థితి లేదు. జగన్ మొదటి ఏడాది అమలు చేసిన హామీలకన్నా కూటమి ప్రభుత్వం ఎక్కువరెట్లే హామీలు అమలు చేసింది. సూపర్-6లోని ప్రతి హామీ అమలు చేసి తీరుతుంది.

### పీ-4 అంటే జగన్ ముఠాకు ఎందుకంత వణుకు?

పేదరికంలేని సమాజ నిర్మాణం గొప్ప సంకల్పం. ఇందుకు పెద్దమనసు ఉంటే చేయూతనివ్వాలిగానీ దానికి విరుద్ధంగా జగన్ ముఠా ఎందుకు విషం కక్కుతోంది? అబద్ధపు ప్రచారం ఎందుకు చేస్తోంది? పేదరికం శాశ్వతంగా ఉండాలని, వారు తనపై ఆధారపడి బతకాలని, సొంత కాళ్లపై పేదలు నిలబడకూడదనేది జగన్ రెడ్డి ఫ్యూడల్, ఫ్యాక్షనిస్టు సిద్ధాంతం. పేదలకు బిస్కెట్లు వేసి అధికారానికి వచ్చి రాష్ట్ర సహజ వనరులు, ప్రభుత్వ ఖజానాను లక్ష కోట్లు కొల్లగొట్టడం జగన్ కుటుంబ మార్క్ రాజకీయం.

తెలుగు వారు ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలనేది చంద్రబాబు మార్క్ విజన్. నూటికి 80 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రకుల పేదలు పేదరికంలో మగ్గుతూ అశాంతికి గురైతే ఎవరికీ రక్షణ ఉండదు. రాష్ట్రం ప్రగతి సాధించలేదు. కనుక కేంద్ర జాతీయ మల్టీ డైమన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎండీపీఐ) ప్రకారం ఏపీలో 7.2 శాతం పేదలు అంటే 20 లక్షలమంది ఉన్నారు. ముందుగా ఈ కుటుంబాలను అభివృద్ధి చేయాలనేది చంద్రన్న సంకల్పం. గతంలో జన్మభూమి ద్వారా గ్రామాలను అభివృద్ధి చేశారు. స్వర్ణాంధ్రవిజన్ 2047 లక్ష్యాలలో భాగంగా నేడు కుటుంబాల్ని అభివృద్ధి చేయుటకు ‘మార్గదర్శి- బంగారు కుటుంబం’ అమలుకు కృషి చేస్తున్నారు. సదుద్దేశం ఉండేవాళ్లయితే ఒకటి, రెండేళ్లు చూసి దానిపై విమర్శలు చేయాలిగాని ప్రారంభంలోనే దానిపై దుష్ప్రచార దాడి దురుద్దేశం కాదా?

ఏపీలో ఆదాయపు పన్ను చెల్లిస్తున్న అధికాదాయవారు 8 లక్షల మంది అన్న జగన్ మాట అబద్ధం. నేడు ఏపీలో 22 లక్షలకు పైగా అధిక ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారున్నారు. వీరితోపాటు లక్షలాదిమంది తెలుగు ఎన్నారైలు ఉన్నారు. వివిధ రాష్ట్రాలలో స్థిరపడి మంచి స్థానంలో ఉన్న తెలుగు ప్రముఖులున్నారు. వీరందరిని భాగస్వాముల్ని చేయడం ద్వారా 20 లక్షల పేద కుటుంబాల్ని పేదరికం నుండి ఉన్నతికి తీసుకరావడం సాధ్యమే. మనసుంటే మార్గం ఉంటుంది. అమరావతి అభివృద్ధి ద్వారా దాని చుట్టూ ఉన్న వేలాది పేదలు పేదరికం నుండి బయట పడతారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అందించడం ద్వారా రాబోయే ఐదేళ్లు కొన్ని లక్షల మంది పేదలు పేదరికం నుండి ఉన్నత స్థితికి వస్తారు. 20 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ ద్వారా వచ్చే ఉద్యోగాలు, ఉపాధి పేదల అభివృద్ధికి దోహదపడుతుంది. ఇలా ఎన్నో విధాల 20 లక్షల పేదల అభివృద్ధితోపాటు రాష్ట్ర అభివృద్ధి కూడా సాధ్యమే. ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ కోటిమంది డ్వాక్రా అభివృద్ధి మన కళ్లముందు ఉంది.

తెల్లకార్డులు కోటి నలభై ఎనిమిది లక్షలు ఉన్నాయన్న జగన్ రెడ్డి తన పాలనలో ఆ కార్డులు ఉన్నవారందరికీ నవరత్నాలు ఎందుకు ఇవ్వలేదు? కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మల్టీ డైమన్షనల్ పావర్టీ ఇండెక్స్ ప్రకారం రాష్ట్రంలో ఉన్న పేదలు సుమారు 20 లక్షలమంది మాత్రమే.

### పేదల్ని అవమానించింది.. హత్యలు చేసింది జగన్ ముఠానే

చంద్రబాబు పేదల్ని అవమానించారనేది వాస్తవాల్ని వక్రీకరించి చూసే అబద్ధపు ప్రరాచమే. రైతు బిడ్డలు చదువుకోవాలని చంద్రబాబు అంటే దాన్ని వక్రీకరించి ముందు, వెనుక మాటలు కత్తిరించి వ్యవసాయం దండగ అన్నారని దుష్ప్రచారం చేశారు. ఇలాంటివే మిగిలిన ఆరోపణలు కూడా.

జగన్ పాలనలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని నిలబెట్టి మంత్రులు కుర్చీలో కూర్చొన్నారు. బీసీ మంత్రి చెల్లుబోయిన గోపాలకృష్ణ.. వైవి సుబ్బారెడ్డి ముందు మోకరిల్లజేశారు. జగన్ కూర్చొని వుంటే బీసీ, ఎస్సీ మంత్రులంతా ముని కాళ్లపైనే నిలబెట్టేవారు. 5 లక్షలకు పైగా పేదల అసైన్‌మెంట్ భూములు కబ్జా చేశారు. లక్ష కోట్లు సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారు. ప్రశ్నించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలవారిని 600లకు పైగా హత్యలు చేశారు. దుర్మార్గ లక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి తాము తప్పించుకోవడానికి చెప్పిన అబద్ధమే వందసార్లు చెబుతున్నారు.

### రైతు ద్రోహి జగన్

వైఎస్ పాలనలో 14,500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. జగన్ పాలనలో వేలాదిమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతు పాస్ పుస్తకాలపై, పొలాలపై ఆయన బొమ్మలు వేసుకున్నారు. చంద్రబాబు పాలనలో రైతు ఆత్మహత్యలు గణనీయంగా తగ్గించారు. రైతు బాంధవుడు చంద్రబాబు.. రైతు ద్రోహి జగన్!!



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు చర్యలు

- రైతులు, సీడ్, ఫీడ్ వ్యాపారులు, ఎక్స్‌పోర్టర్సే కీలకం
- అమెరికా సుంకాల నుంచి బయటపడటమే లక్ష్యం
- విద్యుత్ యూనిట్ రూ.1.50లకే రాయితీపై అందిస్తాం
- వారికి వెన్నుదన్నుగా ముఖ్యమంత్రితో మాట్లాడతాం
- నేషనల్ ఫ్రాన్స్ కో ఆర్డినేషన్‌తో ఉత్తమ ఫలితాలు
- ప్రతి జిల్లాలో ఆక్వా సదస్సులతో భరోసా కల్పిస్తాం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- కేంద్రంతో చర్చిస్తున్నాం: రఘురామకృష్ణంరాజు

విజయవాడ (చైతన్యరథం): ఆక్వా రంగంలో రైతులు, సీడ్, ఫీడ్ వ్యాపారులు, ఎక్స్ పోర్టర్స్ ఈ నాలుగు రంగాలు అతి కీలకమని ఈ సంక్షోభ సమయంలో నాలుగు విభాగా లు సమన్వయంతో పనిచేయాలని, ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్య లు తీసుకుంటుందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. అమెరికా దిగుమతి సుంకాలను పెంచిన నేపథ్యంలో రైతులు, ఆక్వారంగ నిపుణులు, వ్యాపార వేత్తలు, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో సోమవారం సమీక్ష నిర్వహించారు. ముఖ్యతిథులుగా మంత్రి అచ్చెన్నాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా స్వదేశీ వినియోగం పెంచేలా పౌల్ట్రీలో నెక్ తరహాలో ఆక్వా రంగంలోనూ రొయ్యల ఉత్పత్తుదారులతో ఓ కమిటీ వేసేందుకు ఆలోచన చేస్తున్నా మని తెలిపారు. అమెరికా సుంకాల కారణంగా తీవ్ర భయాందోళనలు చెందుతున్న ఆక్వా రైతులు- ఎగుమతిదారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పని లేదని, ఇతర మార్గాల ద్వారా ఆక్వా రంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అమెరికా అధినేత ట్రంప్ సుంకాలపై నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై పరిస్థితులను నిశితంగా సమీక్షిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాటు ఎక్కువ మంది ఆధారపడిన ఈ రంగానికి అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయంలో మత్స్య రంగం కీలక భూమిక పోషి స్తోందని, మన దేశం నుంచి అమెరికా వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై 26 శాతం దిగుమతి సుంకం అమెరికా ప్రభుత్వం విధించడం కలవరపాటుకు గురిచేస్తోందని తెలిపారు. ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచేందుకు వీలుగా ఇప్పటికే విద్యుత్తు సబ్సిడీ ప్రకటించిందని, ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50 పైసలకే అందించనున్నట్లు తెలిపారు.



ఆక్వా రైతులు ప్రభుత్వం ద్వారా ఎలాంటి ప్రయోజనం పొందా లన్నా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధన విధించిందని తెలిపారు. జోన్, నాన్ జోన్ అనే తేడా లేకుండా రిజిస్ట్రేషన్‌లు చేయనున్నట్లు వివరించారు. దాణా ధర తగ్గింపు విషయంలోనూ తయారీదారులతో చర్చిస్తున్నామని తెలిపారు.

### కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నాం

రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ అమెరికా విధించిన సుంకాల ఉపద్రవాన్ని అవ కాశంగా మలచుకుని ఎవరికీ ఎలాంటి నష్టం లేకుండా పరస్పర సహకారంతో ముందు కు వెళతామని తెలిపారు. ఆరోగ్యానికి రొయ్యల వల్ల కలిగే మేలు గురించి విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు ప్రతిఒక్కరూ రొయ్యల వినియోగం పెంచేలా చేస్తే ఎగుమ తులపై ఆధారపడాల్సిన అవసరం రాదన్నారు. రొయ్యలు తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ శరీరంలో చేరుతుందని, తద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. ఆర్మీ మెనూలో సైతం రొయ్యని చేర్చే విషయమై కేంద్ర మంత్రిని కలిసి చర్చిస్తామన్నారు. రొయ్యల సాగుదారులు తీవ్ర మనోవేదనతో ఉన్నారని, వైరస్ వంటి ఇబ్బందులు మరిం త పెరగకుండా రొయ్యలు కొనుగోలు జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్రంలోని ఎగుమతిదారులు- ఇతర రాష్ట్రాల అసోయేషన్ ప్రతినిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తు న్నామని తెలిపారు.

### రొయ్యలతో ఆరోగ్యానికి మేలు

ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్‌రావు మాట్లాడుతూ రొయ్యల్లో ప్రొటీన్ ఎక్కువగా ఉంటుం దని, ఇది ఆరోగ్యానికి మంచి చేస్తుందన్నారు. వినియోగదారుల్లో అవగాహన కల్పిస్తే రొయ్య దేశీయ వినియోగం పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆక్వా రంగం లో ఉపాధి అవకాశాలు ఎక్కువని, ఆ రంగాన్ని ఆదుకుంటామని వివరించారు. ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ ప్రాసెసింగ్, ఎక్స్‌పోర్ట్ వ్యాపారులు, హెచరీస్, ఫీడ్ వ్యాపారులు ఫండ్ ఏర్పాటు చేసుకుని ఎన్‌ఈసీసీ వలే ఎన్‌పీసీసీ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్ బాగుందన్నారు. రొయ్యలు ఆరోగ్యానికి మంచి చేస్తుందని.. నిపుణులు, వైద్యుల అభిప్రాయాలను సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచిం చారు. అమెరికా తీరుతో ఆక్వారంగం కుదేలైందని, రైతులు, వ్యాపారులు ఈ నాలుగు రోజుల్లోనే వందల కోట్లు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉపద్రవం నుంచి బయటపడే మార్గాలను ప్రభుత్వం సూచించాలని పలువురు రైతులు కోరారు. మత్స్యశా ఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ అమెరికా విధించిన సుంకాల విధింపు నుంచి తట్టుకుని నిలబడటానికి దేశీయ వినియోగం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా విధించిన సుంకం ఒక్క ఆక్వా రంగంపైనే కాదని, అన్ని ఎగుమ తులకు వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, జీఎఫ్‌ఎస్‌టీ డెరెక్టర్ సి.కుటుంబరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, ఆక్వా ఎగుమతిదారులు, ఉత్పత్తిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యాసంస్థల ప్రక్షాళన

- గత ప్రభుత్వంలో నిబంధనల ఉల్లంఘన
- అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్
- హెచ్‌పీసీ ఛైర్మన్‌తో సమావేశంలో సూచన



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు..వాటి నిర్వహ ణను నియమాలకు అనుగుణంగా పూర్తిగా ప్రక్షాళన చేయాలని వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు, నిర్వహణను పర్యవేక్షించే హైపవర్ కమిటీ కొత్త ఛైర్మన్, మాజీ హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసా దరావు ఆదివారం బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. సోమవారం ఆయన మంత్రి సత్యకుమార్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు, వాటి నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ విషయాల్లో పలు లోపాలు తమ దృష్టికొచ్చాయని వివరించారు. పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోప ణలు వచ్చాయని, వాటికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఈ విషయంలో హెచ్‌పీసీకి కూటమి ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో దాదాపు 560 విద్యా సంస్థల్లో ఏడాదికి 30,000 మంది నర్సులు ఉత్తీర్ణులవుతున్నారని, వీరిలో 133 సంస్థలు అనగా మొత్తంలో దాదాపు 25 శాతం 2019-2024 కాలంలో ఏర్పాటు కాగా అదే సమయంలో భారతీయ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనలను ఉల్లంఘించి పేరెంట్ హాస్పిటల్ లేకుండానే 28 సంస్థల స్థాపనకు అనుమతించారని మంత్రి ఆం దోళన వ్యక్తం చేశారు. గత పది నెలల కాలంలో కూటమి ప్రభుత్వం కేవలం 15 నర్సిం గ్ విద్యాసంస్థల ఏర్పాటుకు మాత్రమే లోతైన పరిశీలన అనంతరం అనుమతించిం దని తెలిపారు. పేరెం ట్ హాస్పిటల్ లేకుండా కొత్త సంస్థల ఏర్పాటు కోసం తనపై ఒత్తిడి వచ్చినా అనుమతించడానికి తిరస్కరించినట్లు తెలిపారు. నర్సింగ్ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించే దిశగా సరైన పర్యవేక్షణ లోపిస్తోందని, ఈ దిశగా పటిష్టమై న చర్యలు చేపట్టాలని సూచించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు వాటి నిర్వహణకు సంబంధించి హెచ్‌పీసీ రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్, డీఎంఈల మధ్య సరైన సమన్వయంతో మంచి ఫలితాలు సాధించేలా తగు చర్యలు చేపట్టాలని సూచించారు.

# టీడీఆర్ బాధితులకు అండగా ప్రభుత్వం

- వైసీపీ పాలనలో పెద్దఎత్తున అక్రమాలు
- తిరుపతిలో కుంభకోణంపై విచారణ చేపట్టాలి
- టీఎంసీ అధికారులు తీరు మార్చుకోకుంటే చర్యలు
- కమిషనర్‌ను కోరిన శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు
- కార్పొరేషన్‌లో టీడీఆర్ మేళా స్పెషల్ డ్రైవ్ పరిశీలన



తిరుపతి (చైతన్యరథం): తిరుపతి మున్సిపాలిటీలో గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో అవినీతికి పాల్పడిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన టీడీఆర్ మేళా స్పెషల్ డ్రైవ్‌ను తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు జి.నర్సింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణతో కలిసి పరిశీలించారు. మేళా కు పెద్దఎత్తున వచ్చిన బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పట్టణ అభివృద్ధి పనులు, విస్తరణ పనుల్లో భాగంగా అర్హులకు అన్యాయం చేసి బినామీలకు లబ్ధి చేకూరేలా వైసీపీ నేతలు చేసిన అవకతవకలను క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలని మున్సిపల్ కమిషనర్ మౌర్యారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌తో శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతిలో అభివృద్ధి పనులకు ఎంత ఖర్చుపెట్టారో, ఎక్కడ అభివృద్ధి చేశారో స్పష్టత లేదని తెలిపారు. వాటికి సంబంధించిన బిల్లులను నిలిపివేసి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అప్పటి మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ మేయర్‌లు భూమన కరుణాకర్‌రెడ్డి, అభినయ్ రెడ్డిల ప్రోద్భలంతో వారి బినామీలకు లబ్ధి చేకూరే విధంగా ఆనాడు ప్రభుత్వం పనిచేసిం దని, దాని కారణంగా అర్హులు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. తుడా మాస్టర్ ప్లాన్‌ను అనుసరించకుండా దానికి విరుద్ధంగా వైసీపీ నేతలు ఈ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. దానికి మున్సిపల్ సిబ్బంది కూడా సహకరించడంతో రాష్ట్రంలోనే అతి పెద్ద టీడీఆర్ స్కామ్ తిరుపతిలో జరిగిందన్నారు. బాధితులకు కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా లెక్కలు, కొలతలు లేకుండా ఇష్టానుసారంగా భవనాలను కొట్టేశారు..వాటికి సంబంధించి వివరాలు కూడా లేకపోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారని వివ రించారు. కమిర్షియల్‌ను నాన్ కమర్షియల్‌గా, నాన్ కమర్షియల్‌ను కమర్షియల్‌గా ఇష్టా నుసారంగా నమోదు చేశారన్నారు. తిరుపతి మున్సిపాలిటీలో ఇంకా వైసీపీ మత్తులోనే ఉన్నారని ఆరోపించారు. తక్షణమే గత ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ పనిచేసిన అధి కారులు, సిబ్బందిని బదిలీ చేయాలని కోరారు.

అడిషనల్ కమిషనర్ చరణ్‌తేజరెడ్డి ఇం కా వైసీపీ మత్తులోనే ఉన్నాడని, ప్రజలు కూడా ఆయనను తక్షణమే తొలగించాలని ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు. టీఎంసీ అధికారులు పనితీరును మార్చుకోవాలని, ప్రజలకు పారదర్శకమైన పాలన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు విన్నవించారు. దీనిపై కమిషనర్ మౌర్యా స్పందిస్తూ గతంలో తమ దగ్గర నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టామని బదులిచ్చారు. అలాగే ప్రజల నుంచి మీ నుంచి వస్తున్న అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు చేపడతా మని, బదిలీలకు సంబంధించి చర్యలు చేపడుతున్నామని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నేతలు పులిగోరు మురళీకృష్ణారెడ్డి, శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్, తెలుగు యువత నాయకులు తోట వాసుదేవ, హేమంత్ రాయల్, గోపీ, రంజిత్, మధు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# మహానాడు కోసం కడపలో స్థలాలు పరిశీలించిన పల్లా

కడప (చైతన్యరథం): ఈ ఏడాది తెలుగుదేశం పార్టీ మహానాడు కడప జిల్లాలో నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సోమవారం జిల్లాలో మహానాడు నిర్వహణకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. అంతకుముందు కడప స్టేట్ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి పల్లాకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తరువాత మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి పల్లా శ్రీనివాసరావు మహానాడు నిర్వహణకు అనువుగా ఉండే పలు స్థలాలను పరిశీలించారు. కమలాపురం నియోజకవర్గం లోని ఏయిర్ పోర్ట్ శాటిలైట్ సిటీ ఎదురుగా ఉన్న 100 ఎకరాలకు పైగా ఉన్నా స్థలాన్ని, సీకే దిన్నెలోని జయరాజ్ గార్డెన్స్‌లోని ఖాళీ స్థలాన్ని, కడప లోని ఎన్‌జీవోస్ కాలనీ స్థలాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా మీడియాతో పల్లా శ్రీనివాస మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని వచ్చే మే నెల 27, 28, 29 తేదీల్లో కడప జిల్లాలో పార్టీ మహానాడు నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా అనువైన స్థలాలను పరిశీలించామన్నారు. దీనిపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు నివేదిక అందజేస్తామన్నారు. మహానాడు నిర్వహణతో కడప జిల్లాలో పార్టీ మరింత బలోపేతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్సీలు రాంభూపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి, బద్వేల్ టీడీపీ ఇన్‌ఛార్జి రితిష్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# మాజీ వీఆర్వో 111 ఎకరాల కబ్జా

- కుమారుడితో కలిసి అక్రమ పట్టాలు
- గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వాకం
- పెద్దిరెడ్డి బామ్మర్ది భూకబ్జా..ఆపై దాడి
- ఫిర్యాదు చేస్తే బాధితుడిపై తప్పుడు కేసు
- న్యాయం చేయాలని ప్రజావినతులో గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర



మంగళగిరి (చైతన్యరథం): తమ గ్రామంలో మాజీ వీఆర్వో, ఆయన కుమారుడు పునుగుబాటి రవి గత ప్రభుత్వంలో ఇనాం భూములు, ప్రభుత్వ భూములు 111 ఎకరా లు ఆక్రమించుకుని అక్రమ పట్టాలు సృష్టించుకున్నారని ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం మండలం పెద్ద గోగులపల్లి గ్రామానికి చెందిన ఏలూరి చిన్న రాజేంద్రప్రసాద్ ఫిర్యాదు చేశాడు. వాటిని రద్దు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్‌లో వినతిపత్రం ఇచ్చారు. మంత్రి కొల్లు రవీంద్ర, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి అర్జీలు స్వీకరించారు.

అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆఫీసులో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న సురేష్‌కుమార్ అనే వ్యక్తి హౌస్ కీపింగ్ మహిళలను వేధిస్తున్నాడని రాయచోటికి చెందిన రామచంద్ర అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ఇంటి బాత్‌రూమ్‌లు కడగటానికి రమ్మని.. లేకుంటే పనిలో నుంచి తీయిస్తానని బూతులు తిడుతున్నాడని.. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అంధుడినైన తనకు ఎస్బీఐ బ్యాంకులో కారుణ్య నియామక ఉద్యోగం ఇప్పిస్తాన ని పెట్ల శ్రీను అనే వ్యక్తి తన వద్ద రూ.7,60,000 తీసుకుని మోసం చేశాడని పశ్చి మగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పడమటిపాలెం గ్రామానికి చెందిన పులపర్తి ఏడుకొండలు ఆవేదన వ్యక్తం చేశాడు. తన డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

తన ఆస్తిని తన సోదరుడి కుమార్తె లీజ్ అగ్రిమెంట్ పేరుతో సంతకాలు పెట్టిం చుకుని దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకుని తనను మోసం చేసిందని.. ఆ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి తన ఆస్తి తనకు దక్కేలా చూడాలని గుంటూరుకు చెందిన అంకా నిర్మల వినతిపత్రం అందజేసింది.

పెద్దిరెడ్డి బావమరుదులు తమ భూములను ఆక్రమించుకున్నారని, తహసీల్దారు కార్యాలయంలో అర్జీ ఇవ్వగా అధికారులు కొలిచి హద్దులు చూపించారని అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలానికి చెందిన కాల్వపల్లి నారా వెంకటరమణ తెలిపారు. అయితే వైసీపీ నేతలు, సాక్షి విలేకరి రమణ వచ్చి తమపై దాడి చేశారని.. దీనిపై స్టేషన్‌లో కేసు పెట్టేందుకు వెళితే



తమపైనే తప్పుడు కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏరువ దేవేంద్రరెడ్డి అనే వ్యక్తి తన పంటను ఉద్దేశపూర్వకంగా నాశనం చేస్తూ తనకు నష్టం కలిగిస్తున్నాడని గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామా నికి చెందిన పల్లా శ్రీనివాసరావు ఫిర్యాదు చేశాడు. ఎస్సీ, ఎస్టీలతో తనపై తప్పుడు కేసు లు పెట్టి ఇబ్బంది పెడుతున్నాడని.. పోలీసులు కూడా పట్టించుకోవడం లేదని తెలిపాడు.

తమ కాలనీలోని ఇళ్లు నేషనల్ హైవే 716 విస్తరణలో పోయాయని, తమకు పరిహారం రాకుండా గత ప్రభుత్వంలో వైసీపీ నేత అడ్డుకున్నాడని తిరుపతి జిల్లా రేణి గుంట మండలం కరకంబాడి ఇందిరానగర్ బీసీ కాలనీకి చెందిన వ్యక్తులు ఫిర్యాదు చేశారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే అనుచరుడు రమేష్, రెవెన్యూ అధికారులు వచ్చి తమకు ఇచ్చే పరిహారంలో వారికి 50 శాతం పర్సంటేజ్ ఇస్తే కాంపన్సేషన్ పెంచి ఇప్పిస్తామని చెప్పారని, దానిక ఒప్పుకోకపోయేసరికి రికార్డులు తారుమారు చేసి తమకు రావాల్సిన పరిహారం అందకుండా చేశారని.. తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు.

వైసీపీ సానుభూతి పరుడు చింతల శ్రీనివాసరావు తన భూమిని కబ్జా చేసి ఇతరు లకు విక్రయించాడని పల్నాడు జిల్లా కారెంపూడి మండలానికి చెందిన మంద రాణి ఫిర్యాదు చేసింది. దాంతో తన స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని.. విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని కోరింది.

తన కుమార్తెకు విదేశాల్లో చదువుకునేందుకు సాయం చేస్తానని నమ్మించి అక్కడ కాలేజీ ఫీజుల పేరుతో తమ వద్ద రూ.13 లక్షలు డబ్బులు తీసుకుని కె.భవాని, శ్రీధర్ లు తమను మోసం చేశారని ఎన్టీఆర్ జిల్లా నిడమానూరుకు చెందిన వల్లభనేని నందిని ఆవేదన వ్యక్తం చేసింది. వారి పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చారు.







చైతన్యరథం

# అడవి బిడ్డలకు అండగా కూటమి ప్రభుత్వం

- గిరిజనుల సంక్షేమమే మా ప్రభుత్వ ఆశయం
- 2018లో ఇక్కడ రోడ్ల పరిస్థితి చూసి ఆవేదన చెందా
- మాటకు కట్టుబడి ‘అడవితల్లి బాట’తో ముందుకు వచ్చా
- వైసీపీ ఐదేళ్లలో ఏజెన్సీ అభివృద్ధికి రూ.92 కోట్ల ఖర్చు
- తమ ప్రభుత్వం ఏడాదిలోపే రూ.1,005 కోట్లు ఇచ్చింది
- గిరిజన యువత గంజాయి వీడి పర్యాటకంపై దృష్టి పెట్టండి
- అడవితల్లి బాటలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్
- డుంబ్రీగూడలో మొదటిదశ కార్యక్రమానికి శ్రీకారం
- పెదపాడు గిరిజనులతో ముఖాముఖి సమావేశం







అరకు (చైతన్యరథం): అడవినే నమ్ముకున్న గిరిపుత్రుల గురించి మనసుతో ఆలోచి స్తాం.. వారి అభివృద్ధి, అభ్యున్నతి కోసం నిత్యం తపిస్తాం. మాకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదు.. గిరి పుత్రుల సంపూర్ణ అభివృద్ధి, జీవనశైలి మెరుగుపరచడమే ముఖ్యమని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో గిరిజనుల అభివృద్ధికి రూ.92 కోట్లు ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం ఏడాది లోపే రూ.1005 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గ్రామాల అనుసంధానానికి రోడ్లను నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టిన “అడవితల్లి బాట” కార్యక్ర మాన్ని సోమవారం అరకు నియోజకవర్గం డుంబ్రీగూడలో ఆయన ప్రారంభించారు. అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా చాపరాయి నుంచి పెదపాడు వరకు 2.2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును రూ.2.12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. రూ.1,005 కోట్లతో గిరిజన గ్రామాలను కలుపుతూ నిర్మించబో తున్న 558 రోడ్లకు సంబంధించి మొదటి దశలో పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. అనంతరం మాట్లాడుతూ కేవలం మాటలు చెప్పి శంకుస్థాపన ఫలకాలు వేసి వెళ్లిపోవడం కాద ని, వారంరోజుల్లోనే పనులు మొదలుపెట్టి పూర్తయ్యేలా చూసే బాధ్యతను తీసుకుం టా మని పునరుద్ఘాటించారు. 2018 పోరాట యాత్ర సమయంలో అరకులో వారంరోజుల పాటు పర్యటించాను. ఆ సమయంలో అడవి బిడ్డల కోసం ఏదైనా చేయాలని బలంగా సంకల్పించాను. మూడునెలల క్రితం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించినప్పుడు రోడ్ల నిర్మా ణం విషయంలో అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికతో వస్తానని మాటిచ్చాను. ఇప్పుడు అదే ప్రణాళికతో డోలీ మోతల రహిత ఏజెన్సీ సాకారానికి మీ ముందుకు వచ్చినట్లు చెప్పారు.

## గత ప్రభుత్వం నిధులను అడ్డగోలుగా వాడేసింది

గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రోడ్లు ఉండాలి. గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో తక్కువ మంది జనాభాతో ఉంటాయి. వాటిని అనుసం ధిం చాలనే గొప్ప సంకల్పంతో ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్‌మన్ కార్యక్రమం తీసుకువచ్చింది. 500 జనాభా లోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశం. నిధులు లేని సమ యంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు.

అడవితల్లి బాటకు చంద్రబాబు బలం ఇచ్చారు

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరకు వెళ్లి నేను అడిగిన పని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభివృద్ధికి రోడ్లు వేయాలని కోరాను. అడిగిన వెంటన రూ.49 కోట్లు ఇవ్వడం చాలా సంతోషం కలిగించింది. అడవితల్లి బాటకు చంద్రబాబు బలం ఇచ్చారు. నేను ఓట్ల కోసమో.. రాజకీయం చేయడం కోసమో ఇక్కడికి రాలేదు. అడివితల్లికి ఏదో చేయాలన్న ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమమే అడవితల్లి బాట కార్యక్రమం. అరకు ప్రాంతం ఒక అద్భుతం. టూరిజం పూర్తిస్థాయిలో ఇక్కడ అభివృద్ధి చెందాలి. దేశం మొత్తం అరకు వైపు చూసేలా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలి. కూటమి ప్రభుత్వం అడవితల్లి బాటలో చేపట్టిన పనులు వారంలో ప్రారంభం అవుతాయి. అతి త్వరలో పూర్తవుతాయి. మారు మూల గిరిజన గ్రామాలను సైతం అనుసంధానం చేసేందుకు ఈ కార్యక్రమం ఉపయో గపడుతుంది. రాష్ట్రంలో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ లేదు. ప్రస్తుతం అడవితల్లి బాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నాం. మిగిలిన గ్రామాలకు కూడా సమీప కాలంలో పూర్తి చేస్తాం.

## పర్యాటకంతో అవకాశాలు..గంజాయిని వీడాలి

పెదపాడు గ్రామానికి వెళ్లిన తర్వాత అక్కడ ప్రజలు కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వాటికి పరిష్కారంగా 12 పనులను మంజూరు చేశాం. అరకు ప్రాంతంలో యువత గంజాయి వీడి పర్యాటకం వైపు దృష్టి సారించాలి. పర్యాటకంలో అపార అవకాశాలు ఉన్నాయి. చాపరాయి దగ్గర బ్రిడ్జి కావాలని కోరారు. పర్యావరణ అనుకూల బ్రిడ్జిని ఇక్కడ నిర్మించాలి. దానికి ఒక చక్కటి పరిష్కారం వెతుకుతాం కూటమి ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతల కష్టం తప్పుతోంది. అనంతగిరి మం డలం, పొలంగూడ గిరిజన గ్రామంలో బీటీ రోడ్డు వేయడంతో ఆ గిరిజన గ్రామంలో అంబులెన్స్ కూత మొదటిసారి వినిపించింది. అరకు కాఫీ దేశానికి ప్రసిద్ధి. ప్రస్తుతం అరకులో కాఫీ తోటలు 2.25 లక్షల ఎకరాల్లో ఉన్నాయి. మరో లక్ష ఎకరాల్లో కాఫీ తోట లు పెంచేందుకు, ఎత్తయిన ప్రాంతాల్లో ఉద్యాన వనాలు పెంచేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి సాయం చేయాలని కలెక్టర్ కోరారు. దీనిపై సాధ్యాసాధ్యా లను పరిశీలించి వెంటనే పనులను చేసేందుకు అనుమతులు ఇచ్చేలా ప్రయత్నిస్తాం. కాఫీ ఉత్పత్తుల సాగు పెరిగితే స్థానిక యువతకు ఉపాధి మెండుగా లభిస్తుంది. దీనివల్ల అరకు ప్రాంతంలో ప్రజల జీవన శైలి మెరుగవుతుంది.

## మూఢ నమ్మకాలు వద్దు.. అడవులను కాపాడండి

ఇంకా ఏజెన్సీ ప్రాంతాల్లో చేతబడి, చిల్లంగి వంటి మూఢ నమ్మకాలు అధికంగా ఉన్నట్టు పోలీసుల చెబుతున్నారు. మూఢ నమ్మకాలతో ఇటీవల 9 మందిని హత్య చేసిన ట్టు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. ఈ కాలంలోనూ మూఢ నమ్మకాలు సహేతుకం కాదు. పోలీసులు దీనిపై చైతన్యం నింపేలా వికాస్ అనే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం. అడవులపై కూడా నిర్లక్ష్యం వీడాలి. సిగిరెట్లు తాగి నిర్లక్ష్యంగా పడవే యడం, అడవుల్లో చిన్న చిన్న మంటల వల్ల పెను నష్టం జరుగుతుంది. మూగ జీవాలు యాతన అనుభవిస్తాయి. వాటిని వీడాలి. ప్రజల మనసులు గెలుచుకోవాలంటే వారికి వారి అవసరాలు, సౌకర్యాలు, వసతు లు తీర్చే ప్రభుత్వం కావాలి. అలాంటి ప్రయత్నమే కూటమి ప్రభుత్వం చేస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి మన్యం ప్రాంతంలో కూటమి ప్రభు త్వ పతాకాలు రెపరెపలాడాలి. రాష్ట్రంలో 15 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం ఉండాలి. అప్పుడే విభజన గాయాల నుంచి, గత ప్రభుత్వం ఏర్పరిచిన దెబ్బల నుంచి బయటపడగలం. దీనికి ప్రజల ఆశీస్సులు కావాలి. చిన్నాభిన్నం అయిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సీఎం చంద్రబాబు చక్కదిద్దుతున్నారు.

## పెదపాడు 12 అభివృద్ధి కార్యక్రమాల పూర్తికి హామీ

డుంబ్రిగూడ మండల పరిధిలోని పెదపాడు గ్రామంలో తారురోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీవీటీజీ గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తూ ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసింది. అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల్లో రహదారులు, డ్రెయిన్లతో పాటు పాఠశాలలు, తాగునీటి సౌకర్యం, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట నున్నారు. అడవితల్లి బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అనంతరం పెదపాడు గ్రామస్తులతో పవన్‌కళ్యాణ్ ముఖాముఖీ సమావేశమయ్యారు. ఆ గ్రామానికి చెందిన పాంగి మాధురి (మ్యాగీ) అనే మహిళ సౌకర్యాలు లేక తాము పడుతున్న ఇబ్బందులు గ్రామస్తుల తరపున తెలియజేస్తూ అర్జీ ఇచ్చారు. చాపరాయి గడ్డ వద్ద బ్రిడ్జి నిర్మిం చాలని కోరారు. వాటితో పాటు తాగునీరు, పాఠశాల భవనం నిర్మాణం, గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, రచ్చబండ నిర్మాణంతో పాటు లైబ్రరీ, విలేజ్ హెల్త్ క్లినిక్, సెల్ టవర్ నిర్మించాలంటూ వినతిపత్రం సమర్పించారు. పెదపాడు గ్రామస్తులు కోరిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని పవన్ హామీ ఇచ్చారు. గ్రామస్తులు కోరిన 12 అభివృద్ధి కార్యక్రమాలను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు పవన్ రాకతో గ్రామ శివారులో ఎదురువచ్చిన గిరిజన మహిళలు మా కష్టాలు తీర్చే మా దేవుడు.. మా గ్రామానికి వచ్చాడు అంటూ గిరిజన తెగకు చెందిన కోది భాషలో పాటలు పాడుతూ హారతులతో స్వాగతం పలికారు. పెదపాడు మహి ళలు సంప్రదాయ థింసా నృత్యంతో గ్రామంలోకి ఆహ్వానించారు. గ్రామ పర్యటనలో భాగంగా గిరిపుత్రులు తమ ప్రాంతంలో సేంద్రీయ పద్ధతిలో పండించే గిరిజన ఉత్ప త్తులతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. పెదపాడు గ్రామ పర్యటనలో భాగంగా అద్దె ఇంట్లో నిర్వహిస్తున్న మినీ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులతో ముచ్చటించి వారికి పుస్తకాలు, స్వీట్లు పంచారు. కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో కలసి మొక్కలు నాటారు. ప్రజా పోరాటయాత్ర సమయంలో సమస్యలను తన దృష్టికి తెచ్చిన గిరిజన మహిళ రాములమ్మను చూడ గానే గుర్తుపట్టి ఆప్యాయంగా పలుకరించి హత్తుకున్నారు పోరాట యాత్ర సమయం లో మార్షల్ ఆర్ట్సులో శిక్షణ తీసుకుంటున్న చిట్టిబాబు అనే యువకుడు పవన్ కళ్యా ణ్‌ను కలవగా ప్రోత్సాహం అందించారు. సోమవారం పెదపాడులో చిట్టిబాబు పవన్‌ను కలిసి ఇటీవల థాయ్‌ల్యాండ్ వేదికగా జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తాను సాధించిన విజయాలను ఆయనకు వివరించారు. పెదపాడు నుంచి తిరుగు ప్రయాణంలో పోతంగి గ్రామ పంచాయతీ పరిధిలోని 8 గ్రామాల ప్రజలు సమస్య లపై అర్జీ ఇచ్చారు. పెదపాడుకు చెందిన గిరిజనుడు అడ్డాకులతో స్వయంగా కుట్టిన టోపీని పవన్‌కు అలంకరించారు. ఈ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన తీరును పరిశీలించి త్వరలో నూతన పాఠశాల నిర్మిస్తానని హామీ ఇచ్చి వారికి తమాషా పిట్టకథల పుస్తకాలు, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి, మండలి విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, ఆర్జీసీ రీజనల్ చైర్మన్ దొన్ను దొర పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రులపై పనితీరు మెరుగు

**ఐవీఆర్ఎస్ సర్వేలో సానుకూల దృక్పథం**

అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వాసుపత్రులపై ప్రజల్లో సాను కూలపై సానుకూల వైఖరి వ్యక్తమవుతోంది. గత మూడు నెలల్లో నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేలో ఈ విషయం స్పష్టమైంది. ఈ ఏడాది జనవరి 27, ఫిబ్రవరి 7, మార్చ్ 5, తాజాగా ఏప్రిల్ 7న ప్రభుత్వాసుపత్రులపై నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వే ఫలితాలను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. డీఎంఈ పర్యవేక్షణలో ఉన్న 32, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలో ఉన్న 242 ప్రభుత్వాసుపత్రులకు సంబంధించి నాలుగు సార్లు ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. డీఎంఈ ఆసుపత్రిలలో జనవరి సర్వేలో 66 శాతం ప్రజలు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలపగా తాజా సర్వే నాటికి ఈ విషయంలో ప్రజాబి,ప్రాయం 12.33 శాతం అదనంగా బలపడి సానుకూలత 74.14 శాతానికి పెరిగింది. వైద్యులు రాసిన మందులు ఇచ్చే అంశంపై సానుకూలత 57 శాతం నుంచి 18.65 శాతం పెరిగి తాజాగా 67.63 శాతంగా నమోదు అయింది. జనవరి సర్వేలో ఆసుపత్రు లలో అవినీతి ఉందన్న ప్రజలు 63 శాతం నుంచి 34 శాతానికి పైగా తగ్గి తాజా సర్వేలో 41.17 శాతం మాత్రమే అవినీతిని గమ నించామని వెల్లడించారు. సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి కూడా పై విష యాల్లో సానుకూలత పెరిగింది. వైద్యులు, సిబ్బంది అందుబాటుపై జనవరి సర్వేలో 58 శాతం మాత్రమే సానుకూ లంగా స్పందించగా తాజా సర్వే నాటికి అది 27 శాతం పెరిగి 74 శాతం ప్రజలు సానుకూలంగా స్పందించారు. అవినీతిని గమనిం చామన్న వారి సంఖ్య 61 శాతం నుంచి 41 శాతానికి తగ్గింది. వైద్యులు రాసిన మందులు ఇస్తున్నారన్న వారి సంఖ్య 59 శాతం నుంచి తాజాగా 79 శాతానికి పెరిగింది. అయితే డీఎంఈ, సెకం డరీ ఆసుపత్రులలో పారిశుధ్యంపై ప్రజలు పెదవి విరిచారు. డీఎంఈ ఆసుపత్రులలో పరిశు భ్రత బాగానే ఉందన్న వారు జన వరి సర్వేలో 60 శాతం ఉండగా తాజాగా అది 49 శాతానికి పడి పోయింది. సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి ఇది 67 శాతం నుంచి 50 శాతానికి పడిపోయింది.

# మాతృభాషలో మాట్లాడటం గర్వంగా భావించాలి

**- స్పీకర్ అయ్యన్న పాత్రుడి ఉద్బోధ**

**- 3వ ప్రపంచ తెలుగు మహాసభల లోగో ఆవిష్కరణ**

విశాఖపట్నం (చైతన్యరథం): మాతృభాషకు పెద్దపేట వేయడం ప్రభుత్వం, ప్రజల బాధ్యత అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. మాతృభాషలో మాట్లాడటం ప్రతి ఒక్కరూ గర్వంగా భావించాలని, విద్యా బోధనలో తెలుగుకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తమకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగు భాష, సంస్కృతి, తెలుగువారి ఆత్మగౌరవం కోసం జీవించి అందరికీ ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభలు –2026 లోగోను విశాఖలోని గోల్ఫ్ క్లబ్లో సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు తెలుగు సంస్కృతికి ప్రాధాన్యత ఇస్తూ మాతృభాషను మరింత ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమని కొనియాడారు. డా. గజల్ శ్రీనివాస్, ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 2026 జనవరి 3, 4, 5 తేదీల్లో అమరావతి రాజధాని ప్రాంతం గుంటూరు శ్రీ సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ గ్రౌండ్స్‌లో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు.

తెలుగు భాషాభిమాని అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా ఈ లోగో ఆవిష్కరణ జరగడమంటే ప్రతి తెలుగుబిడ్డ దీన్ని ఆవిష్కరించినట్లేనని డా. గజల్ శ్రీనివాస్ అన్నారు. ఆంధ్ర మేవ జయతే అన్న నినాదంతో ఏపీలోని అతి పెద్ద తెలుగు పండుగగా ఈ మహాసభలు జరుగుతాయని, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్ర ప్రముఖులు, దేశాధినేతలు, న్యాయమూర్తులు, సినిమా, సాహితీ, సాంస్కృతిక ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొంటారన్నారు. యువతకు, విద్యార్థినీ విద్యార్థులకు ఈ మహాసభల్లో వారి సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్తు కార్యదర్శి రెడ్డప్ప దేవేజీ, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, మహాసభల ముఖ్య సమన్వయకర్త పి.రామచంద్రరాజు, రెడ్ క్రాస్ రాష్ట్ర అధ్యక్షుడు వైడీ రామారావు. కళాభారతి అధ్యక్షుడు ఎంఎస్ఎన్ రాజు, కోడూరి సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# 21 వేల మంది విద్యార్థులతో మహా సూర్యవందనం

**- ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి**





అరకు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో 21 వేల మంది విద్యార్థులతో ప్రపంచ రికార్డు సాధించేలా 'మహా సూర్యవందనం' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. 21 వేల మంది విద్యార్థులతో 108 సార్లు సూర్యనమస్కారాలు చేయించారు. అరకులోని గిరిజన సంక్షేమ వసతి గృహం మైదానంలో సోమవారం ఈ మహా సూర్యవందనం కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రారంభించగా.. ఐటీడీఏ, గిరిజన విద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నమోదు చేసేందుకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి ఏలేసా రైనాడ్ వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ.. ఇది గిరిజన ప్రాంతంలో జరిగిన గొప్ప కార్యక్రమం అన్నారు. 5 మండలాల పరిధిలోని 41 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 21 వేల మంది విద్యార్థినీ,విద్యార్థులు ఈ మహా సూర్యవందనంలో పాల్గొన్నారు. గిరిజన బిడ్డలు తలచుకుంటే ఏదైనా సాధిస్తారు అనడానికి ఇదే నిదర్శనమన్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల నిత్య జీవితంలో ఇది నిరంతర అభ్యాసంగా నిలవాలన్నారు.





# ఒంటిమిట్ట కళ్యాణోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు

**- అధికారులకు మంత్రుల ఆదేశం**

**- 11న సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడి**

**- కట్టుదిట్టమైన బందోబస్తు చేయాలని ఆదేశం**

**- జిల్లా అధికారులతో మంత్రులు ఆనం, సవిత సమీక్ష**

ఒంటిమిట్ట (చైతన్యరథం): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న నిర్వహించే శ్రీరామ కల్యాణోత్సవానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎక్కడా భక్తులకు ఇబ్బంది కలగ కూడదని అధికారులను కడప జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత ఆదేశించారు. ముందుగా ఒంటిమిట్టలోని కోదండరామ స్వామి దేవాలయంలో దేవాదాయ మంత్రి ఆనం నారాయణ రెడ్డి, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు పుత్తాచైతన్య రెడ్డితో కలసి మంత్రి సవిత సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం



ఒంటిమిట్టలో శ్రీరాములవారి కళ్యాణ మహోత్సవం జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. కళ్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, ఇన్‌ఛార్జి మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణ మహోత్సవం కోసం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోందని, సీఎం చంద్రబాబునాయుడు సంప్రదాయాలు పాటించే వ్యక్తి అని ప్రతి ఏటా వచ్చి స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఈ నెల 11న సీఎం చంద్రబాబు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఆలయ పరిసరాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుక కావడం, పలువురు వీఐపీలు విచ్చేయనుండడంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సీతారాముల కల్యాణానికి లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. దర్శనం, అన్నప్రసాదాల పంపిణీ వద్ద తోపులాట లేకుండా బ్యారికేడ్లు, కల్యాణానికి వచ్చే భక్తులకు పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని, ఏర్పాటల్లో ఎక్కడా లోపాలు తలెత్తనీయొద్దని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, కడప, తిరుపతి జిల్లాల ఎస్పీలు అశోక్ కుమార్, హర్షవర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్, పలు శాఖల అధికారులు, పలువురు కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరగాళ్లపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం

**- పాలకొల్లు కేసు తీర్పు నేరస్థులకు హెచ్చరిక**

**- మంత్రి రామానాయుడు స్పష్టీకరణ**




పాలకొల్లు (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో సంచలనం కలిగించిన 76 ఏళ్ళ వృద్ధురాలిపై అత్యాచారం, దారుణ హత్య కేసును ఛేదించి, నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష పడేటట్లు చేసిన పోలీసులను రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖామంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. పాలకొల్లులో సోమవారం విలేకరులతో మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఎనిమిది నెలల వ్యవధిలోనే ఈ కేసు తీర్పు వెలువడి నిందితులందరికీ జీవిత ఖైదు పడటం ఓ రికార్డ్ గా పేర్కొన్నారు. పాలకొల్లు తీర్పు రాష్ట్రంలోని ఇలాంటి నేరగాళ్ళందరికీ హెచ్చరిక కావాలన్నారు. సీసీ కెమెరాలు, ఫింగర్ ప్రింట్స్, కాల్ రికార్డ్స్, గూగుల్ వంటి సాంకేతిక విధానాలను.. నేరగాళ్ళను పట్టుకోవడానికి, శిక్షలు పడేటట్లుగా చేయటానికి తమ ప్రభుత్వం సమర్థవంతంగా వినియోగించుకుంటుందన్నారు. ఆక్రమణలు, అత్యాచారాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, మర్డర్లు, మాదకద్రవ్యాల అమ్మకం వంటి అకృత్యాలతో వైసీపీ పాలనలో ఐదేళ్ళు రాష్ట్రం నలిగిపోయిందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం నేరగాళ్ళపై ఉక్కుపాదం మోపుతోందని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు.

# డెహ్రాడూన్‌లో చింతన్ శివిర్ సదస్సులో పాల్గొన్న మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



డెహ్రాడూన్: ఎస్సీల విద్య, ఆర్థిక, సామాజిక సాధికారత అంశాలపై ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో సోమవారం జరిగిన చింతన్ శివిర్ సదస్సుకి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి హాజరయ్యారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్‌లో రెండు రోజులపాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు హాజరయ్యారు. మొదటి రోజు సోమవారం ఈ సమావేశంలో.... దివ్యాంగుల సంక్షేమం, ఎస్సీ విద్యార్థులకు పోస్టుమెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఎస్సీ హాస్టళ్ల నిర్మాణం, మరమ్మతులు, ప్రధానమంత్రి యంగ్ ఎచీవర్స్ స్కాలర్షిప్ అవార్డ్స్ వైబ్రంట్ ఇన్ ఇండియా (పీఎం- యశస్వి), పీఎం అజయ్, అటల్ వయో అభ్యుదయ యోజన (ఏవీవైఏవై), ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన (పీఎం-ఏజీవై), తదితర అంశాలపై ప్రజెంటేషన్, చర్చ జరిగింది. వీటితో పాటు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టం అమలు, హిజ్రాల సంక్షేమంపై ప్రజెంటేషన్, చర్చ జరిగింది.



# పెట్టుబడులకు ఏపీ అనుకూల ప్రాంతం

**- గత ప్రభుత్వంలో మాదిరిగా నేడు వ్యాపారులపై వేధింపులు లేవు**

**- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాత గ్రానైట్ ప్రకాశం జిల్లా నుంచే ఎగుమతి అవుతోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. సోమవారం చిలకలూరి పేట మండలం, మురికిపూడిలో ఓ ప్రైవేటు గ్రానైట్ ఫ్యాక్టరీని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... చిన్న, మధ్య, బడా పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అనుకూల ప్రాంతమని అన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వారికి రాయితీలను ఇచ్చి కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాపారస్థులు, పెట్టుబడిదారులు విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యల కారణంగానే దేశంలో వృద్ధిరేటు మెరుగ్గా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలోకి వచ్చిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో మాదిరిగా నేడు వ్యాపారస్థులపై కక్షసాధింపు చర్యలు లేవని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వ్యాపారస్థులు వ్యాపారం చేసుకోవాలి అంటే నాడు జగన్‌కు కప్పం కట్టాల్సి వచ్చేదని మండిపడ్డారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం వ్యాపారస్థులను ప్రోత్సహిస్తోందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. అంతేగాకుండా ఏపీలో స్వేచ్ఛాయుత వ్యాపారానికి కూటమి ప్రభుత్వం సహకరిస్తోందన్నారు.

## రాజధాని నిర్మాణంతోనే

# 175 నియోజకవర్గాల ప్రజలకు బంగారు భవిష్యత్తు

**యువతకు ఉపాధి కల్పనకు మెండుగా అవకాశాలు**

**దళిత రాజధానిపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు**

**ప్రాంతీయ, కుల చిచ్చు పెట్టేందుకు జగన్‌రెడ్డి కుట్ర**

**రోజుకో కుట్ర, పూటకో అబద్ధంతో మభ్యపెడుతున్నారు**

భారతదేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా ఉన్న ఏపీని 5 కోట్ల ఆంధ్రులకు నచ్చేలా, మెచ్చేలా అమరావతి రాజధాని నిర్మాణం పనులు ఊపందుకున్నాయి. జగన్మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏపీ రాజధాని అమరావతిని కుప్పకూల్చాడు. ఎక్కడి పనులు అక్కడ ఆపేశాడు. వీలైతే కూల్చేశాడు. రోడ్లను తవ్వేసి వైసీపీ నేతలు, కార్యకర్తలకు దోచిపెట్టాడు. రాజధాని నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు తెచ్చిన మెటీరియల్ ను కూడా వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు తమ అనుచరులతో దోపిడీ చేయించారు. కాంట్రాక్టర్లను తన్ని తరిమేశాడు. దేదీప్యమానంగా వెలుగొందాల్సిన రాజధాని అమరావతి ప్రాంతాన్ని ముళ్లపొదలతో అడవిని తలపించేలా తయారు చేశారు. అమరావతిని శ్మశా నం అని, ఎడారి ప్రాంతం అని, ఒక్క సామాజికవర్గానికి చెందిన ప్రాంతం అని, కమ్మ రావతి అని దుష్ప్రచారానికి ఒడిగట్టారు. నిజానికి ఇది దళిత రాజధాని.

రాజధాని నిర్మాణం పూర్తయితే 175 నియోజకవర్గాల యువతకు బంగారు భవిష్య త్తు దొరుకుతుంది. అమరావతి నిర్మాణంతో 26 జిల్లాల అభివృద్ధికి అవసరమైన నిధుల ను సమకూర్చుకోవచ్చు. రాష్ట్ర యువతకు సొంత ప్రాంతాల్లోనే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. ఇంట్లో ఉండే వర్క్ ఫ్రం హోం చేస్తూనే నెలకు లక్షల రూపాయల జీతం సంపాదించే అవకాశాలు వస్తాయి. రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబ డులు, కంపెనీలు, పరిశ్రమలు పెద్దఎత్తున వస్తాయి. దీంతో గ్రామీణ ప్రాంత యువత కూడా ఉద్యోగాలు చేసే పరిస్థితులు, తద్వారా రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెరిగే పరిస్థితులు వస్తాయి. రాష్ట్రంలో యువత, బాగుపడడం ఇష్టం లేని జగన్‌రెడ్డి అమరా వతిపై అసత్య ప్రచారాలతో విరుచుకుపడుతున్నాడు. తాను ఒక్కడే బాగుపడాలనే స్వార్థ పరుడు జగన్‌రెడ్డి. తన దోపిడీ విధానాలతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న జగన్ రెడ్డికి పేదవాళ్లు బాగుపడడం ఇష్టం లేదని అమరావతిపై చేస్తున్న విష ప్రచారం రుజువు చేస్తుంది.

అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. రాజధా ని కోసం సేకరించిన భూమిలో రైతులకు ప్లాట్లు, ప్రభుత్వ భవనాలు, రోడ్లు, పార్కులకు పోను మిగిలిన భూమి అమ్మకం ద్వారా వచ్చిన సొమ్ముతోనే రాజధాని పూర్తవుతుంది. పదేళ్ల తరవాత సైబరాబాద్ వద్ద పెరిగినట్లు ఇక్కడ భూములు విలువ ఎకరం రూ.50 కోట్లకు పైగా పెరిగి ఉండేది. పెరిగిన భూముల విలువ ప్రకారం ప్రభుత్వం ఆదీనంలో ఉన్న భూమిని దశలవారీగా అమ్ముతూ రాజధాని నిర్మాణానికి చేసిన అప్పులను వడ్డీలతో సహా చెల్లించవచ్చు. మిగిలిన డబ్బును 26 జిల్లాల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు. అలాంటి గొప్ప రాజధానిపై వైసీపీ పేటిఎం బ్యాచ్‌తో పాటు పొరుగు రాష్ట్ర నాయకులు కూడా అబద్ధపు ప్రచారాలు చేశారు. రాజధాని నిర్మాణానికి రుణ సహాయం ఇవ్వడానికి వచ్చిన బ్యాంకులకు డబ్బులు ఇవ్వద్దని లేఖలు రాసి జగన్ తన బుద్ధి చూపించాడు. అమ రావతి పూర్తయితే పెట్టుబడులన్నీ ఏపీకి వచ్చి ఇతర రాష్ట్రాల పెట్టుబడులు గణనీయంగా పడిపోతాయనే భయంతో ఇలాంటి విష ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అమరావతి నిర్మాణానికి పెట్టే ప్రతి రూపాయిని తిరిగి ప్రజలపై భారాలు వేసి తిరిగి రాబడతారంటూ జగన్‌రెడ్డి అండ్ కో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా కుట్రలు పన్నారు.

జగన్‌రెడ్డికి దళితులన్నా, పేదవారన్నా ఇష్టం ఉండదు. అందుకే అమరావతిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అమరావతి నిర్మాణం పూర్తయితే దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారనే అక్కసుతో అమరావతిని ఒక్క సామాజిక వర్గానికి చెందిన ప్రాంతం అని... అమరావతిపై కమ్మరావతి అని విద్వేష వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి అమరావతి ప్రాంతంలో దళితులు, బీసీలు ఎక్కువగా ఉన్నారు. కాపు, ముస్లిం, బ్రాహ్మణ, ఆర్యవైశ్య వర్గాలు అన్నీ కుడి ఎడమగా ఉన్నాయి. కాబట్టే ఇది దళితులు, బడుగు బలహీన వర్గాల రాజధాని. దళిత రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించి వారి చేతులకు బేడీలు వేసి జైళ్లకు తరలించి హింసించారు. అంతేకాకుండా జగన్‌రెడ్డి తన స్వార్ధం కోసం ప్రాంతీయతత్వం, కులతత్వం రెచ్చగొట్టే దుస్తితికి దిగజారాడు. ఇలాంటి వ్యక్తి రాజకీయ నాయకుడిగా ఉండడానికి అర్హుడేనా? ఇది రాష్ట్ర ద్రోహం కాదా?

రాజధాని కోసం పోరాటం చేసిన రైతులపై కక్షపూరితంగా దాడులు, వేధింపులు, అక్రమ కేసులు బనాయించి జగన్మోహన్‌రెడ్డి తన రాక్షసత్వాన్ని ప్రదర్శించాడు. జగన్ రెడ్డి పాలనలో పోలీసు అధికారులు ఓ ప్రైవేటు సైన్యంలా పేట్రేగిపోయారు. దళిత రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు బనా యించి వారి చేతులకు బేడీలు వేసి జైళ్లకు తరలించి హింసించారంటే పోలీసులు ఏపాత్ర పోషించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇన్ని నిర్బంధాల్లో సైతం 1631 రోజుల పాటు నిర్విరామంగా రాజధాని రైతులు పోరాటాలు చేశారు. ఈ సుదీర్ఘ పోరాటంలో 230కి పైగా రైతులు వేధింపులు తాళలేక ప్రాణాలొదిలారు. రైతుల ప్రాణత్యాగాలు ఓ వైపు... రైతుల పోరాటాలు మరోవైపు... న్యాయస్థానాల జోక్యంతో రాజధాని అమరావతి చెక్కు చెదరకుండా అలా నిలబడింది.

ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు అమరావతిలో రాజధాని నిర్మించడానికి మద్దతు తెలిపి, అధికారంలోకి వచ్చాక 3 రాజధానులు పేరుతో ప్రజలను జగన్మోహన్‌రెడ్డి మోసం చేశాడు. జగన్ రెడ్డి వికృత క్రీడకు 3 రాజధానుల అంశం అద్దం పడుతుంది. ఏపీలో 3 రాజధానులు పెడతామంటూ ప్రచారం చేసి, అసెంబ్లీలో అడ్డగోలు తీర్మానాల తో హడావుడి చేసి శాసనమండలిలో 3 రాజధానుల బిల్లులు పాస్ చేయలేదనే నెపంతో చైర్మన్ షరీఫ్‌పై దాడి చేశారు. అమరావతిని పూర్తిగా చంపేయాలనే దుష్ట ఆలోచనలతో జగన్‌రెడ్డి అండ్ కో చేయని ప్రయత్నం లేదు. కానీ రాజధాని రైతుల త్యాగాలు ఫలిం చాయి.. ప్రజా వ్యతిరేక పాలనతో జగన్‌రెడ్డి పాపాలు పండాయి. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డిని ముఖంపై కొట్టినట్టు ఏకపక్షంగా తీర్పు ఇచ్చారు. జగన్ రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించారు.

ప్రజారంజక ప్రభుత్వంగా చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో నేడు రాష్ట్ర రాజధాని అమరావతి కొత్త చిగురులు తొడుగుతోంది. సైకో రెడ్డి పాలనలో అడవిలా మారిన అమరావతి నేడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా, పెట్టుబడి దారులకు స్వర్గధామంలా మారుతోంది. 2014-19 మధ్య అమరావతి నిర్మాణం పను లు ఎక్కడ ఆగాయో....తిరిగి అదే దశలో పనుల పునఃప్రారంభానికి సిద్ధమైంది. ముఖ్య మంత్రి చంద్రబాబు తన పరిపాలనా దక్షతతో ప్రపంచబ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకులను ఒప్పించి తెచ్చిన నిధులతో అమరావతి పనులు రానున్న కాలంలో పరుగు లు పెట్టబోతున్నాయి. దీనిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అమరావతికి ఇప్పటి వరకు రూ.47,288 కోట్ల పనులకు ఆమోదం తెలిపారు. దీంతో అమరావతి ప్రాంతం సరికొత్త రూపు సంతరించుకోనుందని స్పష్టమవుతోంది. రానున్న కాలంలో వైసీపీ రాక్షసులు నాశనం చేసిన అమరావతి ప్రాంతం 175 నియోజకవర్గాల యువతకు, రాష్ట్ర ప్రజలకు వరం కానుంది. అభివృద్ధి, సంక్షేమం, విజనరీ పాలకుల చేతుల్లో అధికారం ఉంటే పరిస్థి తులు ఎలా ఉంటాయో అభివృద్ధి చెందిన ప్రస్తుత తెలంగాణ ముఖ్యంగా హైదరాబాద్-సైబరాబాద్ నగరాలు ఉదాహరణ అయితే... నేడు అమరావతి రెండో ఉదాహరణగా నిలబోతుంది. అందుకే రాష్ట్ర ప్రజలు దగాకోరులను ఇంటికే పరిమితం చేయాలి..అభి వృద్ధి ప్రదాతలకు అధికారాన్ని ఇవ్వాలి.

*- కొడాలి సిరి, అనలిస్ట్*

జోన్-1
శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు
చైతన్యరథం

# కూటమితో అభివృద్ధి జోరు.. చేతగాని వైసీపీకి బేజారు

నర్సీపట్నం, (చైతన్యరథం): నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో గచ్చపు వీధి 26వ వార్డులో ఒక వర్కు, పీనారిపాలెం 1వ వార్డు, బీసీ కాలనీ 2వ వార్డులో 8 వర్కులు, 28వ వార్డులో 3 వర్కులు కలిపి మొత్తం 12 వర్కులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడి సతీమణి చింతకాయల పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రతి వార్డులో మహిళలు హారతులతో వీధి వీధినా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ గత పాలకులు పట్టించుకోని 28వ వార్డు వరకు అభివృద్ధి స్ఫూర్తితో ముందుకు సాగుతోందన్నారు. గతంలో పాలకులు మట్టి రోడ్లే మిగిల్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల వ్యవధిలోనే 28వ



## రూ.4.50 కోట్లతో పెద్ద చెరువు అభివృద్ధి
### చింతకాయల విజయ్ వెల్లడి

వార్డుకి 1.8 కోటి రూపాయలు, ఒకటి రెండు వార్డులకు రూ.1.50 కోట్లతో 8 వర్కులకు, శంకుస్థాపన చేయగలిగాం అని అన్నారు. మట్టిరోడ్లకు బదులుగా అన్ని సీసీ రోడ్లు డ్రైన్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. అలాగే, నర్సీపట్నం మొత్తం మట్టిరోడ్డు లేకుండా చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నాం అని అన్నారు. రూ.4.50 కోట్లతో పెద్ద చెరువును హైదరాబాద్ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయనున్నాం. టౌన్ మొత్తానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి, పోలవరంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీని పట్టించుకోలేదన్నారు. ప్రజలు వివరించిన సమస్యలను పట్టించుకోకుండా విస్మరించారు అని అన్నారు. వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు," అని చెప్పారు. చింతకాయల పద్మావతి మాట్లాడుతూ 26వ వార్డు కౌన్సిలర్‌గా గత నాలుగేళ్లలో వీధి లైట్ వేసే స్థితి లేకపోయిందన్నారు. స్వంత నిధులతో కొంత అభివృద్ధి చేశామన్నారు. చివరకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడి సహకారంతో రూ.40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం అని అన్నారు. మిగిలిన అన్ని పనులు మూడు నెలల్లో పూర్తవుతాయి, అని స్పష్టం చేశారు. ఆస్పత్రిలో పోస్ట్‌మార్టం గదిని మెరుగుపరిచే విషయాన్ని కమిటీ సమావేశంలో ప్రస్తావించినున్నట్టు తెలిపారు. ప్రస్తుతం మిగిలిన అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని పథకం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో 8 నెలల్లో రూ.20 కోట్ల మేరకు పలు పనులు చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని పద్మవతి తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్, ఒకటో వార్డ్ కౌన్సిలర్ లాలం వరహాలమ్మ, రెండవ వార్డ్ టీడీపీ ఇన్చార్జ్ లాలం మురళీకృష్ణ, టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## కోదండరాముడి సేవలో ఎమ్మెల్యే సోమిరెడ్డి
### సాదరంగా స్వాగతం పలికిన నిర్వాహకులు

సర్వేపల్లి, (చైతన్యరథం): మనుబోలు మండలం చెరుకుముడిలో నూతన విగ్రహ ప్రతిష్ట, మహాకుంభాభిషేక మహోత్సవం జరిగింది. శ్రీ సీతా సమేత కోదండరాముడి ఆలయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందర్శించారు. ఆలయ మర్యాదల ప్రకారం నిర్వాహకులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం సంప్రదాయ సత్కారం చేశారు. కోదండరాముడి దర్శనం చాలా సంతృప్తిని ఇచ్చిందని, రాములోరి చల్లని దీవెనలతో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని సోమిరెడ్డి ఆకాంక్షించారు.



## అందరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి
### ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా
### వైద్యులతో కలసి మానవహారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె

పుట్టపర్తి, (చైతన్యరథం): ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యకరమైన జీవితం గడపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హల సింధూర రెడ్డి సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం పుట్టపర్తి మున్సిపాలిటీలో నిర్వహించిన మానవహార ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీగా వెళ్లి గణేష్ సర్కిల్లో వైద్యులు , ఆశా వర్కర్లు తో కలిసి ప్రతి కుటుంబం ఆరోగ్యకరంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మారుస్తామని వాడు మానవహారంగా ఏర్పడి ఎమ్మెల్యే తోపాటు జిల్లా వైద్యాధికారి ఫిరోజ్ బేగం వైద్యులు ,ఆశా వర్కర్లు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వికసిత్ భారత్ ,ఆరోగ్య భారత్ లక్ష్యంతో పనిచేస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యం కరమైన సమస్యలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య అధికారులు సిబ్బందిపై ఎంతో బాధ్యత ఉందన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా దేశంలోనే కాకుండా రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లి ,బిడ్డ సంరక్షణ కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పౌష్టికాహారాన్ని అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బాగా కృషి చేయాలని కోరారు. ఎనుముల పల్లి లో పాఠశాలను విట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




## ధర్మవరంలో రికార్డు స్థాయిలో టీడీపీ సభ్యత్వాలు
### నియోజకవర్గంలో 65 వేల సభ్యత్వలు నమోదు, పండుగ వాతావరణంలో పంపిణీ

ధర్మవరం, (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ పంపిన తెలుగుదేశంపార్టీ సభ్యత కార్డులను, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులు, బూత్‌ల వారీగా నియోకజకవర్గంలో గల నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ధర్మవరం నియోజకవర్గంలో రికార్డ్ స్థాయిలో 65 వేల సభ్యత్వలు నమోదు చేపట్టడం జరిగిందని, ప్రజలు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంపై విశ్వాసం ఉంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమని సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, మండల,పట్టణ,గ్రామ, వార్డు స్థాయిలో గల నాయకులందరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీని పండుగ వాతావరణంలో ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలని ఆయన కోరారు. పార్టీ సభ్యత నమోదు తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని ఈ సందర్భంగా కాటమయ్య గారు తెలియజేశారు.







## మహానాడుకు మేము సైతం సహకరిస్తాం

కడప, (చైతన్యరథం): కడప లో మే నెలలో జరిగే మహానాడు సభకు స్థల పరిశీలన కోసం మంగళవారం కడపకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీ శ్రీనివాస్ యాదవ్‌ను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డితో జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా కలిశారు. రెడ్డి కరీం. కమలాపురం నగర పంచాయతీ కౌన్సిలర్ అజంతుల్లా మాలేపాటి మల్లికార్జున శెట్టి గారు ఈ సందర్భంగా వారికి శాలువ బొకేలతో సత్కరించి మహానాడు కార్యక్రమం విజయవంతం చేసేందుకు కమలాపురం శాసనసభ్యుడు శ్రీ పుత్తా చైతన్య రెడ్డి సహకారంతో కమలాపురం నియోజకవర్గం నుండి మా వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



# ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం కృషి

## సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట, (చైతన్యరథం): నియోజకవర్గంలో ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో పీఎం సూర్య ఘర్ ఎం యు ఎఫ్ టీ బిజ్లీ యోజన పథకం మరియు యువ నాయకులు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధి,ఉద్యోగ అవకాశాల శిక్షణా తరగతుల కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 60 మంది నమోదు చేసుకున్నారని నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా తొమ్మిది రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి,గుత్తుల రాంబాబు,పాలూరి సత్యానందం, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# శవ రాజకీయాలు మానండి

## వైసీపీ నేతలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్



అనంతపురం, (చైతన్యరథం): అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోమవారం వైసీపీ అధినేత జగన్‌పై విరుచుకుపడ్డారు. అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబాయిని హత్య చేసి.. ఆత్మహత్యగా చిత్రీకరించారన్నారు. న్యాయం కోసం జగన్‌చెల్లి పోరాడుతోందన్నారు. ముందు ఆమెకి న్యాయం చెయ్యాలని జగన్‌కు సూచించారు. పాపిరెడ్డిపల్లిలో క్షణికావేశంలో జరిగిన ఓ సంఘటనను వైసీపీ నేతలు రాజకీయ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వారిని అడ్డుకోవాలంటే తమకు పెద్ద పని కాదన్నారు. ఆ మాట ఎమ్మెల్యే సునీత ఇప్పటికే స్పష్టం చేశారన్నారు. ఆ సంస్కృతి మాది కాదన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా వచ్చి పరామర్శించుకోవాలని హితవు పలికారు.తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డి అనే కార్యకర్తను రైల్వే పట్టాలపై చంపారన్నారు. ఆరోజు ఎందుకు ఆ కార్యకర్తను పరామర్శించలేదని నిలదీశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక మందిని హత్య చేశారు వారినెందుకు పరామర్శించలేదన్నారు. హత్యా రాజకీయాలు చేయడం మొదటి నుంచి జగన్ రెడ్డి అలవాటని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘాటుగా విమర్శించారు.

# కోదండరాముని సేవలో ఎమ్మెల్యే దగ్గుపాటి

## కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు.స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే

అనంతపురం, (చైతన్యరథం): అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోదండరాముని సేవలో గడిపారు. నగరంలోని లక్ష్మీ నగర్ లోగల శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు రెండవ రోజు కూడా ఘనంగా జరిగాయి.



ఈ వేడుకలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలయంలోని శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులు స్వయంగా భోజనం వడ్డించారు. భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలపై శ్రీ కోదండ రాముని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీరామనవమి వేడుకలు గతంలో ఎప్పుడూ లేనివిధంగా నగరంలో ఘనంగా జరిగాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడి కోనంకి గంగారామ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, కార్పొరేటర్ జనబలం బాబా, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, కొండన్న, టిడిపి నాయకులు ఓంకా రెడ్డి, కృష్ణం రఘు, ఆలయ కమిటీ సభ్యులు బలరాం, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతాయుతంగా సేవలందించండి

## సచివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సింధూర

పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తిలో ప్రభుత్వ గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలు దాటినా సచివాలయానికి తాళం వేసి వుండడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద కు ఫోన్ చేసి ఆ సచివాలయం వద్దకు రప్పించుకున్నారు. ప్రభుత్వ విధులకు హాజరుకాని ముగ్గురు గ్రామ సచివాలయం ఉద్యోగులకు చార్జీ మెమో ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ పని దినాల్లో సక్రమంగా విధులకు హాజరై ప్రజలకు నిశ్వార్థంగా నిజాయితీగా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని కోరారు. గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను హాజరపట్టీలో పరిశీలించారు .విధులకు హాజరైన వారికి హాజరు వేశారు. విధులు హాజరు కాని వారికి ఛార్జ్ మెమో ఇవ్వాలని కమిషనర్ కు ఆదేశాలిస్తూ హాజరు పట్టిలో వారికి లీవ్ అని వ్రాశారు. భవిష్యత్తులో విధులకు సక్రమంగా హాజరుకాని



ఉద్యోగులపై కఠినచర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని 7,8 వార్డు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించారు .స్థానిక ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై అధికారులు తక్షణం స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. పేదలకు రామ్ లక్ష్మణ్ చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజలకు మరింత సేవచేయాలని వారికి సూచించారు. త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద , డీ ఈ నరసింహమూర్తి , కూటమి పార్టీ నాయకులు టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ,కౌన్సిలర్ లక్ష్మీపతి, రామారావు, పీసి గంగన్న , సామకోటి ఆదినారాయణ ,పలువురు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

## పాల్గొన్న కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్

జగ్గంపేట, (చైతన్యరథం): స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత



మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన మహా టీవీ జగ్గంపేట నియోజకవర్గం రిపోర్టర్ కొత్త సతీష్ జన్మదినం సందర్భంగా కొత్త సతీష్ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్‌ను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని సోమవారం సీనియర్ రిపోర్టర్ కొత్త సతీష్ జన్మదినం పురస్కరించుకుని వారి ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి, కోడూరి రమేష్, గారపాటి మధు, కృష్ణమోహన్, పుర్రె వీరబాబు పలువురు రిపోర్టర్లు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వ అవినీతి, దుర్మార్గాల వల్లే సమస్యలు



: మాజీమంత్రి ప్రత్తిపాటి

- సెంటు పట్టాలు, డ్వాక్రారుణాల స్వాహా, భూ ఆక్రమణల్లో మాజీమంత్రి, ఆమె కుటుంబ పాత్ర, ప్రమేయంపై సమగ్ర విచారణ జరపాలి

- అధికారులు ప్రజలకు న్యాయం చేస్తే, మాజీమంత్రి బాగోతాల్లో మిగిలిన 99శాతం కూడా రాష్ట్రానికి తెలుస్తాయి : పుల్లారావు

నాణ్యతకు ప్రాధాన్యమివ్వండి : ఎంపీ కృష్ణదేవరాయలు



చిలకలూరిపేట, (చైతన్యరథం): గత ప్రభుత్వంలో చిలకలూరిపేట నియోజకవర్గంలో అవినీతి మంత్రి ఆధ్వర్యంలో జరిగిన అవినీతి, అరాచకాలు, దుర్మార్గాలు, భూ కబ్జాల నుంచే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని, అధికారంతో ఏమైనా చేయొచ్చనే అహంకారంతో విర్రవీగిన వైసీపీప్రభుత్వ దారుణపాలన ప్రభావం నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎంపీ లావు కృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జేసీ సూరజ్ ధనుంజయ్, ఆర్.డి.వో మధులత, డి.ఆర్.వో మురళి మరియు జిల్లా ప్రధాన అధికార యంత్రాంగం హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. శాశ్వత అధికారమనే అహంకారంతో దారుణాలకు పాల్పడ్డారు. శాశ్వతంగా తామే అధికారంలో ఉంటామన్న అహంకారంతో వైసీపీనేతలు అనేక దారుణాలకు పాల్పడ్డారని, కూటమిప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందున్న నమ్మకంతో వైసీపీ బాధితులు తమసమస్యల్ని బయటకు చెప్పుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో వైసీపీ బాధితుల్లో కేవలం శాతమే బయటకు వచ్చారని, ఇంకా 99 శాతం రావాల్సి ఉందన్నారు. జిల్లా కలెక్టర్, ఇతర ప్రధానాధికారులు బాధ్యత తీసుకొని ప్రజల సమస్యలు పరిష్కరిస్తేనే ప్రభుత్వంపై జనాలకు నమ్మకం, విశ్వాసం కలుగుతాయని, అప్పుడే మిగిలిన వారు కూడా తమ సమస్యల్ని బహిర్గతపరుస్తారని ప్రత్తిపాటి చెప్పారు. చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతిమంత్రి అనుచరులు చాలామంది ఇప్పటికే భయంతో రాష్ట్రాలు దాటి పారిపోయారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలకు అన్యాయంచేసిన అలాంటివారిని శిక్షిస్తేనే ప్రభుత్వంపై సదభిప్రాయం ఏర్పడుతుందన్నారు.

మాజీమంత్రి, ఆమె కుటుంబసభ్యుల అవినీతి, మోసాల వల్లే ప్రజలకు బాధలు...

మాజీమంత్రి మామ ప్రజలకు ఉపయోగపడే రోడ్డు తనదని నమ్మించి, తిరిగి తానే జనానికి రాసిచ్చినట్టు నాటకమాడితే, ఆయన కొడుకేమో ఆ రోడ్డు తమదేనంటూ న్యాయస్థానాల్లో స్టే తీసుకొస్తాడని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ఎవరి వాదన నిజమో తెలియాలంటే ఇలాంటప్పుడు ప్రజల సాక్షిగా అధికారుల ముందుకు రావాలని, అప్పుడే నిజానిజాలు బయటపడతాయని ప్రత్తిపాటి చెప్పారు. పసుమర్రు గ్రామస్తులు రోడ్డు ఆక్రమణపై కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదే అందుకు నిదర్శనమని, ఆ రోడ్డు కథేంటో తేల్చి గ్రామస్తులకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి సభాముఖంగా కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా సెంటు పట్టాల పేరుతో జరిగిన భూసేకరణలోని లొసుగుల్ని కూడా బయటపెట్టి ఆ ఊరి రైతులకు న్యాయం చేయాలన్నారు.. ఏ సమస్య మూలాల్లోకి వెళ్లినా ఎక్కడో ఒకచోట మాజీమంత్రి, ఆమె కుటుంబ పాత్ర, ప్రమేయం ఉంటుందని, దాని ప్రభావమే నేటికీ ప్రజలు పడుతున్న బాధలని ప్రత్తిపాటి తెలిపారు. డ్వాక్రా మహిళలు బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాల్ని కాజేసిన వ్యవహారంపై కూడా విచారణ జరిపించి, అసలు దొంగలెవరో కనిపెట్టి కఠినంగా శిక్షించాలని ప్రత్తిపాటి కలెక్టర్ని ఆదేశించారు. నియోజకవర్గవ్యాప్తంగా రూ.4 కోట్లవరకు కాజేసినట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్యపై పోలీస్ యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు. ఈ విధంగా అందిన చోటల్లా అడ్డగోలుగా అరాచకాలు చేయబట్టే అడ్రస్ లేకుండా పోయారన్నారు

### సమస్యల పరిష్కారం..

### అధికారులు బాధ్యతగా భావించాలి

ప్రజలు ఫిర్యాదులు ఇచ్చారు...తీసుకున్నాం..మన పని అయిపోయింది అన్నట్టు కాకుండా అధికార యంత్రాంగం బాధ్యతతో పనిచేసి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. గత ప్రభుత్వంలో మాదిరి ఏకపక్షంగా ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేయకుండా, న్యాయం ఎవరిది.. తప్పు ఎవరు చేశారు..అసలు సమస్య ఎక్కడ ప్రారంభమైందో ఆలోచించి బాధితులకు న్యాయం చేయాలని మాజీమంత్రి సూచించారు. ఒకసారి తమదృష్టికి వచ్చిన సమస్య, తిరిగితిరిగి మరుగున పడిపోకూడదని, అలానే మరొకరి దృష్టికి వెళ్లకుండా, చట్టబద్ధంగా దాన్ని పరిష్కరించాలన్నారు. కోర్టువివాదాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వైపు నుంచి చేయాల్సింది కచ్చింగా చేస్తే, ఏ సమస్య అయినా త్వరితగతిన పరిష్కారమవుతుందని ప్రత్తిపాటి తెలిపారు.

### పల్నాడు జిల్లాకు మంచి కలెక్టర్

ముఖ్యమంత్రి పల్నాడు జిల్లాకు మంచి కలెక్టర్ని నియమించారని, ఆయన ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే సమస్యలపై వేగంగా స్పందిస్తున్నారన్నారు. అధికారులంతా ఐక్యంగా పనిచేస్తే ప్రజల్లో వారికి మంచి గుర్తింపు లభిస్తుందని, తద్వారా ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందని పుల్లారావు స్పష్టం చేశారు.

### సమస్యల పరిష్కారంలో వేగం

### నాణ్యత ఉండాలి : ఎంపీ లావు కృష్ణ దేవరాయలు

నియోజకవర్గాల వారీగా ప్రజావేదిక నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల్ని అధికారులు వేగంగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు సూచించారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 14,598 ఫిర్యాదుల ప్రజల నుంచి వచ్చాయని, వాటిలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలే ఉన్నాయని ఎంపీ తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో వేగంతో పాటు నాణ్యత కూడా సక్రమంగా ఉండాలని, రెవెన్యూ .. భూ వివాదాలకు సంబంధించి వివిధ కాగితాలు కావాలని ప్రజల్ని కార్యాలయాల చుట్టూ తిప్పడం సరైన పద్ధతి కాదని ఎంపీ స్పష్టంచేశారు ముఖ్యంగా భూ వివాదాల పరిష్కారంలో అధికారులు లోతైన దర్యాప్తు చేయాలని, భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పరిష్కారమార్గాలు సూచించాలని ఎంపీ ఆదేశించారు. 2, 3నెలల్లో ప్రజలకు పూర్తి న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఎంపీ సూచించారు.

### అర్జీదారుతో మాట్లాడితేనే సమస్య తీవ్రత తెలుస్తుంది : కలెక్టర్ అరుణ్ బాబు

చిలకలూరిపేట నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 300ల అర్జీలు వస్తే, వాటిలో 150కు పైగా రెవెన్యూ (భూసమస్యలు) ఫిర్యాదులే ఉన్నాయని పల్నాడుజిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. వాటిలో ఎక్కువగా సర్వే ఫిర్యాదులే ఉన్నాయన్నారు. భూ వివాదాల పరిష్కారంలో తాను అధికారులకు మొదటినుంచీ ఒకటే చెబుతున్నానన్న కలెక్టర్, తమ దృష్టికి అర్జీ వచ్చినప్పుడు ఏ అధికారి అయినా అర్జీదారుతో మాట్లాడి,వారు చెప్పేది వినాలని, అప్పుడే సమస్య తీవ్రత తెలుసుందన్నారు. ప్రత్తిపాటి పుల్లారావుకి సమస్యలపై మంచి అవగాహన ఉందని, ఆయన అనుభవం సమస్యల పరిష్కారానికి ఎంతగానో ఉపయోగపడుతుందనే వాస్తవాన్ని అధికారులు గమనించాలని కలెక్టర్ తెలిపారు.







# రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

: ఏపీ ఎస్.డబ్ల్యూ.సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జొన్నపాడు గ్రామ సచివాలయాన్ని ప్రారంభం

నందివాడ, చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి... ప్రజల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. నందివాడ మండలం జొన్నపాడు గ్రామంలో రూ.43 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని సోమవారం ఉదయం పార్టీ నేత వెనిగండ్ల రామకృష్ణ మరియు పార్టీ నాయకులతో కలిసి రావి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అభివృద్ధికి దూరమైన గ్రామాల్లో కోట్లాది రూపాయలతో రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులు జరిగాయన్నారు. ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల వ్యవధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు రావి తెలిపారు. గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల అస్తవ్యస్తమైన రాష్ట్రంలోని వ్యవస్థలను గాడిలో పెట్టిన సీఎం చంద్రబాబు, అపరిస్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా రావి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడివాడ పట్టణ అధ్యక్షుడు దిట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, యార్లగడ్డ రవి, చాట్రగడ్డ రవి , సింగరాల రాధాకృష్ణ, యేసుపాదం, ప్రదీప్, నంబూరి రాకేష్, మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గూడపాటి వెంకటేశ్వరరావు, మలిరెడ్డి నాగభూషణం రెడ్డి, సరిపల్లి ఉమామహేశ్వర రెడ్డి, భరద్వాజ్, దేశమాల శేఖర్, వన్నెం సరళ,బాబి, రాఘవరెడ్డి, అంజిరెడ్డి, విజయ్, దావీదు, వరప్రసాద్, నాగేశ్వరరావు,%వీూణూ% మల్లీశ్వరి, %ఎ=చా% శేఖర్, పంచాయతీ సెక్రటరీ సందీప్ , %ఋ=ణూ% భాష, సూరిబాబు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





# పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించండి

**అధికారులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశం**
**ముదివర్తిపాళెం కాజ్‌వే ఆకస్మిక తనిఖీ**

కోవూరు, (చైతన్యరథం): కాజ్ వే నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకూరుపేట మండలం ముదివర్తి పాళెం కాజ్ వే నిర్మాణ పనులను ఆమె ఆకస్మిక తనిఖీ



చేశారు. నిర్మాణ పనుల పురోగతి గురించి అధికారులు కాంట్రాక్టర్‌తో ఆమె మాట్లాడారు. ఇంజినీరింగ్ సిబ్బంది పర్యేక్షణలో కాజ్ వే నిర్మాణ పనులు చేయవలసిందిగా కాంట్రాక్టర్ రమేష్ చౌదరికి సూచించారు. ఎప్పటికప్పుడు నాణ్యతా ప్రమాణాల పర్యేక్షిస్తూ త్వరితగతిని కాజ్ వే నిర్మాణ పూర్తయ్యేలా చూడాలని ఇరిగేషన్ ఇంజనీర్లు విజయభాస్కర్ రెడ్డి, నాగరాజ్లును కోరారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇందుకూరు పేట మండల టిడిపి అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, చెంచుకిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి,జనసేన చప్పిడి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కనిగిరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నా: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, (చైతన్యరథం): కనిగిరిని కనకపట్టణంగా చేయడమే లక్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి, వెలిగండ్ల మండలాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు.

కనిగిరి మునిసిపాలిటి, కనిగిరి మండలం, వెలిగండ్ల మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. శంఖవరంలో రూ. 1.30 కోట్ల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ రహదారి పూర్తి అయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లభిస్తాయని ఆయన తెలిపారు. కనిగిరి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో రూ. 2.50 కోట్లతో నిర్మించబోయే జూనియర్ కళాశాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే వెలిగండ్లలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో రూ. 1.49 కోట్లతో నిర్మించే జూనియర్ కళాశాల భవనానికి కూడా శంకుస్థాపన చేశారు.వెలిగండ్ల పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే మా లక్ష్యం. విద్య, రహదారులు, మహిళల సంక్షేమం వంటి రంగాల్లో మరింత అభివృద్ధికి కృషి కొనసాగిస్తామని తెలిపారు.



# అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తాం

**సీఎం చంద్రబాబు సహకారంతోనే సాధ్యం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

నెల్లూరురూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అమంచర్ల గ్రామ పంచాయతీ, అప్పయకండ్రిగ గ్రామంలో కర్మక్రతువుల భవన నిర్మాణ పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. అప్పయకండ్రిగ గ్రామంలో ఇప్పటికీ చాలా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామస్థులు మరికొన్ని సమస్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వాటిని కూడా సాధ్యమైనంత త్వరలో నిధులు ఏర్పాటు చేసి పనులు ప్రారంభిస్తామని రూరల్





ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల్లూరు రూరల్ లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇందుకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అమంచర్ల సర్పంచ్ రమణమ్మ, ఉప సర్పంచ్ మల్లినేని వేణు నాయుడు, టిడిపి నాయకులు వాక వెంకటేశ్వర్లు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు అల్లాబక్షు, సాగినీటి సంఘం చైర్మన్లు నెట్టెం చిరంజీవి నాయుడు, గుడి రఘురామయ్య, టిడిపి నాయకులు దాసరి అశోక్, గుడి మస్తానయ్య, నంబూరు వెంకటరమణమ్మ పాల్గొన్నారు.

# సోలార్ పవర్ వాడుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం!

**చేతల ప్రభుత్వ సారథి సీఎం చంద్రబాబు, ఆక్వా రైతాంగాన్ని ఆదుకుంటాం. సబ్ స్టేషన్ శంకుస్థాపనలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

ఇందుకూరుపేట, (చైతన్యరథం): సోలార్ పవర్ వినియోగంలో కోవూరు నియోజకవర్గాన్ని రాష్టంలోనే రోల్ మాడల్‌గా మారుస్తామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆమె ఇందుకూరుపేట మండలలోని కుడితి పాళెం గ్రామంలో ఆమె 2 కోట్ల 77 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న 33/ 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లోనికి వచ్చాక కోవూరు నియోజకవర్గంలో విద్యుత్ శాఖలో 90 కోట్లు వెచ్చించి కొత్తగా త్రీ ఫేస్ పవర్ లైన్స్, 33 కేవీ లైన్స్, అదనపు ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాట్లు లాంటి ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. కోవూరు నియోజకవర్గానికి రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేసారు. కుడితి పాళెం గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణం వెనుక ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారం దువ్వూరు కళ్యాణ్ రెడ్డి చొరవ వుందన్నారు. నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాతో కుడితిపాలెం పరిసర ప్రాంతంలో ఇకపై అర్ధాంతరంగా పవర్ ట్రిప్ కావడం, లోవోల్టేజ్ కారణంగా మోటార్లు కాలిపోయి రైతులు నష్టపోయే పరిస్థితులు తలెత్తవున్నారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం ఆక్వా రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అధికారంలోనికి వచ్చిన పది నెలల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంతల రహిత రోడ్ల ఆంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు వేసి ఆదుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్‌కు ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. సాంప్రదాయ విద్యుత్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా ప్రతి ఇంట్లో సోలార్ పవర్ పవర్ వినియోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు సోలార్ యూనిట్లకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. సోలార్ విద్యుత్తు ప్రోత్సాహకాల్లో భాగంగా బీసీలకు కేంద్ర ప్రభత్వం యిచ్చే 60 వేల సబ్సిడీతో పాటు రాష్టం మరో ఇరవై వేలు ఇస్తుందన్నారు. కేంద్ర, రాష్ట ప్రభత్వాలు యిచ్చే సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని ప్రజలు సోలార్ విద్యుత్ వినియోగం వైపు మొగ్గు చూపాలన్నారు. సోలార్ పవర్ వినియోగంపై గ్రామాలలో చదువుకున్న యువత పెద్దలకు అవగాహన కల్పించాలన్నారు. కోవూరు నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అధికారుల పనితీరు పట్ల ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సంతృప్తి వ్యక్తం చేసారు. పదిహేనేళ్లుగా విద్యుత్ సదుపాయం లేని గుమ్మళ్ళదిబ్బలో వందకు పైగా స్తంబాలు వేసి యుద్ధప్రాతిపదికన విద్యుత్ కనెక్షన్స్ యిచ్చిన ట్రాన్స్కో సిబ్బందిని ఆమె అభినందించారు. రెండు నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్కో ఎస్ఇ విజయన్, డిఇ రమేష్ చౌదరి, ఇందుకూరుపేట మండల టీడీపీ అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, మల్లికార్జున, చెంచుకిషోర్ యాదవ్, స్థానిక నాయకులు అప్పాని శ్రీనివాసులు,పి ఎల్ రావు, ఇంతియాజ్జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# జూన్ 10వ తేదీ కల్లా హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి

**చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులకు 3,800 కోట్ల రూపాయల కేటాయింపులు, ఒక పోలవరం మినహా తెలంగాణ, దక్షిణాది భారతదేశంలో ఏ ఒక్క ప్రాజెక్టుకు ఇంత పెద్ద ఎత్తున కేటాయింపుల్లేవు, జిల్లాలో 82 కిలోమీటర్ల మేర ఉన్న హంద్రీనీవా కాలువలో ఇప్పటికే 12 కిలోమీటర్ల కాలువ వెడల్పు పనులు పూర్తిస్థాయిలో చేపట్టాం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటే ఇది ఒక ఇంజనీరింగ్ సవాలు, 20 ఏళ్లలో జరిగిన పనిని 70 రోజుల్లో పూర్తిచేసేలా ప్రణాళిక, హంద్రీనీవా పనులు పర్యవేక్షణకు రావాలని ముఖ్యమంత్రిని కోరుతున్నాం, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఉరవకొండ నుంచి రాగులపాడు వరకు హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను పరిశీలన**

ఉరవకొండ, (చైతన్యరథం): హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 10వ తేదీకి డెడ్ లైన్ విధించారని, అప్పటిలోపు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంతపురం మెయిన్ రోడ్డులో ఉరవకొండ పట్టణం వద్దనున్న హంద్రీనీవా కాలువ నుండి రాగులపాడు రోడ్డు వరకు 35వ ప్యాకేజీ కింద హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



పరిశీలించారు. ఉరవకొండ వద్ద నుంచి రాగులపాడు వరకు హంద్రీనీవా ప్రధాన కాలువపై అధికారులతో కలిసి మంత్రి పర్యటించి పనులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతో 2014-19 మధ్యలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆ రోజున శరవేగంగా 40 శాతం పనులను పూర్తిచేస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చినటువంటి ప్రభుత్వం కనీసం ఒక గంప మన్ను కూడా కాలువ మీద తీసేయలేదన్నారు. తాము మళ్లీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపురం జిల్లాపై ఉన్న ప్రత్యేక ప్రేమ, అభిమానంతో బడ్జెట్ కేటాయింపులపై చర్చ జరుగుతున్నప్పుడు చరిత్రలో ఎన్నడూ లేనటువంటి నిర్ణయాన్ని తీసుకోవడానికి సీఎం తమకు ప్రోత్సాహం ఇచ్చారన్నారు. ఒక ప్రాజెక్టు మీద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా దాదాపు 3,800 కోట్ల రూపాయల కేటాయింపులు ఎప్పుడూ జరపలేదన్నారు. ఒక పోలవరం మినహా రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు ఒక బడ్జెట్లో జరిపినటువంటిది ఎక్కడా కూడా లేదన్నారు. తెలంగాణ, దక్షిణాది భారతదేశంలో ఏ ఒక్క సింగల్ ప్రాజెక్టుకు ఇంత పెద్ద ఎత్తున కేటాయింపులు జరగలేదన్నారు. కేవలం కేటాయింపులు జరిపి ప్రచారం చేసుకునే ఆలోచన తమకు లేదని, పనులను కూడా వెంటనే ప్రారంభించామన్నారు. ఈ ఏడాది మార్చి 15 - 20వతేదీ మధ్య బడ్జెట్ అప్రూవల్ పూర్తి చేసుకుంటే, అప్పటికే సన్నద్ధత పనులు పూర్తి చేసుకుని 20 రోజుల్లోనే పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. పెద్ద ఎత్తున పనులు ప్రారంభమయ్యాయని, అనంతపురం జిల్లాలో 82 కిలోమీటర్ల మేర ఉన్న హంద్రీనీవా కాలువలో 12 కిలోమీటర్ల కాలువ వెడల్పు పనులు ఇప్పటికే పూర్తిస్థాయిలో చేసేయడం జరిగిందన్నారు. 10 నుంచి 15 శాతం పని ఇప్పటికే పూర్తయిందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 10వ తేదీకి డెడ్ లైన్ విధించారన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ, కాంట్రాక్టర్లు అందరూ కూడా ఇదే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటే ఇది ఒక ఇంజనీరింగ్ ఛాలెంజ్ అన్నారు. 20 ఏళ్లపాటు కాలువలో ఎంత మట్టి ఎత్తివేశామో.. దాంట్లో 60 - 70 శాతం మట్టిని ఇప్పుడు తీయాల్సి వస్తుందన్నారు. 7 మీటర్ల కాలువని పెంచుతున్నామని, 12 మీటర్ల నుంచి 19 మీటర్ల వెడల్పు వరకు చేసుకుంటున్నామని, 20 సంవత్సరాలలో జరిగిన పనిని 70 రోజుల్లో పూర్తిచేసేలా ప్రణాళిక వేయడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలోకి వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని, సాయిల్ బిహేవియర్, సెట్టింగ్ చాలా వేగంగా చేస్తామనుకుంటే వర్షాలు ఉండడం, కెనాల్ లో నీరు ఆగిపోయిన వెంటనే డ్రై కాకపోవడంతో స్లెట్ డ్రై కాక స్లస్సి మెటీరియల్ వస్తోందని, తీయడానికి మిషన్లు ఇరుక్కుపోతున్నాయని, టిప్పర్లు సగం మాత్రమే లోడ్ చేసుకుని ఎక్కువసార్లు తిరగాల్సి వస్తోందని, ఇలా అనేక ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఎక్కడా వెనక్కి తగ్గడం లేదని, ఈరోజుకు 195 పెద్ద ఎస్కవేటర్లు పనిచేస్తున్నాయని, దానికి రెట్టింపు స్థాయిలో టిప్పర్లు, రోజర్లు, కాంప్యాక్టర్స్ పనిచేస్తున్నాయన్నారు. నిశ్శబ్దంగా హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే పనులు పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతోందన్నారు. 80 శాతం మిషనరీ, మెన్ పవర్ పనిచేస్తున్నాయని, కాలువపై ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేసుకోవడానికి చాలా సమయం పట్టిందని, గత ప్రభుత్వంలో రైతులు పొలాలకు వెళ్లే దారిలో కూడా కంపచెట్లు తొలగించలేదన్నారు. కెనాల్ జంగిల్ పేరెంట్స్ చేసుకుని ఫ్రెష్ గా లెవెల్స్ అన్నీ తీసుకుని, ఆ లెవెల్స్ ప్రకారం మళ్లీ డిజైన్ చేసుకుని సిల్ట్ స్థాయిలో సిల్ట్ అంతా తొలగించి బాటమ్ స్థాయిని మెయింటైన్ చేసేలా చూస్తున్నామన్నారు. మండుటెండలను లెక్కచేయకుండా పనిచేస్తున్న హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ, ఈఈ, వారి టీంని అభినందిస్తున్నామన్నారు. ఈ పనులకు సంబంధించి ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేశామని, అందులో ఏ కిలోమీటర్ లో ఏ మిషన్ ఎంత పని చేస్తున్నాయి, సాయంత్రానికి ఎంత పని జరిగిందనేది అప్డేట్ వస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఏమాత్రం అలసత్వం ఉన్నా అది సాధ్యం కాదని, అందుకు సిద్ధం చేయడం కోసం మొదట్లో ఒక 10, 15 రోజులు అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. ఇప్పుడు యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఇంకో పది, ఇరవై శాతం సిద్ధమైతే పనులన్నీ పూర్తిస్థాయిలో జరుగుతాయన్నారు. జూన్ 10వ తేదీకి రెండు నెలల సమయం ఉందని, 60 రోజుల్లో 80 శాతం పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఇది చాలెంజింగ్ టాస్క్ అని, గొప్ప పనిని చేస్తున్నామనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. ఉరవకొండ నియోజకవర్గం నుంచి పలుమార్లు గెలిపించిన ప్రజలకు ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. జిల్లా ప్రజల రుణం తీర్చుకునేందుకు పెద్ద ఎత్తున కేటాయింపులు జరపడం, దానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిస్థాయిలో సహకారం అందించి పనులు కూడా పూర్తి చేయాలని ప్రోత్సహించడం, జిల్లా తరపున రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఇది చరిత్రలో ఎన్నడూ జరిగినటువంటి విషయమని, ఇంత పెద్ద ఎత్తున పనులు జరుగుతుంటే ప్రతిపక్షం నాయకులు ఎక్కడా కాలువ మీద రాలేదని, నిర్మాణాత్మకమైన సలహాలు ఇవ్వలేదన్నారు. మొదటి దశలో కూడేరులో కొద్ది పోర్షన్ మినహా అనంతపురం జిల్లాలో ఎక్కడ కాలువ లైనింగ్ చేయడం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఇప్పుడు జరుగుతున్న కాలువ వెడల్పు పనులకు కూడా లైనింగ్ చేయమని టెండర్ పిలిచారని, ఆ రోజు ఒక్కరూ నోరు మెదపలేదు, పదవి పోతుందని భయపడ్డారన్నారు. ప్రజలకు ఏది మంచిదైతే అది చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కాలువ వెడల్పుతో పాటు భగవంతుడు సహకరిస్తే ఇంకా వెడల్పు చేయవచ్చని, 3,800 క్యూసెక్కుల నీరు కాలువలో ఎలా తీసుకెళ్లాలో మొదటి దశలో తాము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గత ముఖ్యమంత్రి గతంలో ఉరవకొండకి వచ్చి జలదీక్ష చేసి మూడు నెలల్లో హంద్రీ పనులు ప్రారంభిస్తాం అన్నారని, ప్రభుత్వం వచ్చాక ఐదేళ్లు మర్చిపోయారన్నారు. ఇవాళ మేము ఒక్క మాట కూడా రైతులకు చెప్పలేదని, మా మీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి టీం చంద్రబాబు రేయింబగళ్లు పనిచేస్తోందన్నారు. తాము ప్రచార ఆర్భాటాలకు పోవడం లేదని, చంద్రబాబు ప్రభుత్వం కళ్ళ ముందు చూపిస్తోందని, బడ్జెట్ కేటాయింపులు జరిగాయని,



కేటాయింపులు జరిగిన మరుసటి రోజు నుంచే పనుల ప్రారంభమయ్యాయని, నిశ్శబ్దంగా పనులు కూడా 10 శాతం పూర్తయ్యాయన్నారు. అనంతపురం జిల్లాకి రాష్ట్ర ముఖ్యమంత్రి రావాలని కోరుకుంటున్నామని, సీఎం ఆలోచనలు, గైడెన్స్ కూడా మాకు కావాలని, ఇంకా పనులు ఎలా మెరుగ్గా చేయొచ్చు అనేది కావాలని, హంద్రీనీవా పనులు పర్యవేక్షించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతున్నామని, సమయం చూసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా వస్తారని ఆశిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రావాలని పనులు ఎక్కడా ఆపలేదని, ఆయనే పనులు ప్రారంభించాలని, ఆగరాదని చెప్పారని, అమరావతిలో కూర్చుని పనులను ముఖ్యమంత్రి సమీక్ష చేస్తున్నారని, గత ప్రభుత్వానికి, మా ప్రభుత్వానికి అదే తేడా అన్నారు. తమ ప్రభుత్వం స్పష్టంగా ప్రజల కోసం పని చేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రికి అనంతపురం జిల్లా పట్ల ప్రత్యేక శ్రద్ధ, ప్రేమ ఉందనడానికి ఇంతకన్నా వేరే నిదర్శనం అక్కర్లేదన్నారు. హంద్రీనీవాకు సీఎం చేసిన కేటాయింపులు, ఇవాళ పనులు జరుగుతున్న తీరు కావచ్చు, ఇదే నిదర్శనం అన్నారు. భైరవాణి తిప్ప ప్రాజెక్ట్, అప్పర్ పేరూరు ప్రాజెక్ట్, లాంటి వాటికి నీరు రావాలని, వేడల్పు చేసుకుంటూ వెళ్తేనే నీరు వస్తాయన్నారు. ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి వజ్రకరూరు మండలంలో భూ సేకరణకు కనీసం ఒక్క రూపాయి నిధులు విడుదల చేయలేదని, తాము రైతులతో నమ్మకంగా కాలువలు తవ్వించామని, లత్తవరం ఫీడర్ కెనాల్ చేశామని, మొన్న దాదాపు 40 - 42 కోట్ల రూపాయలు విడుదల చేశామని, ఇంకా 30 - 40 కోట్లకు సంబంధించి రైతులు డాక్యుమెంట్లు ఇవ్వలేదని, ఇస్తే వాటిని కూడా మంజూరు చేస్తామన్నారు. ఎక్కడ పెండింగ్ పెట్టకుండా పనులన్నింటినీ కూడా ప్రణాళికాబద్ధంగా అమలు చేసుకుంటూ రాత్రి పగలు దానిమీద పని చేస్తున్నామన్నారు. ఆముదాల లిఫ్ట్ ఇరిగేషన్ కింద కెనాల్ కు సంబంధించిన డబ్బులు కూడా మేము రిలీజ్ చేశామన్నారు. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. మోపిడి, లత్తవరం, సెక్షన్ పల్లి, కోనాపురం చెరువులకు నీరు ఇవ్వడం, లాంటి ఎక్కడ అవకాశం ఉన్న అన్ని పనులను పూర్తి చేస్తామన్నారు. ఎక్కడ పిల్ల కాలువల వైపు పోలేదని, దృష్టి మొత్తం ప్రధాన కాలువపై పెట్టడం జరిగిందని, మైక్రో లెవెల్ ప్రణాళికతో పని చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 12 మోటర్లు ఆన్ చేయాలని లక్ష్యం పెట్టడం జరిగిందని, 9, 10 మోటర్లు ఆన్ చేయగలిగితే గ్రేట్ అచీవ్మెంట్ అని తాము భావిస్తున్నామని, 50 శాతం నీరు అదనంగా తెచ్చిన వారం అవుతామన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ చరిత్రలో పట్టిసీమ తర్వాత హంద్రీనీవా కాలువ వెడల్పే గొప్ప ఘనత అవుతుందన్నారు. లక్ష్యంలోపు పనులు పూర్తిచేస్తే 70 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మాల్యాల నుంచి జీడిపల్లి వరకు కాలువ వెడల్పు పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తి అయితే 3,800 క్యూసెక్యుల నీరు తీసుకురావడం లక్ష్యం అన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పరిస్థితులను అధిగమించి ఖచ్చితంగా జిల్లా ప్రజల రుణాన్ని తీర్చుకుంటామని తెలిపారు. అనంతపురం జిల్లాలో జరగని లైనింగ్ పై అనంతపురం నేతలు ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందని, సత్యసాయి జిల్లాలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, అక్కడ కొందరు లైనింగ్ కావాలని అడుగుతున్నారని, అక్కడ అన్ని చెరువులకు నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ నాగరాజు, ఎస్ఈ రాజ స్వరూప్ కుమార్, ఈఈ శ్రీనివాస్ నాయక్, డిఈ పివి.రమణ, జెఈ భాస్కర్, రాఘవేంద్ర, గౌస్ భాష, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**కడపకు వచ్చిన ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కడప విమానాశ్రయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



## వారణాసిలో దారుణం

### యువతిని బంధించి వారం రోజులు సామూహిక అత్యాచారం

వారణాసి: పవిత్ర పుణ్యక్షేత్రం వారణాసిలో అమానవీయ ఘటన జరిగింది. ఒకటి,రెండు రోజుల కాదు.. ఏకంగా వారం రోజుల పాటు యువతిని బంధించి.. ఆమెపై 22 మంది మృగాళ్లు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో చోటు చేసుకుంది. ఈ దారుణ ఘటనలో 22 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారిలో ఆరుగురిని పోలీసులు గుర్తించారు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. వరుణ జోన్ డీసీపీ చంద్రకాంత్ మీనా కథనం ప్రకారం.. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతోన్న యువతిని గత మార్చి 29వ తేదీన స్థానిక పిషాచ్‌మోచన్ ప్రాంతంలోని తన స్నేహితురాలి ఇంటికి బయలుదేరింది. దారిలో తెలిసిన స్నేహితుడు నమ్మించి మరికొందరితో కలిసి ఆమెను కిడ్నాప్ చేశాడు. అనంతరం ఆ యువతికి మత్తు మందు కలిపిన కూల్ డ్రింక్ తాగించి అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ ఆ తర్వాత సిగ్రా ప్రాంతంలోని పలు హోటళ్లకు ఆ యువతిని తిప్పితూ..వారం రోజులపాటు గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. ఈ నెల 4వ తేదీన ఆమెను రోడ్డుపై వదిలేసి వెళ్లారు. ఆ తర్వాత ఆ యువతి ఇంటికి చేరుకొని.. జరిగిన దారుణాన్ని కుటుంబ సభ్యులకు తెలిపింది. దీంతో లాల్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా పలు ప్రాంతాల్లోని సీసీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. అయితే తనపై ఈ దారుణానికి పాల్పడిన వారిలో.. ఇన్‌స్టాగ్రామ్‌లో తనకు పరిచయస్తులున్నారని, గతంలో తనతో కలిసి చదువుకొన్న స్నేహితులు కూడా ఉన్నారని యువతి వివరించారు. ఈ ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని డీసీపీ వివరించారు.

## విమానంలో అస్వస్థతతో ప్రయాణికురాలి మృతి




ముంబయి: విమానం ప్రయాణిస్తుండగా అస్వస్థతకు గురైన ఓ ప్రయాణికురాలు మృతి చెందారు. ఈ ఘటన ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను చెందిన విమానంలో చోటు చేసుకొంది. దీంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఆదివారం సాయంత్రం ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానం ఒకటి ప్రయాణికులతో ముంబయి నుంచి వారణాసికి బయలుదేరింది. టేకాఫ్ అయిన కాసేపటికి ఓ ప్రయాణికురాలు (89) అస్వస్థతకు గురయ్యారు. ఆమె పరిస్థితి గమనించిన తోటి ప్రయాణికులు సిబ్బందికి తెలియజేశారు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది విషయాన్ని ఎయిర్‌లైన్స్ యాజమాన్యానికి తెలిపారు. ఆమెకు వైద్య సాయం అవసరం ఉండడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి పరిస్థితి తలెత్తింది. రాత్రి 10 గంటలకు విమానం ఛత్రపతి శంభాజీనగర్‌లోని ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. బాధితురాలిని పరిశీలించిన వైద్యులు.. అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధృవీకరించారు. సదరు ప్రయాణికురాలు ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌కు చెందిన వారు. ఆమె పరిస్థితి తెలిసిన వెంటనే విమానాన్ని వెనక్కి మళ్లించాం. కానీ, అప్పటికే పరిస్థితి చేయి దాటి పోయింది. ఆమె మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించాం. మిగిలిన ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నామని ఎయిర్‌లైన్స్ సీనియర్ అధికారి ఒకరు ప్రకటనలో వెల్లడించారు.

# పోలీసు అధికారులపై కేసు నమోదు చేయండి

*- బద్లాపూర్ ఎన్‌కౌంటర్‌పై బాంబే హైకోర్టు ఆదేశాలు*



ముంబయి: బద్లాపూర్ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న ఐదుగురు పోలీసులపై కేసు నమోదు చేయాలని బాంబే హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది సెప్టెంబర్లో మహారాష్ట్రలోని ఠాణే జిల్లా బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై స్వీపర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన కొద్ది రోజుల్లోనే పోలీసుల కాల్పుల్లో నిందితుడు మృతిచెందాడు. ఎదురు కాల్పుల కేసుపై విచారణ జరిపిన బాంబే హైకోర్టు సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. కాల్పుల్లో పాల్గొన్న ఐదుగురు పోలీసుల పై కేసు నమోదు చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేసును దర్యాప్తు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) కూడా ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రస్తుత ఉత్తర్వులపైస్టే ఇవ్వాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరగా అందుకు కోర్టు నిరాకరించింది.

కేసులో సదరు పోలీసులపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. ఇటువంటి చర్యలు రాష్ట్ర చట్టబద్ధతను, నేర న్యాయ వ్యవస్థపై సామాన్యుల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని వ్యాఖ్యానించింది. నిందితుడి మృతి వెనుక ఉన్న కుట్రను సిట్ వెలికి తీస్తుందని నమ్ముతున్నట్లు తెలిపింది. ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు చట్టనిబంధనలకు కట్టుబడి దర్యాప్తు జరిగేలా చర్యలు తీసుకోవడం పోలీసుల విధి అని పేర్కొంది. అయితే.. ఈ కేసును రాష్ట్ర సీఐడీ ఇప్పటికే దర్యాప్తు చేస్తోందని, విస్తృత దర్యాప్తునకు అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ నేతృత్వంలో ప్రభుత్వం ఒక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసిందని ప్రభుత్వం తరపున న్యాయవాది న్యాయస్థానానికి తెలియజేశారు. సీఐడీ దర్యాప్తు ముగిసిన తర్వాత, సంబంధిత కోర్టుకు నివేదికను సమర్పిస్తామని అన్నారు.

బద్లాపూర్ పాఠశాలలో చోటుచేసుకున్న అత్యాచార ఘటనకు సంబంధించి విచారణ కొనసాగుతున్న సమయంలో నిందితుడు అక్షయ్ షిండే (23) పై అతడి మొదటి భార్య పెట్టిన కేసులో ప్రశ్నించేందుకు తలోజా జైలుకు వెళ్లామని పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి నిందితుడిని కారులో తీసుకొని బద్లాపూర్‌కు బయలుదేరగా.. ముంబ్రా బైపాస్‌కు చేరుకున్న సమయంలో కారులో ఉన్న పోలీసు అధికారి తుపాకీని లాక్కొన్న అక్షయ్ వారిపై కాల్పులకు తెగబడ్డాడని వివరించారు. దీంతో ఆత్మరక్షణ కోసం ఓ పోలీస్ అధికారి నిందితుడిపై కాల్పులు జరిపినట్లు అప్పట్లో పోలీసులు ప్రకటించారు. అనంతరం జరిగిన మెజిస్ట్రేట్ విచారణలో పోలీసుల కస్టడీలో నిందితుడు మరణించినందున అతడి మరణానికి వారిని బాధ్యులుగా నిర్ధారించారు.

# టీచర్ల ఉద్యోగాలు కాపాడేందుకు శాయశక్తులా కృషి చేస్తా

*- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టీకరణ*



కోల్‌కతా: సుప్రీంకోర్టు తీర్పుతో టీచర్ ఉద్యోగాలు కోల్పోయిన వారి గౌరవాన్ని కాపాడేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగాలు కోల్పోయిన వారికి తాను మద్దతుగా నిలుస్తానన్నారు. అర్హులైన అభ్యర్థులు టీచర్ ఉద్యోగాలను కోల్పోవడాన్ని తాను అనుమతించబోనని పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 25,753 మంది టీచర్లు, ఇతర సిబ్బంది నియామకం చెల్లుబాటు కాదంటూ సుప్రీంకోర్టు ఇటీవల సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే.

సోమవారం కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో సీఎం మమతా బెనర్జీతో ఉద్యోగాలు కోల్పోయిన వేలాది మంది టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి సీఎం మమతా బెనర్జీ హామీ ఇచ్చారు. మరోవైపు సుప్రీంకోర్టు తీర్పునకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. అయితే పరిస్థితిని అత్యంత జాగ్రత్తగా.. న్యాయబద్ధంగా నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడతోందని ఆమె వివరించారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు విని శోకంతో తన గుండె బండరాయిగా మారిందని అన్నారు. తాను ప్రాణంతో ఉన్నంతవరకు అర్హులైవారు ఉద్యోగాలు కోల్పోలేరని హామీ ఇచ్చారు. ఇటీవల అత్యున్నత న్యాయస్థానం టీచర్ల నియామకం అంశంలో ఇచ్చిన తీర్పు విని నా హృదయం శోక సంద్రమైంది. బండరాయిగా మారింది. ఆ తీర్పు ఆమోదయోగ్యంగా లేదు. ఇలా మాట్లాడుతున్నందుకు నన్ను జైల్లో పెట్టే అవకాశం లేకపోలేదు. ఎవరైనా నాకు సవాల్ విసిరితే.. వారికి సమాధానం చెప్పగలను. అర్హులు ఉద్యోగాలు కోల్పోవడాన్ని భరించలేను. నేను ప్రాణాలతో ఉన్నంతవరకు వారి ఉద్యోగాలను కాపాడతానని మమత స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 25,753 మంది టీచర్లు, సిబ్బంది నియామక ప్రక్రియ యావత్తూ కళంకపూరితంగా, అక్రమాలతో కూడుకొని ఉందని సుప్రీంకోర్టు ఇటీవల అభిప్రాయపడింది. టీచర్లు, ఇతర సిబ్బంది నియామకాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు గతేడాది ఏప్రిల్లో వెలువరించిన తీర్పును సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం సమర్థించిన సంగతి తెలిసిందే భారీ స్థాయిలో మోసానికి పాల్పడ్డారంటూ ధర్మాసనం పేర్కొంది. వీరి నియామకం చెల్లుబాటు కాదని న్యాయస్థానం తీర్పు వెలువరించింది. హైకోర్టు ఆదేశాలను కొన్ని మార్పులతో యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించింది. మానవీయ కారణాల రీత్యా కొందరు. దివ్యాంగులకు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కోర్టు తన తీర్పు నుంచి మినహాయింపు ఇచ్చి వారు ఉద్యోగంలోనే ఉంటారని స్పష్టంచేసింది. ఈ తీర్పుపై మమతా బెనర్జీ ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేస్తోంది.

# పెద్ద నగరాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతుంటాయి..

*- లైంగిక వేధింపులపై కర్ణాటక హోంమంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు*

బెంగళూరు: లైంగిక వేధింపుల విషయంలో కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటీవల బెంగళూరులో ఓ యువతిపై లైంగిక దాడి జరిగిన విషయంపై మాట్లాడుతూ.. బెంగళూరు వంటి పెద్దపెద్ద నగరాలలోని వీధుల్లో మహిళలపై ఇటువంటి ఘటనలు తరచుగా జరుగుతుంటాయని ఆయన అన్నారు. అయితే, ఆ యువతిపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఈ ఘటనపై ఇప్పటికే కమిషనర్‌తో మాట్లాడానని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని.. బహిరంగ ప్రదేశాల్లో పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించినట్లు హోంమంత్రి తెలిపారు. మంత్రి చేసిన వ్యాఖ్యలపై పలువురు నెటిజన్లు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. మహిళలను వేధిస్తున్న ఆకతాయి పై కఠిన చర్యలు తీసుకోకుండా.. అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తులు ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడుతున్నారు.

ఈ నెల 4వ తేదీన సుద్దగుంటెపాల్య ప్రాంతంలోని ఓ వీధిలో రాత్రి సమయంలో ఇద్దరు యువతులు నడుచుకుంటూ వెళ్తుండగా.. ఇంతలో ఎక్కడి నుంచి వచ్చాడో తెలియదు కానీ ఓ ఆగంతకుడు యువతులను వెంబడిస్తూ.. వారి వెంట పడ్డాడు. అంతేకాక వారిలో ఓ యువతిని పట్టుకుని.. ఆమెను లైంగికంగా వేధింపులకు గురి చేయడానికి ప్రయత్నించాడు. యువతిని గట్టిగా పట్టుకుని.. ఆమె దుస్తులు తొలగించే ప్రయత్నం చేశాడు. అయితే ఈ దారుణం అంతా అక్కడ సీసీటీవీల్లో రికార్డ్ అయ్యింది.

వ్యక్తి దాడితో ఒక్కసారిగా షాక్‌కు గురైన యువతులు వెంటనే తేరుకుని.. సాయం కోసం కేకలు వేశారు. దాంతో అతడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయనప్పటికీ.. ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో. ఈ విషయం వెలుగులోకి వచ్చింది. బెంగళూరులో గతంలోను ఇటువంటి ఘటనలు జరిగాయని.. అటువంటి ఆకతాయిలకు పోలీసులు తగిన బుద్ధి చెప్పాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. వీడియో ఆధారంగా బెంగళూరు పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.





# ఏముందని ఉండటానికి?

- గాజాలో దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు
- నిలువ నీడలేని పాలస్తీనియన్లు
- ఇజ్రాయెల్ దాడితో భారీ విధ్వంసం
- 50శాతం భూభాగం ఆక్రమించిన సైన్యం

గాజాలోకి చొచ్చుకుపోతోన్న ఇజ్రాయెల్ సైన్యం 50శాతం భూభాగాన్ని అధీనంలోకి తెచ్చుకుంది. బెంజమిన్ నెతన్యాహు సేనలు గత నెలనుంచి హమాస్‌పై యుద్ధాన్ని తిరిగి ప్రారంభించడంతో పాలస్తీనా ప్రజలకు నిలువనీడ లేకుండా పోతోంది. నివాసాలు, పొలాలు, ఇతర మౌలిక సదుపాయాలను మళ్లీ వాడుకోలేని విధంగా ధ్వంసం చేస్తున్నాయని హక్కుల సంఘాలు వెల్లడించాయి. దాంతో మిలిటరీ బఫర్ జోన్ ఇటీవల వారాల్లో రెట్టింపయింది. బందీలను విడిపించేందుకే ఈ స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నట్టు ఇజ్రాయెల్ చెప్తోంది. హమాస్ ఓడిపోయిన తర్వాత గాజాలో భద్రతాపరమైన నియంత్రణను కలిగి ఉంటామని ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కూల్చివేతల్లో భాగమైన ఒక సైనికుడు మాట్లాడుతూ.. “వారు ఇక్కడకు తిరిగి రావడానికి ఇంకా ఏమీ మిగల్లేదు. ఇకవారు ఎప్పటికీ తిరిగి రారు” అని పాలస్తీనా ప్రజలను ఉద్దేశించి మీడియాతో మాట్లాడారు. ఆ నేల బంజరు భూమిగా మారిపోతోందని వ్యాఖ్యానించారు. దీనిపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించింది. తమ దేశాన్ని రక్షించుకోవడానికి, మరీ ముఖ్యంగా 2023లో హమాస్ దాడితో భయాందోళనల్లో చిక్కుకుపోయిన దక్షిణ ప్రాంతంలో భద్రతను మెరుగుపర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పింది.

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నేడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవనున్న నేపథ్యంలో గాజాపై టెల్ అవీవ్ వరుస దాడులకు పాల్పడుతుండడం గమనార్హం. ట్రంప్ భేటీలో భాగంగా నెతన్యాహు హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధం, బందీల విడుదల, ఇరాన్ అణుసంక్షోభం, తమ దేశంపై విధించిన 17శాతం టారిఫ్‌పై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి నెతన్యాహు వాషింగ్టన్ పర్యటనకు వెళ్లడం ఇది నాలుగోసారి.

కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపుపై చర్చలకు సిద్ధమవుతున్న తరుణంలో గత నెల గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఆ కొనసాగింపునకు హమాస్ అంగీకరించని కారణంగానే దాడులు జరిపినట్లు చెప్పారు. ఈ దాడులతో ఇజ్రాయెల్ తమ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఇక్కడ అప్పటినుంచి కాల్పుల విరమణ ఒప్పందం పక్కనపడిపోయింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ సైన్యం గాజాలోకి చొచ్చుకుపోతోంది. నెతన్యాహు అమెరికా పర్యటన నేపథ్యంలో తాజాగా జరిగిన దాడుల్లో 57మంది ప్రాణాలు కోల్పోయారు. 137మంది గాయపడ్డారు. 18 నెలల ఘర్షణలో 50వేల మందికి పైగా గాజా పౌరులు మరణించారని హమాస్ వెల్లడించింది.

### గాజాపై వైమానిక దాడి

తాజాగా గాజా స్ట్రిప్‌పై టెల్‌అవీవ్ వైమానిక దాడులకు పాల్పడింది. దాడుల్లో 32 మంది పాలస్తీనియన్లు మృతి చెందినట్లు పాలస్తీనా వైద్య అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువమంది చిన్నారులు, మహిళలే ఉన్నారన్నారు. ప్రతిగా ఇజ్రాయెల్ నగరాలపై హమాస్ రాకెట్లతో దాడులు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ వరుస దాడుల వల్ల గాజాలో ఆహార, ఔషధ నిల్వలు తగ్గుతున్నాయని.. రోజురోజుకు పరిస్థితులు నిరాశాజనకంగా మారుతున్నాయని ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ఆందోళన వ్యక్తంచేసింది. ఈ వారంలో గాజా, సిరియాపై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడుల్లో 64మంది మృతి చెందారు. గాజాలోనే 55 మంది పాలస్తీనియులు మరణించారని ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. తాజా వైమానిక దాడుల్లో మరణించిన వారిలో ఒకే కుటుంబానికి చెందిన 9 మందితోపాటు ఐదుగురు పసి పిల్లలు, నలుగురు మహిళలు కూడా ఉన్నారని తెలిపాయి.

# 2030నాటికి ఏజీఐ మనిషి అస్తిత్వానికి ముప్పే

ఇప్పుడు ఎక్కడ చూసినా అంతా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ మాయే. ప్రతి రంగంలోనూ ఇది విప్లవాత్మక మార్పులకు కారణమవుతోంది. అదే సమయంలో మానవ జీవితాలను మార్చివేస్తోంది. దీనివల్ల మానవాళికి ఎన్నో ఉపయోగాలు ఉన్నప్పటికీ.. అంతేమేర నష్టాలూ ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మానవస్థాయి కృత్రిమ మేధస్సుగా పిలిచే ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ 2030నాటికి వస్తుందని.. ఇది మానవాళిని శాశ్వతంగా నాశనం చేస్తుందని గూగుల్ డీప్‌మైండ్ కొత్త పరిశోధన అంచనా వేసింది. ఏజీఐ భారీ ప్రభావం దృష్ట్యా.. ఇది కూడా తీవ్రమైన హాని కలిగించే ప్రమాదముందని తాము అంచనా వేస్తున్నట్టు పరిశోధకులు తెలిపారు. మానవాళిని నాశనం చేసే ప్రమాదాలున్నాయని ఈ పరిశోధనలో హెచ్చరించారు. అధునాతన ఏఐ వల్ల కలిగే ప్రమాదాలను ఈ అధ్యయనం పలు కేటగిరీలుగా విభజించింది. డేటాను దుర్వినియోగం చేయడం, తప్పులు, తప్పుగా పొందుపరచడం, స్ట్రక్చరల్ రిస్క్‌లాంటి ముప్పులున్నాయని పేర్కొంది. డీప్‌మైండ్ సహ వ్యవస్థాపకుడు షేన్లెగ్ సహ రచయితగా ఉన్న ఈ అధ్యయనం.. మానవాళికి ఏరకంగా హాని చేస్తుందన్న విషయాలను స్పష్టంగా చెప్పలేదు. అయితే.. ఏజీఐ ముప్పును తగ్గించడానికి గూగుల్, ఇతర ఏఐ కంపెనీలు తీసుకోవాల్సిన నివారణ చర్యలను సూచించింది. మానవుల కంటే తెలివైన ఏజీఐ రాబోతోందని గత ఫిబ్రవరిలోనే డీప్‌మెంట్ సీఈవో డెమిస్ హస్సాబిస్ తెలిపాడు. రాబోయే ఐదు లేదా పదేళ్లలో ఇది ఉద్భవిస్తుందని పేర్కొన్నాడు. ఏజీఐ పర్యవేక్షణపై ఐక్యరాజ్యసమితి లాంటి సంస్థల తరపున ఆయన పోరాడుతున్నారు.



### ఏంటీ ఏజీఐ

ఏఐకి మరో ముందడుగే ఈ ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్. ఏఐ అనేది టాస్క్ స్పెసిఫిక్‌గా ఉండగా.. ఏజీఐ అనేది మానవ మేధస్సు మాదిరిగానే విస్తృత శ్రేణి పనులకు అన్వయించగల మేదస్సును కలిగి ఉండేలా లక్ష్యాలను పెట్టుకుంటుంది. ఏజీఐ అనేది మనుషుల్లానే.. విభిన్న డొమైన్లలో జ్ఞానాన్ని అర్థం చేసుకునే, నేర్చుకునే, అన్వయించగల సామర్థ్యం ఉన్న యంత్రం.

# చైనా వైఖరిలో అప్పుడే మార్పొచ్చింది

**- టిక్‌టాక్ కోణంలో ట్రంప్ వ్యాఖ్యలు**



తాము కనుక పన్నులు తగ్గిస్తే.. వీడియో షేరింగ్ యాప్ టిక్‌టాక్ డీల్‌ను చైనా 15 నిమిషాల్లో ఆమోదించేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా టారిఫ్‌లను విధించిన తర్వాతనే చైనా వైఖరిలో మార్పు వచ్చిందని అభిప్రాయపడ్డారు. ఆయన ఎయిర్ ఫోర్స్ వన్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. “మావద్ద టిక్‌టాక్‌కు సరిపోయే ఓ డీల్ ఉంది. కానీ, సుంకాల కారణంగా చైనా ఆ ఒప్పందాన్ని మార్చింది. ఒకవేళ నేను కొంచెం పన్నులు తగ్గించినా.. వారు ఆ డీల్‌ను 15 నిమిషాల్లో ఓకే చేస్తారు. పన్నుల శక్తి ఏమిటో ఇది తెలియజేస్తోంది” అని పేర్కొన్నారు. టిక్‌టాక్‌కు అమెరికాలో 17 కోట్లమంది వినియోగదారులున్నారు. దానిని మాతృసంస్థ నుంచి విడదీసేలా గతేడాది అమెరికా అమల్లోకి తెచ్చిన ఓ చట్టం కారణంగా.. ప్రస్తుతం అది షట్‌డౌన్ ముప్పును ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో చైనాయేతర కొనుగోలుదారుని వెతుక్కొనేందుకు గతవారం ట్రంప్ సర్కారు ఆ సంస్థకు 75 రోజుల గడువును పొడిగించింది.

అమెరికాలో టిక్‌టాక్ కార్యకలాపాలు స్థానిక కంపెనీ చేతిలో ఉండేలా చేసేందుకు ట్రంప్ సర్కారు యత్నాలు చేస్తోంది. ఆ కంపెనీలు దాని మాతృసంస్థ బైటాడ్యాన్సుకు కేవలం మైనార్టీ వాటాలు మాత్రమే ఉంటాయి. మరోవైపు వాణిజ్యం, పన్నులపై చర్చించకుండానే.. ఈ ఒప్పందానికి చైనా ప్రభుత్వం అంగీకరించడంలేదని బైటా డ్యాన్స్ ఇప్పటికే శ్వేత సౌధానికి విన్నవించుకొంది. తమ దేశంతో డీల్ చేయడానికి బెదిరింపులు, ఒత్తిళ్లు సరైన మార్గం కాదని ఇప్పటికే బీజింగ్ చెప్పింది.

# ఏరేస్తున్న సౌదీ

**అక్రమ వలసదారులపై కొరడా**

**వారంలో 18వేలమంది అరెస్ట్**

సౌదీ అరేబియా ప్రభుత్వం అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపించింది. వారం వ్యవధిలో సుమారు 18,407 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా రెసిడెన్సీ, లేబర్, సరిహద్దు భద్రతా నియమాలను ఉల్లంఘించినట్టు అక్కడి ప్రభుత్వం పేర్కొంది. మార్చి 27నుంచి ఏప్రిల్ 2 వరకు పలు ప్రభుత్వ ఏజెన్సీలు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో వీరిని అదుపులోకి తీసుకొన్నారు. ముఖ్యంగా అక్రమంగా నివాసం ఉంటున్నవారు.. సరిహద్దులు దాటి దేశంలోకి చొరబడిన వారిని టార్గెట్ చేసి ఈ కార్యక్రమం జరిగింది. వీరిలో 12,995 మంది అక్కడి నివాస చట్టాలను, 3,512 మంది సరిహద్దు భద్రతా చట్టాలను, 1,900 మంది లేబర్ చట్టాలను ఉల్లంఘించినట్టు ఇంటీరియర్ మినిస్ట్రీ వెల్లడించింది. అరెస్టు అయినవారిలో అత్యధికంగా 66శాతం మంది ఇథోపియా నుంచి వచ్చినట్టు గుర్తించారు. ఆ తర్వాత 28శాతం మంది యెమన్ వాసులుగా గుర్తించారు. ఇక నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 27,288 మందిపై ఆయా దౌత్య కార్యాలయాలకు సమాచారం అందించారు. ఇక వీరిలో 7,523 మందిని నేరుగా డిపోర్ట్ చేశారు. ఇక అక్రమ వలసదారులకు సాయం చేసే వారిపైనా చర్యలు తీసుకొంటున్నారు. ఈ కోవలోనే 21మందిని అరెస్టు చేశారు. వీరు ఆశ్రయం ఇవ్వడం, రవాణాకు సహకరించడం వంటివి చేశారు. అక్రమ వలసదారులకు ఎవరు సాయం చేసినా 15 ఏళ్ల జైలు, మిలియన్ సౌదీ రియాల్స్ జరిమానా, ఆస్తులు, వాహనాల సీజ్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొంది.




### కొన్ని దేశాలకు వీసాపై సౌదీ బ్యాన్..

సౌదీ అరేబియా మొత్తం 14 దేశాలకు చెందిన పౌరులకు కొన్ని రకాల వీసాలను జారీ చేయడంపై నిషేధం విధించింది. ఈ జాబితాలో భారత్, పాక్, బంగ్లాదేశ్ ఉన్నాయి. జూన్ మధ్య వరకు ఉమ్రా, బిజినెస్, ఫ్యామిలీ విజిట్ వీసాలు ప్రభావితం కానున్నాయి. సరైన రిజిస్ట్రేషన్ లేకుండా హజ్ యాత్ర చేసేవారిని అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. గతంలో చాలామంది ఉమ్రా లేదా విజిట్ వీసాపై సౌదీలోకి ప్రవేశించిన తర్వాత గడువు తీరినా వెళ్లకుండా ఉండిపోయి.. హజ్ యాత్రలో పాల్గొనటం పరిపాటిగా మారింది. దీంతో తీవ్రమైన ఉక్కపోతతో జరిగే హజ్‌లో తీవ్రమైన రద్దీ పెనుసమస్యగా మారుతోంది. ఇలా 2024లో 1,200మంది యాత్రికులు మృతి చెందారు. ఇప్పటివరకు హజ్ కోసం సౌదీ అరేబియా ప్రతి దేశానికి కొన్ని స్లాట్లను కేటాయిస్తూ వస్తోంది. కానీ, ముందే దేశంలోకి వచ్చి ఉండిపోయిన వారు ఈ వ్యవస్థను బైపాస్ చేస్తున్నట్టు విమర్శలున్నాయి.

## గెలిచే మ్యాచ్‌లో ఓడిన ముంబై ఇండియన్స్!

# ఉత్కంఠ పోరులో ఆర్‌సీబీ విజయం





ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మరో అద్భుత విజయాన్నందుకుంది. ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా సోమవారం ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. కీలక సమయంలో భువనేశ్వర్ కుమార్, జోష్ హజెల్ వుడ్, కృనాల్ పాండ్యా(4/45) అద్భుత బౌలింగ్‌తో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ గెలుపుతో వాంఖడేలో ఆర్‌సీబీ 10 ఏళ్ల తర్వాత విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 221 పరుగుల భారీ స్కోర్ చేసింది. విరాట్ కోహ్లీ(42 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సర్లతో 67), రజత్ పటీదార్(32 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. దేవదత్ పడిక్కల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 37), జితేశ్ శర్మ(18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లతో 40 నాటౌట్) దూకుడుగా ఆడారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో హార్దిక్ పాండ్యా(2/45),ట్రెంట్ బౌల్ట్(2/57) రెండేసి వికెట్లు తీయగా.. విఘ్నేష్ పుతుర్‌కు ఓ వికెట్ దక్కింది. జస్‌ప్రీత్ బుమ్రా(0/29)పొదుపుగా బౌలింగ్ చేశాడు.

అనంతరం లక్ష్యచేధనకు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 209 పరుగులు చేసింది. తిలక్ వర్మ(29 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. హార్దిక్ పాండ్యా(15 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 42) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఆర్‌సీబీ బౌలర్లలో యశ్ దయాల్(2/46), జోష్ హజెల్ వుడ్(2/37) రెండేసి వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్ ఒక వికెట్ పడగొట్టాడు. ఆఖరి ఓవర్‌లోనే కృనాల్ పాండ్యా 4 వికెట్లు తీయడం గమనార్హం. కీలక సమయంలో తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా ఔటవ్వడం ముంబై ఇండియన్స్ పతనాన్ని శాసించింది.

### నిరాశపర్చిన రోహిత్ శర్మ

భారీ లక్ష్యచేధనకు దిగిన ముంబై ఇండియన్స్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించిన రోహిత్ శర్మ(17).. యశ్ దయాల్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ వెంటనే మరో ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(17)ను హజెల్ వుడ్ పెవిలియన్ చేర్చాడు. విల్ జాక్స్(28) సాయంతో సూర్యకుమార్ యాదవ్(28) దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. దాంతో పవర్ ప్లేలో ముంబై 2 వికెట్లకు 54 పరుగులు చేసేంది. విల్ జాక్స్(22)ను కృనాల్ పాండ్యా క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి 41 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. సూర్యకుమార్ యాదవ్ ఇచ్చిన రెండు సునాయస



క్యాచ్‌లను ఆర్‌సీబీ బౌలర్లు నేలపాలు చేశారు. భారీ షాట్లు ఆడేందుకు తెగ ఇబ్బంది పడిన సూర్య.. యశ్ దయాల్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో ముంబై ఇండియన్స్ 99 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది.

### మ్యాచ్ టర్నింగ్ పాయింట్..

ఈ పరిస్థితుల్లో హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. భారీ సిక్సర్లతో ఆర్‌సీబీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. దాంతో ముంబై స్కోర్ బోర్డు దూసుకెళ్లింది. ఈ క్రమంలో తిలక్ వర్మ 26 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 99 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని భువనేశ్వర్ కుమార్ విడదీసాడు. తిలక్ వర్మను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. 19వ ఓవర్‌లో హజెల్ వుడ్.. హార్దిక్ పాండ్యాను ఔట్ చేసి మ్యాచ్‌ను ఆర్‌సీబీ వైపు మలుపు తిప్పాడు. ఆఖరి ఓవర్‌లో ముంబై విజయానికి 19 పరుగులు అవసరమవ్వగా.. కృనాల్ పాండ్యా తొలి రెండు బంతులకు మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్‌లను పెవిలియన్ చేర్చాడు. నాలుగో బంతిని నమన్ ధిర్ బౌండరీ తరలించడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ అతన్ని కృనాల్ పాండ్యా ఔట్ చేయడంతో ఆర్‌సీబీ విజయం లాంఛనమైంది.

### విరాట్ కోహ్లీ విధ్వంసం..

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌సీబీకి ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. విధ్వంసకర ఓపెనర్ ఫిల్ సాల్ట్(4)ను తొలి ఓవర్‌లోనే ట్రెంట్ బౌల్ట్ క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన పడిక్కల్ తొలి బంతినే బౌండరీగా తరలించాడు. కోహ్లీ కూడా బౌండరీలతో విరుచుకుపడటంతో ఆర్‌సీబీ స్కోర్ బోర్డు పరుగెత్తింది. బుమ్రా బౌలింగ్‌లో ఓవర్ డీప్ మిడ్ వికెట్ దిశగా విరాట్ కోహ్లీ కొట్టిన సిక్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. ఈ ఇద్దరూ పోటాపడి బౌండరీలు బాదడంతో ఆర్‌సీబీ పవర్ ప్లేలోనే వికెట్ నష్టానికి 73 పరుగులు చేసింది. పవర్ ప్లే అనంతరం స్పిన్నర్లు రావడంతో ఈ జోడీ దూకుడు తగ్గింది. విఘ్నేష్ పుతుర్ బౌలింగ్‌లో స్లాగ్ స్వీప్‌తో విరాట్ కోహ్లీ సిక్స్ బాది 29 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇదే ఓవర్ ఆఖరి బంతికి పడిక్కల్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 91 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

### గేమ్ ఛేంజింగ్ మూమెంటమ్..

మిచెల్ సాంట్నర్, బుమ్రా కట్టడిగా బౌలింగ్ చేయడంతో ఆర్‌సీబీ పరుగుల వేగం తగ్గింది. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో బౌండరీ బాది టచ్‌లోకి వచ్చిన పటీదార్.. సాంట్నర్‌పై విరుచుకుపడ్డాడు. అతని బౌలింగ్‌లో రెండు సిక్స్‌లతో పాటు ఓ బౌండరీ బాది 20 పరుగులు పిండుకున్నాడు. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో కోహ్లీ, లివింగ్ స్టోన్(0) వెనుదిరిగినా.. జితేశ్ శర్మతో కలిసి చెలరేగాడు. జితేశ్ శర్మ సైతం భారీ షాట్లు కొట్టడంతో ఆర్‌సీబీ స్కోర్ బోర్డు పరుగెత్తింది. హార్దిక్ పాండ్యా వేసిన 17వ ఓవర్‌లో రజత్ పటీదార్ వరుసగా 6, 6, 4 కొట్టగా.. జితేష్ శర్మ బౌండరీ బాదాడు.

దాంతో 23 పరుగులు వచ్చాయి. ఈ క్రమంలో రజత్ పటీదార్ 25 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. బుమ్రా వేసిన 18వ ఓవర్‌లో భారీ సిక్సర్ బాదిన జితేశ్ శర్మ.. బౌల్ట్ బౌలింగ్‌లో మరో రెండు సిక్స్‌లు కొట్టాడు. ఆఖరి ఓవర్‌లో బుమ్రా ఒకే ఒక్క సిక్స్ ఇవ్వడంతో ఆర్‌సీబీ 221 పరుగులు చేయగలిగింది. జితేశ్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆర్‌సీబీ భారీ లక్ష్యం నమోదైంది. జితేశ్ శర్మ బ్యాటింగే ఈ మ్యాచ్‌కు గేమ్ ఛేంజింగ్ మూమెంటమ్‌గా నిలిచింది.



## బ్లో అప్



మీనాక్షి చౌదరి

## అలా..'సాన'బెట్టాడు మరి



ఇప్పుడు టాలీవుడ్‌లో ఓ రేంజ్‌లో వినిపిస్తున్న సినిమా పేరు "పెద్ది". గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కిస్తున్న చిత్రంనుంచి వచ్చిన ఫస్ట్ షాట్ భారీరెస్పాన్స్‌ని గ్రాబ్ చేసింది.కాంబోతోనే సినిమాపై మొదటి నుంచీ బజ్ ఉన్నా.. సినిమా నుంచి వచ్చిన గ్లింప్స్‌తో పీక్స్‌కి వెళ్ళిందినాలి. ఇందులో సగం క్రెడిట్ గ్లోబల్ స్టార్‌ది అయితే మిగతాక్రెడిట్ బుచ్చిబాబు సానాకే అంటున్నారు. తన టేకింగ్ మాస్ విజువల్స్‌చూసి మెగాఫ్యాన్స్ సహా మిగతాటాలీవుడ్ ఆడియెన్స్ సైతం షాకయ్యారు. దీనితో దర్శకుడు బుచ్చిబాబు విషయంలో కూడా యూనానిమస్ పాజిటివ్ రెస్పాన్స్‌ని తాను అందుకోవడం విశేషం. ఇక ఫుల్ లెంగ్త్ సినిమా విషయంలో బుచ్చిబాబు వర్క్ ఎలా ఉంటుందో తెలియాలి అంటే వచ్చే ఏడాది మార్చ్ 27 వరకు ఆగాల్సిందే. ఇక ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్నారు.

## స్ట్రీమింగ్‌కు వచ్చేస్తున్న కోర్టు



ఇటీవల విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకున్న చిత్రం 'కోర్ట్'. విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా? అని అందరూ ఎదురుచూశారు. తాజాగా దీని డిజిటల్ స్ట్రీమింగ్ తేదీని నెట్‌ఫ్లిక్స్ వెల్లడించింది. ఏప్రిల్ 11నుంచి స్ట్రీమింగుకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. నటుడు నాని సమర్పించిన ఈ సినిమాకు రామ్ జగదీశ్ దర్శకత్వం వహించగా.. హర్ష్ రోషన్, శ్రీదేవి, ప్రియదర్శి, శివాజీ, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటించారు.

కథేంటంటే?: 2013 నేపథ్యంలో సాగే కథ ఇది. చంద్రశేఖర్ అలియాస్ చందు (రోషన్) ఇంటర్ ఫెయిల్ అయిన ఓ కుర్రాడు. పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తూ ఉపాధి పొందుతుంటాడు. ఓ ఇంటి దగ్గర వాచ్‌మన్‌గా పనిచేసే వ్యక్తి కొడుకు చందుకీ... పెద్దింటి అమ్మాయి, ఇంటర్మీడియట్ చదువుతున్న జాబిలి (శ్రీదేవి)కీ మధ్య ప్రేమ చిగురిస్తుంది. ఆ విషయం కాస్తా జాబిలి ఇంట్లో తెలిసిపోతుంది. ఎప్పుడూ కుటుంబం పరువు, స్థాయి అని మాట్లాడే జాబిలి బంధువు మంగపతి (శివాజీ) కోపంతో రగిలిపోతాడు. ఏం జరిగిందని వెనకా ముందు ఆలోచించకుండా పోక్సో చట్టంతోపాటు, ఇతర కఠినమైన సెక్షన్ల కింద చందు పై కేసు పెడతాడు. ఆ పరిణామం ఏ తప్పూ చేయని చందు జీవితాన్ని ఎలా ప్రభావితం చేసింది? పేరు మోసిన న్యాయవాది మోహన్రావు (సాయికుమార్) దగ్గర పనిచేసే జూనియర్ లాయర్ సూర్యతేజ అలియాస్ తేజ (ప్రియదర్శి) ఈ కేస్‌ను ఎలా భుజాన వేసుకున్నాడు?ఆ న్యాయ పోరాటం ఫలించిందా? లేదా అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.



## హీరోయిన్‌గా కుష్బూ కుమార్తె?

సీనియర్ హీరోయిన్ కుష్బూ సుందర్‌కి సౌత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఇప్పుడు కుష్బూ సుందర్ కూతురు అవంతిక తెరంగేట్రం చేయనున్నట్టు తెలుస్తోంది. తాజాగా అవంతిక సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఫొటోలు వైరల్‌గా మారాయి. ఆ పిక్స్ చూసిన నెటిజన్లు కొత్త హీరోయిన్ వచ్చేసిందని కామెంట్లు చేస్తున్నారు. మరోవైపు, అవంతిక తన కెరీర్ గురించి గతంలో మాట్లాడుతూ.. నాకు నటించాలని మనసులో ఉంది.అయితే, ఎప్పుడూ ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకోలేదు' అని కామెంట్ చేసింది. దర్శకుడు సుందర్‌ను కుష్బూ లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు. ఎలాగూ సినీ ఇండస్ట్రీలోకి వారసులు ఎంట్రీ ఇవ్వడం సాధారణమైపోయింది. ఈక్రమంలోనే అవంతిక హీరోయిన్‌గా పరిచయం కాబోతుందని టాక్ నడుస్తోంది. కాగా తెలుగులో అనేక సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన కుష్బూ.. తమ కుమార్తెను ఇప్పుడు హీరోయిన్‌గా పరిచయం చేయబోతున్నారన్న కథనాలు సినీ సర్కిల్స్‌లో వైరల్ అవుతున్నాయి.

## అలాగైతేనే.. అన్నాడట!



నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం "అర్జున్ సన్నాఫ్ వైజ యంతి". ఈ సినిమాను దర్శకుడు ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేస్తున్నాడు. ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకురానుంది.ఈ నేపథ్యంలో యాంకర్ సుమ.. చిత్రబృందంతో ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ్‌రామ్ పలు విషయాలను పంచుకు న్నారు. విజయశాంతి నటించకపోతే 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమా చేయనని దర్శకుడికి స్పష్టంగా చెప్పేశాడట. కథ బాగా నచ్చినా, తల్లిపాత్రకు విజయశాంతి మాత్రమే కళ్యాణ్‌రామ్ మదిలో మెదిలారట. అందుకే,విజయశాంతి నటిస్తేనే ఈ సినిమా చేస్తానని, లేకపోతే ప్రాజెక్టు పక్కనపెడదామని కళ్యాణ్‌రామ్ క్లియర్‌గా చెప్పేశాడట. ఆ తర్వాత ఈ కథను విజయశాంతి ఒప్పుకోవడంతో సినిమాపట్టాలపైకి వచ్చింది. కాగా ఈచిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ఆర్ట్స్ సహా అశోక క్రియేషన్స్‌వారు సంయుక్తంగా నిర్మాణం వహించారు. అలాగే, చిత్రంలో కళ్యాణ్ రామ్ సరసన సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తుంది. మరి ఈ సినిమా ఏ రేంజ్ హిట్ అవుతుందో చూడాలి.



## అనన్యకు పిలుపొచ్చింది

టాలీవుడ్ సినిమా దగ్గర సహాయక పాత్రలకైనా తెలుగు హీరోయిన్స్‌ని తీసుకోవడం గగనంగానే ఉంది. ఇలాంటి పరిస్థితులని అధిగమించి కొందరు తెలుగు అమ్మాయిలు సత్తా చాటుతున్నారు. ఇలా ఇపుడు మంచి డిమాండ్ పెంచుకుంటున్న హీరోయిన్స్ లిస్ట్‌లో అనన్య నాగళ్ళ ఉంది. వకీల్ సాబ్‌లో చేసాక మంచి గుర్తింపు అందుకున్న తెలుగమ్మాయి అక్కడ నుంచి లేడీ ఓరియెంటెడ్ సినిమాలు కూడా చేయడం స్టార్ట్ చేసింది. టాలీవుడ్‌లో నిలదొక్కుకోవడానికి చాలా కష్టపడింది కానీ ఎట్టకేలకి తాను అనుకున్నది సాధించే దిశగా ఇపుడు వెళుతుందని చెప్పాలి. మెయిన్‌గా రూ.5 కోట్లమేర బడ్జెట్ ఉన్న మిడ్ రేంజ్ నిర్మాతల అందరి సినిమాలకీ అనన్య మొదటి ఆప్షన్‌గా నిలవడం విశేషం. ఇలా ఇటీవల తంత్ర, పొట్టేల్ సహా శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్‌లాంటి సినిమాలు చేసి సత్తా చాటింది. ఇక ఇప్పుడు బాలీవుడ్‌నుంచి పిలుపొచ్చిందట. అది కూడా లీడ్ పాత్రలో అనన్య ఎంపికైనట్టు టాక్. దీనితో తనకి ఇపుడు డిమాండ్ ఏ రీతిలో పెరుగుతుంది అనేది అర్థం చేసుకోవచ్చు. మరి అనన్య మరిన్ని సినిమాలు చేస్తూ తెలుగు హీరోయిన్‌గా మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆశిద్దాం.

## సూర్య సరసన సంయుక్త

తమిళ హీరో సూర్య –వెంకీ అట్లూరి కాంబోలో సినిమా రానున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టునుంచి వెంకీ అట్లూరి సినిమాకు సూర్య డేట్స్ ఇచ్చాడని ఇండస్ట్రీ టాక్. అయితే, సినిమాలో హీరోయిన్‌గా మేకర్స్ మొదట భాగ్యశ్రీ భోర్సేను తీసుకునే ప్లాన్‌లో ఉన్నారని, తర్వాత 'కాయదు లోహర్'ను తీసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. ఈపేరు మళ్లీ మారినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం హీరోయిన్ ప్లేస్‌లోకి మరో గ్లామరస్ బ్యూటీ సంయుక్త మీనన్ చేరిందని టాక్. కాగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్య దేవర నాగవంశీ ఈ సినిమాని నిర్మిస్తుండగా జీవీ ప్రకాష్ సంగీతం అందించబోతున్నాడు. మరి సినిమా ఏ రేంజ్‌లో విజయాన్ని అందుకుంటుందో చూడాలి. అన్నట్టు ప్రస్తుతం సూర్య, కార్తీక్ సుబ్బరాజ్ డైరక్షన్‌లో రెట్రో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా షూట్ చివరి దశలో ఉంది. ఈ సినిమా తర్వాత, సూర్య.. వెంకీ అట్లూరి సినిమాను పూర్తి చేయనున్నాడు.

